జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం, 21 మార్చి 2025 | సంపుటి: 18 | సంచిక: 13 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఫాల్గుణ మాసము, ఉత్తరాయణము, శిశిర రుతువు, సూర్యోదయం : 06:21 AM , సూర్యాస్తమయం : 06:31 PM. దిన ఆనందాది యోగము : చర యోగము , ఫలితము: వృథా ప్రయాణములు చెడు వార్తలు వినుట

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL  http://www.prajajyothinews.com  Mail: prajajyothidaily@gmail.com


## నేటినుంచి తెలంగాణలో టెన్త్ పరీక్షలు

- ఉదయం 9.30 నుంచి ప్రారంభం
- 5 నిముషాల గ్రేస్ పీరియడ్ ప్రకటన
- పక్కాగా ఏర్పట్లుచేసిన విద్యాశాఖ

హైదరాబాద్,మార్చి20(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శుక్రవారం మార్చి 21నుంచి ప్రారంభంకానున్నాయి.

మిగతా1 2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

**హరీష్‌రావు, మాజీ డిసిపిల కేసు కొట్టివేత**

హైదరాబాద్,మార్చి20(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీష్ రావు , మాజీ డీసీపీ రాధాకిషన్ రావులకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఫోన్‌టాపింగ్ కేసులో ఎఫ్ఐఆర్‌ను న్యాయస్థానం

మిగతా 2లో..

# ప్రజాపాలనలో కొలువుల పండగ

## ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మాది

- కారుణ్యనియామకాలపై గతంలో నిర్లక్ష్యం చేశారు
- జాబ్ క్యాలెండర్‌తో పాటు కారుణ్య నియామకాలు
- నిరుద్యోగులను మోసం చేసినందుకే బిఆర్ఎస్ ఓటమి
- మిస్‌వరల్డ్ పోటీలతో హైదరాబాద్‌కు పేరుతో పాటు బిజినెస్
- బిల్డ్ నౌ పోర్టల్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి




హైదరాబాద్,మార్చి20(ప్రజాజ్యోతి): సీఎం పదవి చేపట్టడం కన్నా.. జడ్పీటీసీగా గెలిచినప్పుడే ఎక్కువ ఆనందం కలిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మొదటిసారిగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన 'ప్రజాపాలనలో కొలువుల పండగ' కార్యక్రమంలో ఆయన పాల్గొని 'బిల్డ్ నౌ పోర్టల్'ను ప్రారంభించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక శాఖల్లో కారుణ్య నియామకాలకు సంబంధించి 922 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ...కారుణ్య నియామకాలు క్రమం తప్పకుండా చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. కారుణ్య నియామకాలు మీ హక్కు. గత ప్రభుత్వం కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం వల్ల మీరు పదేళ్లు నష్టపోయారు. జాబ్ క్యాలెండర్‌తో పాటుగా కారుణ్య నియామకాలు కూడా ఇవ్వాల్సిందే. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిది. స్వరాష్ట్రం వచ్చినా నిరుద్యోగుల కల నెరవేరలేదు. పేదలు, బడుగుబలహీన వర్గాలవారే పోటీ పరీక్షలకు సిద్ధమవుతారు. నిరుద్యోగుల బాధలను ప్రజా ప్రభుత్వం గుర్తించింది. అందుకే ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చాం అని వివరించారు. నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే భారాస ఓడిపోయింది. మాకు ఉద్యోగాలు ఇవ్వని మీకు ఉద్యోగాలు ఎందుకని నిరుద్యోగులు భారాసను ఓడించారు. కారుణ్య నియామకాలపై మాట్లాడే హక్కు భారాసకు లేదన్నారు. నిరుద్యోగుల బాధలు నాకు తెలుసు. ఉద్యోగ ఖాళీలను పెండింగ్ పెట్టొద్దని ఆదేశాలిచ్చా. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలోనే ఫలితాలు ఇచ్చాం. 30, 40 రోజుల్లో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తాం. ఉద్యోగాలు ఇచ్చినా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదే సందర్భంలో విపక్షాల విమర్శలపై ధీటుగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, సీఎంపై

మిగతా 2లో..

## పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

**టెలీఅవీవ్‌పై ఇజ్రాయిల్ వైమానిక దాడులు**

**దాడుల్లో 70 మంది మృతి!?**

గాజా,మార్చి20(ప్రజాజ్యోతి): ఇజ్రాయెల్, హమాస్ ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. ఇటీవల ఇజ్రాయెల్ జరిపిన భీకర దాడుల్లో 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. తాజాగా టెల్‌అవీవ్ దళాలు మరోసారి వైమానిక

మిగతా 12లో..

## ఐపిఎస్ అభిషేక్ మహంతికి ఊరట

**క్యాట్ ఆదేశాలపై 24 వరకు హైకోర్టు స్టే**

హైదరాబాద్,మార్చి20(ప్రజాజ్యోతి): ఐపీఎస్ అధికారి అభిషేక్ మహంతికి హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఏపీలో రిపోర్టు చేయాలంటూ డీవోపీటీ జారీ చేసిన ఉత్తర్వులపై ఈనెల 24 వరకు స్టే విధించింది.

మిగతా 12లో..

# ఛత్తీస్‌ఘడ్‌లో ఎన్‌కౌంటర్

**ఎన్‌కౌంటర్లో 22మంది మావోల హతం**

**నక్సల్స్ ముక్త భారత్‌లో పెద్ద విజయమన్న అమిత్ షా**



న్యూఢిల్లీ,మార్చి20 (ప్రజాజ్యోతి): ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన కాల్పుల్లో 22 మావోయిస్టులు మృతి చెందారు. దీంతో మావోలకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవలి ఎన్‌కౌంటర్లలో పదుల సంఖ్యలో మావోలు హతమవుతున్నారు. ఈ ఘటనపై కేంద్రమంత్రి అమిత్ షా స్పందించారు. భారత్‌ను నక్సల్ రహిత దేశంగా మార్చేందుకు చేపట్టిన ఆపరేషన్‌లో ఇది మరో పెద్ద విజయమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నక్సలైట్ల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తోం దని పేర్కొన్నారు. అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తున్నా కొందరు నక్సలైట్లు- లొంగిపోవడం లేదు. అలాంటి వారి పట్ల మోదీ సర్కార్ కఠిన వైఖరి అవలంబిస్తోంది. మన సైనికులు 'నక్సల్ ముక్త భారత్ అభియాన్' దిశలో మరో పెద్ద విజయాన్ని సాధించారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాంకెర్‌లలో మన భద్రతా దళాలు నిర్వహించిన రెండు వేర్వేరు ఆపరేషన్లలో 22 మంది నక్సలైట్లు- హతమయ్యారు. 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుంది' అని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా అమిత్ షా పేర్కొన్నారు.

మిగతా 2లో..

## చిరంజీవికి యూకే పార్లమెంట్ సన్మానం

- లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ పుస్కారం అందచేత
- చిరుకు తమ్ముడిగా పుట్టినందుకు గర్విస్తున్నా
- అన్నయ్యకు అభినందనలు తెలిపిన పవన్ కళ్యాణ్



హైదరాబాద్,మార్చి20(ప్రజాజ్యోతి): ప్రముఖ నటుడు చిరంజీవిని హౌస్ ఆఫ్ కామన్స్ యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించారు. లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారాన్ని ఆయనకు ప్రదానం చేశారు. నాలుగున్నర దశాబ్దాలుగా సినిమాల ద్వారా కళారంగానికి, సమాజానికి చేసిన సేవలకుగానూ చిరంజీవికి ఈ గౌరవం దక్కింది. యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందు మిశ్రా ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. పార్లమెంట్ సభ్యులు సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్‌మాన్ తదితరులు పాల్గొన్నారు. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు వైరల్ అవుతున్నాయి. గతేడాది.. చిరంజీవికి గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు, ఏయన్నార్ జాతీయ పురస్కారం, ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ (ఐఫా)- 'అవుట్ స్టాండింగ్ అఛీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా' గౌరవం దక్కిన సంగతి తెలిసిందే. 156 సినిమాలు, 537 పాటలు, 24 వేల స్టెప్పులతో ప్రేక్షకులను విశేషంగా అలరించినందుకు ఆయన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సులో చోటు దక్కించుకున్నారు. అక్కినేని నాగేశ్వరరావు శత వసంతాల వేడుకల్లో భాగంగా ఆ అవార్డును స్వీకరించారు. గతేడాదే..

మిగతా 12లో..

# అధికారం పోయినా ప్రజల్లో అభిమానం పోలేదు

**విషప్రచారంతోనే బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది**

**అభివృద్ధి పనుల ముందు విషప్రచారమే గెలిచింది**

**ప్రజల పక్షాన కొట్లాడుతున్న కార్యకర్తలు వీరులు**



- సూర్యాపేట సభలో కేటీఆర్ ప్రసంగం
- పాదయాత్రకు సిద్ధం అవుతున్న కేటీఆర్
- వచ్చే యేడాది ప్రారంభిస్తానని వెల్లడి

సూర్యాపేట,మార్చి20(ప్రజాజ్యోతి): ఓ సింగర్ చెప్పినట్లుగా...అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమికి అసూయ, ద్వేషం, ఆశ కారణమైనట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మూడింటి వల్లే బీఆర్ఎస్ పార్టీ అనుకున్నన్ని సీట్లు సాధించలేకపోయిందని ఆ సింగర్ చెప్పారని కేటీఆర్ తెలిపారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ సభలో కేటీ-ఆర్ పాల్గొని ప్రసంగించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మెడికల్ కాలేజీలు, దామరచర్ల విద్యుత్ ప్లాంట్, యాదాద్రి ఆలయంతో పాటు- ఎన్నో ప్రాజెక్టులు నిర్మించాం కదా.. ఎందుకు ఓడిపోయామని ఓ సింగర్‌తో అంటే.. ఆయన ఇలా సమాధానం చెప్పారు. అసూయ అంటే అధికార పార్టీలోకి రాగానే ఎమ్మెల్యేలు కొత్త కారు, కొత్త ఇల్లు కట్టుకున్నాడని ప్రచారం చేశారు. ఇది వరకు అంగి లేకుండా తిరిగినట్టు- ఇవాళ కొంత మంది నాయకులు కొత్త అంగి వేసుకున్నట్టు అసూయ పడ్డారు. మరో వైపు ద్వేషం..ఈ రాష్ట్రాన్ని కుటుంబం కోసం తెచ్చినట్టు.. దొర పాలన అని ప్రజల్లో ద్వేషం నిండే విధంగా అగ్ర నాయకత్వంపై ప్రచారం చేశారు. ఇక ఆశ.. కేసీఆర్ పదివేలు ఇస్తుండు.. నేను పదిహేను వేలు వేస్తా.. ఇద్దరికీ పెన్షన్లు ఇస్తా అని ఆశ పెట్టిండు. ఎతుల వెంకట్ రెడ్డి, కోతుల ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశలు పెట్టి మోసం

మిగతా 2లో..



# మిస్‌వరల్డ్ 2025 పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యం

- మే 7నుండి 31వరకు పోటీలు
- తెలంగాణకు ఖ్యాతి. పర్యాటకానికి మహర్దశ
- ప్రీ ఈవెంట్ వేడుకల్లో మంత్రి జూపల్లి వెల్లడి




హైదరాబాద్,మార్చి20(ప్రజాజ్యోతి): హైదరాబాద్ మిస్ వరల్డ్ 2025 పోటీలకు ఆతిథ్యమిచ్చేందుకు సిద్ధమవుతోంది. మే 7 నుండి 31వ తేదీ వరకు జరగనున్న ఈ అంతర్జాతీయ అందాల పోటీల్లో సుమారు 140 దేశాలకు చెందిన అందాల భామలు పాల్గొనబోతున్నారు. తెలంగాణను అంతర్జాతీయంగా గుర్తింపును తెచ్చే ఈ వేదిక, రాష్ట్ర పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయనుంది. ఈ పోటీల సందర్భంగా, మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే అందాల భామలు మే నెలలో తెలంగాణలోని పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించనున్నారు. తెలంగాణ సంస్కృతి, వారసత్వ సంపద, అభివృద్ధిని వీరు ప్రపంచానికి తెలియజేయనున్నారు. మిస్ వరల్డ్ పోటీలపై మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. మిస్ వరల్డ్ పోటీని హైదరాబాద్‌లో నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. ఈక్రమంలో బేగంపేట్ టూరిజం ప్లాజాలో గురువారం

మిగతా 2లో..

## బెట్టింగ్ యాప్స్‌లో విచారణ

- టాలీవుడ్ ప్రముఖులపై కేసు నమోదు
- రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్‌లపై కేసు
- పంజగుట్ట పోలీసుల విచారణకు విష్ణుప్రియ
- సెల్‌ఫోన్ సీజ్‌చేసిన పోలీసులు



హైదరాబాద్,మార్చి20(ప్రజాజ్యోతి): బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ యాప్‌లను ప్రమోట్ చేసిన వారిలో ఉన్న ప్రముఖ నటీనటులపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. నటీనటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు సహా మొత్తం 25 మంది ఈ జాబితాలో ఉన్నారు. సినీ ప్రముఖుల జాబితాలో రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, ప్రణీత, నిధి అగర్వాల్ ఉన్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లలో అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, శ్రీముఖి, వర్షిణి సౌందరరాజన్, వాసంతి కృష్ణన్, శోభా శెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పండు, పద్మావతి, ఇమ్రాన్‌ఖాన్, విష్ణు ప్రియ, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, యాంకర్ శ్యామల, టేస్టీ తేజ, రీతూ చౌదరి, బండారు సుప్రీత ఉన్నారు. మియాపూర్ వాసి ప్రమోద్ శర్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు

మిగతా 12లో..

# సంపాదకీయం

## రాజకీయ సంస్కరణలు రావాలి !

రాజకీయ సంస్కరణలు లేకుండా భారత్మనుగడ సాధ్యం అయ్యేలా కనిపించడం లేదు. ఎంతసేపు సీట్లు, ఓట్లు,నాయకుల జీతాలు, భత్యాలు, పెన్షన్లు, ఉచిత పథకాలు వంటివాటి చుట్టే రాజకీయం సాగుతోంది. దీనికి ఎక్కడో ఒక చోట ముగింపు రావాల్సి ఉంది. చైనా లాంటి దేశాలు ఆర్థికంగా పురోగమిస్తుంటే భారత్ మాత్రం కేవలం రాజకీయ నాయకుల స్వార్థం కారణంగా కుంటుతోంది. ఇంకా సీట్లు పెంచుకోవాలి...తమకు అవకాశాలు పెంచుకోవాలన్న దురాలోచన తప్ప ప్రజల సమస్యలు తీర్చడం, ఆకలి బాధలు తీర్చడం, సౌకర్యాలు పెంచడం వంటివన్నీ పక్కకు పోతున్నాయి. ప్రజల ఎజెండా ముందుకు రావడం లేదు. డీలిమిటేషన్‌తో తమ సీట్లు తగ్గుతాయని గొడవ చేస్తున్న స్టాలిన్ లాంటి వారు దీనికి సమాధానం చెప్పాలి. ఆయనకు వ్తాసు పలుకుతున్న వారు కూడా సమాధానం చెప్పాలి. అలాగే పదేళ్లుగా అధికారంలో ఉన్ మోడీ ముందుగా సమాధానం చెప్పాలి. ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందా లేదా..ధరలు అదుపులోకి వచ్చాయా లేదా..నిరుద్యోగం తగ్గిందా లేదా అన్నది చట్టసభల్లో చర్చించడం లేదు. ప్రజలకు అవసరం లేని ఎజెండాలు తెరపైకి తెచ్చి, తమ పబ్బం గడుపుకునే రాజకీయాలు సాగుతున్నాయి. భారత జనాభా 140 కోట్లకు చేరిన క్రమంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరడం లేదు. ఇంకా జనాభా పెరగాలని కొందరు ప్రాంతీయ పార్టీల నేతలు ముఖ్యంగా స్టాలిన్, చంద్రబాబు లాంటి వారు ప్రచారం చేయడం సిగ్గుచేటు. ఉన్న ప్రజలకు సరైన ప్రాథిమిక సౌకర్యాలు కలిగించకుండా తమ రక్షణ కోసం వందలకోట్లు వెచ్చిస్తున్న వీరు ప్రజలను రక్షిస్తారనుకోవడం అత్యాశే కాగలదు. మారుతున్న కాలానుగుణంగా పాలకుల్లో మార్పులు రావడం లేదు. ఇకపోతే ఒకే పార్టీలో ఉంటున్న కొందరు రాజకీయ గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారు. పాలనలో వారు, వారి కుటుంబ సభ్యులే నిరంతరంగా ఉండే విధంగా రాజకీయాలను తమకు అనుకూలంగా మార్చేసుకుంటున్నారు. పార్లమెంట్, అసెంబ్లీలకు ఒక్కరినే నిరంతరంగా ఎన్నుకునే విధానం కూడా మంచిది కాదు. ఈ క్రమంలో రాజకీయాల్లో మార్పులు రావాలి. అమెరికా తరహాలో కేవలం రెండు పర్యాయాలు మాత్రమే ఎన్నికల్లో పోటీచేసే విధానం రావాలి. ఒక్కరే ఏళ్లతరబడి ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా ఉండకుండా కేవలం రెండు టర్మల కాలాన్ని మాత్రమే నియంత్రించాలి. ఈ మేరకు రాజ్యాంగంలో సవరణలు తీసుకుని రావాల్సి ఉంది. ప్రజలు ఈ ఎజెండాతో ముందుకు రావాలి. అప్పుడే యువతకు అవకాశం వస్తుంది. ముఖత రాజీకాయల్లోకి వస్తే మార్పులు కూడా వస్తాయి. ఎన్నికల్లో పోటీ చేసేవారికి అర్హతలను కూడా నిర్ణయించాలి. ఇలా అర్హతలు లేకపోవడం వల్లనే స్వాతంత్ర్యానంతరం ప్రజాస్వామ్య ఫలాలు అందరికీ అందడం లేదు. కొందరే పాలకులుగా ఉంటూ..ప్రజల ఆకాంక్షలను విస్మరిస్తున్నారు. అందుకే పేదలు పేదలుగానే ఉన్నారు. ఆకలి కోసం అలమటిస్తున్న వారు అలాగే ఉన్నారు. రాజకీయ నేతలు పేదల పేరు చెప్పి పబ్బం గడుపుకుంటున్నారు. పాలకుల నిర్లక్ష్యం,విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేయడం,ఉచిత పథకాలను ప్రవేశ పెట్టడం వంటివన్నీ తగ్గాలి. మనం వేసే ఓటు సక్రమంగా పనిచేస్తుందా లేదా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. మన ఓటుతో గెలిచిన నేతలు సక్రమంగా పనిచేస్తున్నారా లేదా అన్నది కూడా ప్రజలే ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలి. మన ఓటును ఆయుధంగా చేసుకుని దేశాన్ని సక్రంగా ముందుకు తీసుకుని వెళుతున్నారా లేదా అన్న ఆలోచన చేయాలి. ఏదో ఓటేశామన్న నిర్లిప్త ధోరణి కారణంగా పాలకులు రాజకీయాలను వ్యాపారంగా మార్చుకుని, అధికారం చేతబట్టి శాసిస్తున్నారు. ప్రజలను ఓటుబ్యాంకుగా తయారుచేసుకుని వారిని మభ్యపెట్టడం అలవర్చుకున్నారు. ఎన్నికల అక్రమాల్లో ఆరితేరిన నేతలంతా పాలకులుగా పెత్తనం చెలాయిస్తున్నారు. ఓట్లను కొనుగోలు చేయడం ఎలాగో నేర్చుకున్నారు. మనం ఓటుకు అమ్ముడు పోవడం వల్లనే ఇలా జరుగుతోందని గుర్తించాలి. తమకు అనుకూలమైన ఎన్నికల అధికారులను, పోలీస్ అధికారులను అడ్డం పెట్టుకుని ఓట్లను వేయించుకుని ఎన్నికవుతున్నారు. ఈ విధానం పోవాలంటే ఎన్నికల్లో భారీ సంస్కరణలు రావాలి. ఒక్కరే నిరంతరంగా సర్పంచ్ నుంచి ఎంపి వరకు ఎల్లవేళలా ఎన్నికయ్యే పద్ధతికి స్వస్తి పలకాలి. చట్టసభల్లో అమెరికా లాగా కేవలం రెండు పర్యాయాలు మాత్రమే పోటీచేసే అవకాశం మాత్రమే ఉండాలి. ఎంపి, లేదా ఎమ్మెల్యేగా గెలిచిన వారు రెండు టర్మ్‌లకు మించి పనిచేయకుండా చట్టబద్ధ విధానం అమల్లోకి తీసుకుని రావాలి. జీవితాంతం ఒక్కరే ఎంపిగా లేదా ఎమ్మెల్యేగా ఉండే విధానం పోవాలి. దీనికి తక్షణ రాజ్యాంగ సంస్కరణ అవసరం. అప్పుడు ప్రజల్లో ఎక్కువ మందికి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం వస్తుంది. కొందరు నాయకులు మాత్రమే నిరంతరంగా అధికారాన్ని అడ్డం పెట్టుకునే ఆగత్యం ఉండదు. అలాగే కుటుంబంలో ఒక్కరికి ఒకే పదవి అన్న విధానం కూడా రావాలి. వారసత్వ రాజకీయాలను అడ్డుకోవడానికి ఇది దోహద పడగలదు. దేశంలోని యువత, మేధావులు దీనిపై చర్చచేయాలి. అలాగే రాజకీయ నాయకుల అవినీతిపై తక్షణం విచారణ జరిగేలా చట్టాలు రావాలి. సామాన్యులకు ఎలా అయితే చట్టబద్ధ విచారణ సాగి, శిక్షలు పడుతున్నాయో రాజకీయాల ను, పాలనను అడ్డం పెట్టుకుని అడ్డగోలుగా కోట్లు గడిస్తున్న నాయకులకు కూడా అలాగే విచారణ జరగాలి. శిక్షలు పడాలి. ఇలాంటి సంస్కరణలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలి. అక్రమంగా వేలకోట్లు సంపాదిస్తున్న వారంతా మహా నేతాలుగా చలామణి అవుతున్నారు. ఇకపోతే రాష్ట్రల్లో అధికారం లో ఉండగా అవినీతికి పాల్పడిన నేతలను విచారించి కఠినచర్యలు తీసుకునే అధికారం కేంద్రప్రభుత్వానికి ఉండాలి. కేంద్రంలో అవినీతి జరిగితే కూడా నేతలను తక్షణం విచారించే రాజ్యాంగ వ్యవస్థ రావాలి. రాజకీయ నేతల అవినీతిపై తక్షణం లోక్‌పాల్ ఏర్పాటు అత్యావశ్యకం. ఎప్పటికప్పుడు సంస్కరణలు చేసుకుంటూ.. రాజ్యాంగాన్ని సవరించుకుంటున్న మనం ఈ విషయంలో కూడా సవరణలకు పూనుకోవాలి. ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి రావడం వల్ల ఆయా నేతల కారణంగా ఎక్కువ శాతం అవినీతికి ఆస్కారం ఏర్పడింది. అలాంటి వారి పనిపట్టే చట్టబద్ధ వ్యవస్థ ఉండాలి. రాజకీయ పార్టీల నేతల అవినీతిపై సత్వర విచారణకు సుప్రీం సూచించినా అడుగు ముందుకు పడడం లేదు. అవినీతి కేసులు ఉన్నా ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా చలామణి అవుతున్నారు. రాజకీయ అవినీతిని నిరోధించేలా రాజ్యాంగ సంస్కరణలకు శ్రీకారం చుడితేనే మన ప్రజాస్టామ్యానికి అర్థం ఉంటుంది.

# మిస్‌వరల్డ్ 2025 పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యం

మొదటిపేజీ తరువాయి..

మిస్ వరల్డ్ పోటీలకు చెందిన ప్రీ ఈవెంట్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, టీ-జీటీడీసీ చైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, టూరిజం సెక్రటరీ స్మితా సబర్వాల్, మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈఓ జూలియా మోర్లీ, 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ పోటీలకు 140 దేశాల నుంచి అందాల భామలు వస్తారని తెలిపారు. ఇది మహిళా సాధికారతకు అద్దం పట్టే సంబరాలు అని, ప్రపంచ దేశాల నుంచి రాబోయే అతిథులకు తెలంగాణ సంస్కృతిని పరిచయం చేసేందుకు ఇదొక గొప్ప అవకాశం అని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్ ఇప్పటికే ధనిక నగరాల్లో ఒకటిగా పేరు తెచ్చుకుంది, ఈ పోటీలతో అంతర్జాతీయంగా మరింత గుర్తింపు పెరుగుతుందని అన్నారు. తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ప్రపంచ వేదికపై తక్కువగా ప్రాచుర్యం పొందింది. కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్‌తో మిస్ వరల్డ్ 2025 పోటీలను హైదరాబాద్‌లో నిర్వహించేందుకు అవకాశం లభించింది. ఇది రాష్ట్రం యొక్క బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకు సహాయపడనుంది. కొంతమంది ఈ ఈవెంట్‌ను రాజకీయ కోణంలో చూస్తున్నా, ఇలాంటి అంతర్జాతీయ వేడుకలు రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు, తెలంగాణ సంపదను ప్రపంచానికి పరిచయం చేయడానికి ఉపయోగపడతాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ పోటీల్లో పాల్గొనే వారితో పాటు వేలాది మంది దేశ విదేశాలకు చెందిన వారు తెలంగాణకు వస్తారని అన్నారు. ఈ వేదిక వల్ల నిరంతరంగా పర్యాటక రంగానికి సంబంధించి రాబడి పెరుగుతుందని తెలిపారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించగలమని అన్నారు. మిస్ వరల్డ్ పోటీలకు రూ.54 కోట్లు పెట్టు-బడి పెట్టామని చెప్పారు. అందులో సగమే ప్రభుత్వం కేటాయిస్తుందని..మరో సగం ప్రమోటర్‌ల నుంచి సేకరిస్తామని స్పష్టం చేశారు. ఇది చరిత్రాత్మక కార్యక్రమమని.. సంస్కృతి, సంప్రదాయాలకు తెలంగాణ నెలవు అని వ్యాఖ్యానించారు. మహిళల అంతః సౌందర్యాన్ని సెలబ్రేట్ చేయడం మిస్ వరల్డ్ పోటీ-ల ఉద్దేశమని అన్నారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర గొప్పదని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. తెలంగాణలో మహిళలకు అన్ని రంగాల్లో ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ప్రపంచానికి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆహారం, పర్యాటక అందాలను తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతాయని చెప్పుకొచ్చారు. సౌత్ కొరియా స్క్విడ్ గేమ్, బీటీ-ఎస్ బ్యాండ్ లాంటివి దేశ ఎకానమీకి ఎంతో ఉపయోగపడ్డాయని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ పెరు ప్రఖ్యాతులతో పాటు-ఆర్థికంగానూ వృద్ధి సాధిస్తుందని భావిస్తున్నామని చెప్పారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, ప్రపంచ స్థాయి పెట్టు-బడులు ఆకర్షించేందుకు ఇది మంచి అవకాశమని తెలిపారు రాష్ట్ర ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. ఈ అందాల పోటీ-లను మహిళా సాధికారతకు ప్రతీకగా చూడాలని చెప్పారు. ప్రభుత్వాన్ని విమర్శించేందుకు, రాజకీయ కోణంలో ఈ పోటీలను చూడటం సరికాదని మంత్రి జూపల్లి కృష్ణారావు హితవు పలికారు. బేగంపేట్ టూరిజం ప్లాజాలో ఇవాళ జరిగిన ప్రీ ఈవెంట్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా పాల్గొని సందడి చేశారు. నమస్తే ఇండియా అంటూ 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా పలకరించింది. అతిథులు చాలా గొప్పగా స్వాగతం చెప్పారని అన్నారు. తన ప్రయాణంలో, తన హృదయంలో భారతదేశానికి చాలా ప్రాధాన్యత ఉందని తెలిపారు. భారత కల్చర్, ఆర్ట్స్ చాలా గొప్పగా ఉంటాయని వివరించారు. భారతదేశం చాలా ఇన్‌స్పైరింగ్ అని తెలిపారు. భారత్ విలువలను బోధిస్తుందని.. భిన్నత్వంలో ఏకత్వానికి ఎంతో గొప్ప భావన ఉందని చెప్పుకొచ్చారు. ఎన్నో భాషలు ఉన్నా అంత ఒక్కటిగా ఉండటం భారతదేశం స్ఫూర్తి అని తెలిపారు. మిస్ వరల్డ్ పోటీ-లు కూడా అంతే భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని చెప్పారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించడం మంచి అనుభూతిని ఇచ్చిందని క్రిస్టినా పిజ్కోవా పేర్కొన్నారు. తెలంగాణ త్రిలింగ దేశంగా ప్రాముఖ్యత కలిగిందని తెలంగాణ పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సభర్వాల్ తెలిపారు. ఈ ప్రాంతానికి 2500 ఏళ్ల చరిత్ర ఉందని ఉద్ఘాటించారు. రాష్ట్రం ఏర్పడిన 11 ఏళ్లలో ఎంతో వృద్ధి సాధించామని చెప్పారు. రామప్ప, వేయి స్థంభాల ఆలయం, చార్మినార్, గోల్కొండ కోట లాంటి ఎన్నో గొప్ప కట్టడాలు ఇక్కడ ఉన్నాయని అన్నారు. మే నెలలో జరుగనున్న మిస్ వరల్డ్ పోటీ-లను తెలంగాణ సంస్కృతి ప్రతిభింభించేలా నిర్వహించనున్నామని చెప్పారు. మెడికల్ టూరిజంలో తెలంగాణకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. సినిమా, ఆహార రంగాల్లో తెలంగాణకు పెట్టింది పేరని చెప్పారు. అత్యంత సురక్షిత పర్యాటక ప్రాంతం తెలంగాణ అని స్మితా సభర్వాల్ పేర్కొన్నారు.

# ప్రజాపాలనలో కొలువుల పండగ




మొదటిపేజీ తరువాయి..

ప్రజలు కోపంతో ఉన్నారని ప్రతిపక్షాలు చేస్తోన్న విమర్శలకు సీఎం రేవంత్ రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. నా మీద వ్యతిరేకత, కోపం ఉందని కొందరు అంటున్నారు.. రైతు రుణ మాఫీ చేసినందుకు నాపై కోపంగా ఉన్నారా..? మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినందుకు కోపంగా ఉన్నారా..? మహిళలను కోటీశ్వరులను చేసేందుకు ప్రయత్నం చేస్తున్నందుకు కోపంగా ఉన్నారా..? 59 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చినందుకు నాపై కోపంగా ఉన్నారా..? దేనికి ప్రజలు నాపై కోపంగా ఉంటారంటూ ప్రతిపక్షాలపై మండిపడ్డారు. అలాగే.. రేవంత్ రెడ్డికి పాలన మీద పట్టు రాలేదంటూ వస్తోన్న విమర్శలపైన ఆయన స్పందించారు. రేవంత్ రెడ్డికి పాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారు. రాజయ్యను కారణం లేకుండా మంత్రి పదవి నుంచి తొలగిస్తే పట్టు వచ్చినట్టా..? సచివాలయానికి రోజు వెళ్లకపోతే పట్టు- వచ్చినట్టా అని ప్రశ్నించారు. ఏమి తెలియకుండానే ఈ స్థాయికి వచ్చానంటారా..? నల్లమల్ల నుంచి వచ్చా.. మానవ మృగాలు ఎలా ఉంటాయో నాకు తెలియదా అని హాట్ కామెంట్స్ చేశారు. కాకపోతే సీఎం అనేటోడికి విజ్ఞత ఉండాలని.. అందుకే నేను విజ్ఞతతో ప్రవర్తిస్తున్నానని అన్నారు. అందుకే ఇవాళ సామాన్యుడు కూడా సెక్రటేరియట్‌కు వస్తున్నారన్నారు. నేను ఆదేశాలు ఇస్తే కేటీఆర్ ఈపులు పగొలగొట్టరా..? కోదండరామ్ ఇంటి తలుపులు పగలగొట్టినోళ్లు కేటీఆర్ ఇంటి తలుపులు పగలకొట్టడం ఎంతసేపు.. వాళ్లలాగే మేం అణిచివేయాలనుకుంటే ఎంతసేపు అని హాట్ కామెంట్స్ చేశారు. ఇకపోతే టిటిడి వ్యవహారంపైనా ఘాటు వ్యాఖ్యలు చేశారు. వారికి టిటిడి ఉంటే మనకు వైటిడి, భద్రాద్రి ఉందన్నారు. వాళ్లను బతిలాడి దర్శనం కోసం పాకులాడాలా అని అన్నారు. మకు ఇక్కడ శివాలయాలు తక్కువా అని అన్నారు. మిస్ ఇండియా పోటీలు నిర్వహిస్తే కెటిఆర్‌కు వచ్చిన నొప్పేందని అన్నారు. ఫార్ములా కేసులో కోట్లు కొల్లగొట్టిన నీకు నాపై మాట్లాడే అర్హత లేదన్నారు. మిస్ ఇండియా పోటీలతో 3వేల ఛానల్స్ వస్తున్నాయని, ఫుడ్ ఇండస్ట్రీకి పెద్ద పండగని అన్నారు. కెసిఆర్ మందు డోర్ డెలివరీ చేస్తే..నేను ఇసుక డెలివరీ చేస్తున్నా..జానారెడ్డి లాంటి వారిని అవమానించారు. సిఎం అయినంత మాత్రాన టెంపర్ మారదని రేవంత్ స్పష్టం చేశారు.

# అధికారం పోయినా ప్రజల్లో అభిమానం పోలేదు

మొదటిపేజీ తరువాయి..

చేశారు. కాంగ్రెసోడు, బీజేపోడు అభివృద్ధి గురించి మాట్లాడలేదు. మెడికల్ కాలేజీ, ఎస్పీ ఆఫీసు గురించి మాట్లాడలేదు. కొత్త మండలాలు, కొత్త గ్రామ పంచాయతీల గురించి చెప్పలేదు. అసూయ, ద్వేషం, ఆశ నింపి ఓడగొట్టారని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో భూముల ధరలు పెరిగాయి. దాంతో అందరి సంపద పెరిగింది. టీఆర్ఎస్ సంపద పెరగొద్దు.. కానీ కాంగ్రెస్, బీజేపీ సంపద పెరగాలట. కేసీఆర్ దొర అని యూట్యూబ్‌లో పనికిమాలిన చెత్త మాట్లాడి తిట్టని తిట్టు- తిట్టి విషప్రచారం



చేసి అధికారంలోకి వచ్చిండు. ఇవాళ అదే యూట్యూబ్ వాళ్లను గుడ్డలుదదీసి కొడుతాడట. ఆయన కాడికి వస్తే అన్ని గుర్తుకు వస్తున్నాయి. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిండు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దేశానికి చాటింది మొదట ఎన్టీఆర్.. ఆ తరువాత కేసీఆర్ అని తెలిపారు. గులాబీ జెండా లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు అని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీగా కూడా సమర్థవంతంగా నిలబడింది.. విజయవంతంగా ఉద్యమం, సమర్థవంతమైన పాలన అందించింది బీఆర్ఎస్ పార్టీ.. తమ పాలన తెలంగాణ రాష్ట్రానికి అవసరం.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తరువాత బీఆర్ఎస్ పని అయిపోయిందని మాట్లాడుతున్నారని కేటీఆర్ అన్నారు. అయితే, బీఆర్ఎస్ పార్టీకి పోయింది అధికారమే.. ప్రజల అభిమానం కాదు అని కేటీ-ఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణకు ఏనాటికైనా శత్రువే.. బీజేపీ నేతలు సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడరు.. కిషన్ రెడ్డి, బండి సంజయ్ రేవంత్ పై ఈగ వాలకుండా కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. బండెనక బండి కట్టి.. ఏప్రిల్ 27న వరంగల్ సభకు ప్రజలు కదిలి రావాలి.. అసెంబ్లీ లో జగదీష్ రెడ్డి మంట్లడిందాంట్లో తప్పులేదు.. స్పీకర్ కు కులం ఆపాదించడం దురదృష్టకరం.. గడ్డం ప్రసాద్ స్పీకర్ కావాలని బీఆర్ఎస్ పోటీ కూడా పెట్టలేదు.. అసెంబ్లీని గాంధీభవన్ తో పోల్చిన ఎంఐఎంపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్ కు లేదు అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను, జగదీశ్ రెడ్డి పదేండ్లు మంత్రిగా పని చేశాం. ఇక్కడున్న వారిలో చాలా మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు.. ఇలా రకరకాల పదవులు వచ్చాయి. ఇవాళ బీఆర్ఎస్ పార్టీ కొట్లాడుతున్నది మన కోసం కాదు.. ప్రజల కోసం. టీ-ఆర్ఎస్ పుట్టు-క చరిత్రలో అనివార్య పరిస్థితిలో వచ్చింది. ఇవాళ కూడా బీఆర్ఎస్ అధికారం కోరుకోవడం.. తెలంగాణకు చారిత్రక అవసరం. కర్కశ కాంగ్రెస్ పాలన పీడ వదిలించుకోవాలంటే గులాబీ జెండాతోని అయితదని ప్రజలు గుర్తించారని కేటీ-ఆర్ పేర్కొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక్క సూర్యాపేట గెలిచింది. పార్లమెంట్‌లో ఓడిపోయాం. చాలా మంది అన్నారు అయిపోయింది వీళ్ల పని అని. పార్టీ మూతపడుతది అని మాట్లాడారు. ఒక ఫినిక్స్ పక్షిలాగా ఆకాశాన్ని అందుకునే విధంగా అద్భుతంగా తన పోరాట పటిమతో ముందుకు సాగుతదో.. అదే విధంగా ఇవాళ కదం తొక్కి అటు-కాంగ్రెస్‌కు, ఇటు- బీజేపీకి కాళరాత్రులు చూపెడుతున్న మీ అందరికి శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నాం. మేం ఒక్క నిరసనకు పిలుపునిస్తే కేసులు పెట్టినా భయపడకుండా పోరాడుతున్న మీ అందరికీ హృదయపూర్వకంగా మనస్కారం చేస్తున్నా. మీరు గొప్ప పోరాటం చేస్తున్నారు అని కేటీఆర్ ప్రశంసల వర్షం కురిపించారు. సమావేశంలో జగదీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. భారాసను అధికారంలోకి తీసుకురావడమే ధ్యేయంగా వచ్చే ఏడాది నుంచి పాదయాత్ర చేయనున్నట్టు- ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. సూర్యాపేటలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పాదయాత్రపై కసరత్తు జరుగుతోందని, తాను సిద్ధమవుతున్నానని తెలిపారు. అధినేత అనుమతితో వచ్చే ఏడాది నుంచి చేయాలని భావిస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుతం జిల్లాల పర్యటనలు ప్రారంభించానన్న కేటీ-ఆర్.. డిసెంబరు వరకు పార్టీ బలోపేతం చేసే కార్యక్రమాల్లో నిమగ్నం అవుతామని చెప్పారు. భారాస రజతోత్సవాలతో పాటు- శిక్షణా తరగతులు, సభ్యత్వ నమోదు, కమిటీ-ల ఏర్పాటు- సంస్థాగత కార్యక్రమాలపై దృష్టి పెట్టినట్లు- వివరించారు. పార్టీ చేపడుతున్న కార్యక్రమాలకు అద్భుత స్పందన వస్తోందని, సూర్యాపేట కార్యక్రమానికి బహిరంగసభ తరహాలో జనం తరలివచ్చారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో భారాస అధికారంలోకి రావడం ఖాయమని కేటీఆర్ తెలిపారు.పాదయాత్ర చేస్తే ముఖ్యమంత్రి అయిపోతారన్న నమ్మకం రాజకీయ నాయకుల్లో బలపడిపోయింది. అందుకే పాదయాత్ర చేయడానికి సిద్ధంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా పాదయాత్రకు సిద్ధమయ్యారు. వచ్చే ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేపట్టనున్నట్లు ప్రకటించారు. బీఆర్ఎస్‌ను అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పాదయాత్ర సాగుతుందని ఆయన అన్నారు. కేటీఆర్ పాదయాత్ర ప్రకటన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కేటీఆర్ పాదయాత్ర చేసి పార్టీని గెలిపించి, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారనే పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఉమ్మడి ఎపిలో తొలుత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 2003, ఏప్రిల్ 9వ తేదీన పాదయాత్ర చేపట్టారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నుంచి ఈ పాదయాత్ర ప్రారంభం అయింది. మొత్తం 60 రోజుల పాటు- 1,500 కిలో మీటర్లు పాదయాత్ర చేశారు. రంగారెడ్డి, మెదక్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, పశ్చిమ, తూర్పుగోదావరి, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల మీదుగా 11 జిల్లాల్లో పర్యటించారు. శ్రీకాకుళంలోని ఇచ్ఛాపురం వద్ద పాదయాత్ర ముగిసింది. మరుసటి సంవత్సరం 2004లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచింది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు 'వస్తున్నా.. మీకోసం' పేరిట పాదయాత్ర చేశారు. 62 ఏళ్ల వయసులో 7 నెలల పాటు-కుటుంబానికి దూరంగా ఉంటూ వేల కిలోమీటర్లు నడిచారు. 2012 అక్టోబర్ 2వ తేదీన మహాత్మా గాంధీ జయంతి రోజు ప్రారంభించారు. అంతకుముందు రేవంత్ రెడ్డి కూడా పాదయాత్ర చేశారు. భట్టి విక్రమార్క కూడా చేపట్టారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

మొదటిపేజీ తరువాయి..

కొట్టివేసింది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫోన్ టాపింగ్ కేసు నమోదు అయ్యింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు పోలీసులు. మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ డీసీప రాధాకిషన్ రావులను నిందితులుగా చేర్చారు. ఈ కేసులో ఇప్పటికే వాదనలు ముగియగా.. ఈరోజు హైకోర్టు తీర్పు వెలువరించింది. ఫోన్ ట్యాపింగ్ కేసును కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు అయిన విషయం తెలిసిందే. పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన రెండో ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ తెలంగాణ హైకోర్టులో హరీష్ రావు, రాధాకిషన్‌రావు వేసిన పిటిషన్‌పై సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. ఈ క్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదుపై పంజాగుట్ట పోలీసులు చేసిన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేస్తూ న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఎఫ్ఐఆర్‌లో హరీష్‌రావుతో పాటు- రాధాకిషన్‌రావును నిందితులుగా చేర్చారు. ఇప్పటికే ఇరు వాదనలు పూర్తవడంతో తీర్పును వెలువరించింది న్యాయస్థానం. ఇద్దరిపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తెలంగాణ హైకోర్టు కీలక తీర్పును వెల్లడించింది. అధికారంలో ఉన్న సమయంలో తన ఫోన్‌ను ట్యాప్ చేసి.. తనను ఇబ్బందులకు గురిచేశారని.. వారి వల్ల తనకు ప్రాణహానీ ఉందంటూ రియల్‌ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ కొంతకాలం క్రితం మీడియాతో మాట్లాడారు. చక్రధర్ ఇచ్చిన సమాచారం, ఆయన ఇచ్చిన ఎవిడెన్స్‌ను ఆధారంగా చేసుకుని పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. కానీ అందులో సరైన ఆధారాలు లేవని హరీష్ రావు తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. హరీష్‌రావు, రాధాకిషన్ వాదనలతో ఏకభవించిన హైకోర్టు.. పంజాగుట్టలో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తీర్పు ఇచ్చింది.

## నేటినుంచి తెలంగాణలో టెన్త్ పరీక్షలు

మొదటిపేజీ తరువాయి..

మార్చి 21న ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షల మాదిరి పదో తరగతి పరీక్షలకు కూడా ఐదు నిమిషాలు గ్రేస్-టైం ఇస్తున్నట్లు- విద్యాశాఖ ప్రకటించింది. అంటే ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభంకానుండగా.. 9:35 వరకు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తామని, ఆ తర్వాత వచ్చే విద్యార్థులను మాత్రం ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు తెలిపారు. ఇప్పటికే హాల్‌టికెట్లు విడుదల చేశామని, విద్యార్థులు వెబ్‌సైట్ నుంచి నేరుగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,650 సెంటర్లను ఏర్పాటు- చేశారు. మొత్తం 5, 09,403 మంది విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయబోతున్నట్టు- తెలిపారు. కాంపోజిట్ పేపర్లకు పరీక్షరాసేవారికి మాత్రం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:50 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామరి తెలిపారు. ఈ ఏడాది తొలిసారిగా పదో తరగతి విద్యార్థులకు 24 పేజీల బుక్‌లెట్‌ను ఇస్తున్నారు. విద్యార్థులు ఆ బుక్‌లెట్‌లోని పేజీల్లోనే ఆన్సర్లు రాయాల్సి ఉంటుంది. అడిషనల్ కావాలంటే కూడా ఇస్తారు. పేపర్లు లీకేజీని అరికట్టేందుకు ప్రశ్నపత్రాలపై మొదటి సారిగా క్యూఆర్ కోడ్‌ను ముద్రిస్తున్నారు. అలాగే తొలిసారిగా ఒక్కో పేపర్‌పై ఒక యూనిక్ నంబర్‌ను సైతం ముద్రిస్తున్నారు. ఈ యూనిక్ నంబర్ ప్రశ్నపత్రంలోని అన్ని పేజీలపై ఉంటుంది. ఇక సైన్స్‌లో భౌతికశాస్త్రం, జీవశాస్త్రం పేపర్లకు పరీక్షలను వేర్వేరుగా రెండు రోజుల్లో నిర్వహిస్తారు. ఈ రెండు పరీక్షలను ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకే పరీక్ష జరుగుతుంది. గణితం పరీక్ష రోజున గ్రాఫ్ పేపర్ విడిగా ఇస్తారు.
సీఎస్‌డీవో గదుల్లో సీసీ కెమెరాల నిఘాలోనే ప్రశ్నపత్రాల బండిల్స్ తెరుస్తారు. పరీక్షలకు సంబంధించి ఏమైనా సమస్యలు, సందేహాలుంటే 040-23230942 అనే ఫోన్ నంబరుకు ఫోన్ చేసి చెప్పాలని, అందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశామని అన్నారు.

# 2016లో బెట్టింగ్ యాప్ యాడ్ చేశా

### తరవాత వారితో ఒప్పందం రద్దు చేసుకున్నా దానితో తనకు ఎలాంటి సంబంధం లేదు నటుడు ప్రకాశ్ రాజ్ వీడియో విడుదల

హైదరాబాద్,మార్చి 20(ప్రజాజ్యోతి): ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్‌ల వ్యవహారం సంచలనం సృష్టిస్తోంది. వాటికి ప్రచారకర్తలుగా ఉన్న సినీ నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్స్‌పై పోలీసులు కేసు నమోదు చేసి, విచారణకు పిలుస్తున్నారు. ఈ జాబితాలో సీనియర్ నటుడు ప్రకాశ్‌రాజ్ పేరు కూడా ఉంది. ఈ వ్యవహారం తన దృష్టికి రావడంతో ప్రకాశ్‌రాజ్ స్పందించారు. ఎక్స్ వేదికగా వీడియో విడుదల చేశారు. ప్రస్తుతం నేను ఒక విలేజ్‌కు షూటింగ్ కోసం వచ్చాను. ఆన్‌లైన్ గేమింగ్ యాప్ కేసుల గురించి, నేను చేసిన యాడ్ గురించి చర్చ జరుగుతోందని ఇప్పుడే నాకు తెలిసింది. అందరినీ ప్రశ్నించే నేను సమాధానం చెప్పాలి కదా! 'అలాంటి ప్రకటన ఎలా చేస్తార'ని అందరూ నన్ను ప్రశ్నిస్తున్నారు. 2016లో ఆ యాడ్ నా దగ్గరకు వచ్చింది. చేసిన మాట నిజం. అది తప్పని కొద్ది నెలల్లోనే తెలుసుకున్నా. 2017లో నా అగ్రిమెంట్ పొడిగిస్తానని వాళ్లు అడిగితే, 'ఆ యాడ్ తెలియక చేశాను. ఏడాది కోసం అగ్రిమెంట్ అయిపోయింది కాబట్టి, వెంటనే దాన్ని ఆపమని మీకు చెప్పలేకపోయా. ఇక ఆ యాడ్‌ను ప్రసారం చేయొద్దు. నేనూ నటించను' అని చెప్పాను. దాని తర్వాత ఏ గేమింగ్ యాప్‌లకు ప్రచారకర్తగా పనిచేయలేదని తెలిపారు. 2021లో లో ఆ కంపెనీ ఇంకో కంపెనీకి అమ్మేస్తే, ఏదో సోషల్‌మీడియా వేదికలో నా ప్రకటన వాడారు. అందుకు వాళ్లకు లీగల్ నోటీ-సులు పంపాను. ఆ ప్రకటన తొలగించాలని వాట్సాప్ ద్వారా కూడా సంప్రదించాను. వెంటనే వాళ్లు ఆపేశారు. ఇప్పుడు మళ్లీ అది లీకైంది. అందువల్లే ఈ సమాధానం చెబుతున్నా. ఇప్పటివరకూ పోలీస్‌శాఖ నుంచి నాకు ఎలాంటి సందేశం రాలేదు. వస్తే, వాళ్లకు వివరణ ఇస్తా. 9ఏళ్ల కిందట అదీ, ఏడాది కాంట్రాక్ట్ కోసం పనిచేసిన మాట వాస్తవం. మళ్లీ ఆ యాడ్ చేయలేదన్నది నిజం. ఈ సందర్భంగా మీ అందరికీ ఒక విషయం చెప్పాలనుకుంటు-న్నా. గేమింగ్ యాప్స్ ఒక వ్యసనం. యువత దీనికి దూరంగా ఉండండి. మీ జీవితం కోల్పోకండని ప్రకాశ్‌రాజ్ తెలిపారు.

# ఛత్తీస్‌ఘడ్‌లో ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి..

కాగా.. ఒకే రోజు బీజాపూర్, కాంకెర్ జిల్లాల్లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ కాల్పుల్లో 22 మంది నక్సలైట్లు- ప్రాణాలు కోల్పోయారు. ఈ ఎదురు కాల్పుల్లో ఓ జవాను అమరుడయ్యారు. ఈ విషయాన్ని అధికారులు వెల్లడించారు. బీజాపుర్ - దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న గంగలూరు పరిధి అండ్రి అడవుల్లో నక్సల్స్ నక్కినట్లు- నిఘా సమాచారం వచ్చింది. దీంతో జిల్లాల నుంచి సంయుక్త బలగాలు గురువారం ఉదయం నుంచి అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య భారీ ఎదురుకాల్పులు జరిగాయి. ఈ నేపథ్యంలోనే స్పందించిన అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు.



## లక్ష్మణ చాంద మండల కేంద్రంలో చలివేంద్రం ప్రారంభం




**లక్ష్మణ చాంద, మార్చి 20 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గురువారం రోజున ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఎంపీడీవో రాధా రాథోడ్ ప్రారంభించారు. ప్రజలకు మంచి నీటిని అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు బస్టాండ్, ప్రధాన కూడళ్ళు, మార్కెట్, జనసంచారం అధికంగా ఉన్న ప్రదేశాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజలంతా చలివేంద్రాలను వినియోగించు కోవాలని ఎండలు విపరీతంగా ఉన్నాయని గ్రామాల నుండి వచ్చే ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం లక్ష్మణ చాంద గ్రామపంచాయతీ సిగ్రిగేషన్ షెడ్డును పరిశీలించి నాణ్యమైన ఎరువులు తయారు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ అమీర్ ఖాన్, అక్బర్, రాకేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్బీసీ చెక్కు అందజేసిన డీసీసీ అధ్యక్షులు



**మామడ మార్చ్ 20 ప్రజా జ్యోతి) :** మామడ మండలం పోనకల్ గ్రామానికి చెందిన గద్బంద నర్సయ్య అనే వ్యతి ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆపరేషన్ నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి రూ.1,50,000 ఎల్బీసీ చెక్కును బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు గారు గురువారం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. చెక్కు అందజేసేందుకు కృషిచేసిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీహరి రావు గారికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగు లింగన్న కాలగిరి గంగారెడ్డి,కట్కం సుదర్శన్,తదితరులున్నారు.

## నాగలక్ష్మికి రక్తదానం చేస్తున్న మాజీ ఎంపీటీసీ ఓస రాజు





**లక్ష్మణ చాంద, మార్చి 20 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రానికి చెందిన కంతి నాగలక్ష్మి పుట్టుకతోనే అంగవైకల్యం ఉండడంతో ఆమెకు అకస్మాత్తుగా కడుపులో నొప్పి రావడంతో గురువారం రోజున రమేష్ రెడ్డి ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యుల పరీక్షల నిమిత్తం నాగలక్ష్మి కి ఏ ప్లస్ రక్తం మూడు యూనిట్లు అవసరమని వైద్యులు తెలుపగా లక్ష్మణ చాంద గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు ఓస రాజు తో పాటు గ్రామానికి చెందిన రవీందర్ వడ్యాల్ గ్రామానికి చెందిన చిన్ను రక్తదానం చేశారు. నాగలక్ష్మి కి ఇంకా రక్తం అవసరమని వైద్యులు తెలిపారు. ఎవరైనా దాతలు ఉంటే తొందరగా రక్తదానం చేయాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. రక్తదానం చేసిన వారిని గ్రామస్తులు అభినందించారు.

## ఇంటి పన్నులు కట్టండి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడండి

• మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు




**బెల్లంపల్లి, మార్చి 20(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి పట్టణంలో ఆస్తి పన్నును వసూలు చేసేందుకు వార్డుల్లో ఇంటింటికి తిరుగుతున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, సిబ్బంది. ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి బెల్లంపల్లి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రావు ప్రజలను కోరారు. గురువారం రోజున మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ సిబ్బంది మున్సిపాలిటీ పరిధిలో తిరిగి ఇంటి పన్నులు వసూలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏళ్ల తరబడి ఇంటి పన్నులు చెల్లించకుండా బకాయిలు పడ్డ వారు వెంటనే పన్నులు చెల్లించాలన్నారు. మార్చి నెలాఖరులోగా 100% పన్నుల వసూలుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్వో ప్రవీణ్ వార్డు ఆఫీసర్స్ రవి రాజేశ్వరి, బిల్ కలెక్టర్ లక్ష్మణ్ లు ఉన్నారు.

## విద్యుత్ షాక్‌తో గేదే మృతి



**బెల్లంపల్లి, మార్చి 20(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలం కాసిపేట లో విద్యుత్ షాక్‌తో గేదె మృతిచెందిన సంఘటన మండలంలో బుధవారం చోటు చేసుకుంది బాధితులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి కాసిపేట గ్రామానికి రంగు గోవర్ధన్ చారికి చెందిన గేదె మేసుకుంటూ వెళ్లి ట్రాన్స్ ఫార్మర్ దగ్గర విద్యుత్ వైరుకు తగిలి అక్కడి కక్కడే మృతి చెందినది గేదే విలువ సుమారు రూ 80,000 లు ఉంటుందని బాధితుడు తెలిపారు గేదే పాలతో కుటుంబాన్ని పోషించు కుంటున్న రైతు గేదే మృతి చెందడం తో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు కావున ప్రభుత్వం తమను ఆడుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకంటున్నారు.

## సీనియర్ సిటీజన్ యాక్ట్ కింద తగు చర్యలు



**బెల్లంపల్లి, మార్చి 20(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా కలెక్టర్ యొక్క ఆదేశాల అనుసారంగా తాండూర్ మండలం లోని గంపలపల్లి గ్రామ శివారులో సర్వే నెంబర్ 18 లో మొత్తం విస్తీర్ణం 8 ఎకరములు.19 గుంటలు భూమిలో ఇద్దరు సోదరుల మధ్య కుటుంబ తాగాదా నడుస్తుంది. ఇందులో సగం వాట చిన్న సోదరుని పేరిట పట్టా మార్పు జరుగగా మిగతా 4.10 లో తల్లి అగు బర్ల సుగుణ (భర్త రాయమల్లు) పేరిట పట్టా ఉన్నది. ఇట్టి విషయంలో ఇద్దరు కుమారులు గొడవ పడి తల్లి సాధక బాధకాలు చూడడం లేదని బర్ల సుగుణ ప్రజావాణి లో దరఖాస్తు చేయగా మండల టీమ్ ఇట్టి విషయం లో తల్లికి అన్యాయం జరుగుతుందని "" సీనియర్ సిటిజెన్ యాక్ట్ "" అమలు చేయుటకు పై రాజస్వ మండల అధికారి బెల్లంపల్లి కి తగు చర్యలు గైకొనటకై నివేదిక సమర్పించారు.

## డిగ్రీ అడ్మిషన్ల కొరకు కరపత్రాల పంపిణీ

• బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి • ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ పిలుపు






**బెల్లంపల్లి, మార్చి 20(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల ఆధ్వర్యంలో గురువారం ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద కళాశాల డిగ్రీ అడ్మిషన్ల కరపత్రాలను పంపిణీ చేశారు. 2025-2026 విద్యా సంవత్సరానికి గాను బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు చేరేలా వాళ్లను స్ఫూర్తి వంతం చేసేందుకు గాను బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల విశేషాలతో కూడిన కరపత్రాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ అధ్యక్షతన రూపొందించారు. వీటిని గురువారం ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న బెల్లంపల్లి, కాసిపేట, మందమర్రి,రెబ్బెన, తిర్యాని, దహేగాం, తదితర పరీక్ష కేంద్రాల వద్ద ఇంటర్మీడియట్ సెకండియర్ విద్యార్థులకు అందజేశారు. ఇందుకుగాను కళాశాల అధ్యాపకులు బృందాలుగా ఆయాచోట్లకు తరలి వెళ్లారు. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల విశేషాలను వివరిస్తూ ప్రభుత్వం అందిస్తున్న ఉన్నత డిగ్రీ విద్య అవకాశాన్ని ఉచితంగా పొందాలని సూచించారు. న్యాక్ గ్రేడ్ వంటి విశిష్టతలు కలిగిన బెల్లంపల్లి ప్రభుత్వ మరియు పీజీ కళాశాల బెల్లంపల్లి పరిసర ప్రాంత పేద విద్యార్థులకు ఉత్తమమైన ఉన్నత విద్యను అందిస్తుందని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఇంటర్మీడియట్ సెకండియర్ విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు బాగా రాసి ఉత్తీర్ణులై ఉన్నత భవిష్యత్తు కోసం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో చేరాలని పిలుపునిచ్చారు. వివరాలకు 9959269975 సంప్రదించాలని తెలిపారు.

## హెచ్చరికా బోర్డు మాయం వెనక అసలు దొంగలెవరో..



• అధికార యంత్రాంగంపై స్థానికంగా విమర్శల వెల్లువ
• భూ కబ్జాలో 80ల డీల్‌లో అధికారుల వాటా నిజమేనా..?
• చర్యలు చేపట్టకపోవడం వెనక స్థానికుల అనుమానాలు

**ప్రజాజ్యోతి మార్చి 20 (చెన్నూరు) :** ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసే ప్రయత్నంగా ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన హెచ్చరికా బోర్డు మాయం చేయడమే కాకుండా రెవెన్యూ ఇన్స్పెక్టర్ ను సైతం బెదిరింపులకు గురి చేసినా నెల రోజులుగా చెన్నూరు రెవెన్యూ అధికారులు, పోలీసులు స్పందించకుండా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నాయి. అట్టి స్థలాన్ని ఆక్రమించేందుకు దాదాపు 80లక్షల డీల్ కుదిరినట్లు స్థానికంగా ఆరోపణలు వినిపిస్తుండగా, అందులో అధికారులకు కూడా వాటా ఉన్న కారణంగానే అక్రమార్కులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. శనిగకుంట మత్తడి పేల్చివేత వ్యవహారానికి మళ్ళీ విలేకరుల ఇళ్ల స్థలాల కోసం ప్రతిపాదించిన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు గానూ కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలతో పాటు ఆస్నాద్ గ్రామంలో విధులు నిర్వహించే ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు చేతులు కలిపి ప్రజల ఊహలకు అందని రీతిలో వ్యూహాలు రచిస్తునారు అన్ని గుసగుసలు వినిపిస్తున్నవి ప్రభుత్వ భూమిని రక్షించాల్సిన అధికార యంత్రాంగం, రాజకీయ నాయకుల వ్యూహాల్లో చిక్కుకుని మౌనంగా నిలిచిన పరిస్థితి తలెత్తింది. పట్టణ శివారులోని సర్వే నెం 863లో విలేకరుల ఇళ్ల స్థలాల కోసం ప్రతిపాదించిన ప్రభుత్వ భూమిలో కొన్ని రోజుల క్రితం చెన్నూరు తహసీల్దార్ మల్లిఖార్జున్ ప్రభుత్వ స్థలంగా గుర్తించి హెచ్చరికా బోర్డు ఏర్పాటు చేయగా, రాత్రికిరాత్రే కొందరు వ్యక్తులు మాయం చేయడం స్థానికంగా దుమారం లేపగా, తహసీల్దార్ మల్లిఖార్జున్ చెన్నూరు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. తహసీల్దార్ పిర్యాదు చేసి నేటికి నెల రోజులు కావస్తున్నా పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా తహసీల్దార్ నామమాత్రంగానే పిర్యాదు చేసినట్లు పేర్కొంటూ అక్రమార్కులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై హెచ్చరికా బోర్డు మాయం వెనక అసలు దొంగలెవరనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**అధికార యంత్రాంగమా నీవెక్కడ..? :**

పదేళ్ల క్రితం విలేకరుల ఇళ్ల స్థలాల కోసం ప్రతిపాదించిన సర్వే నెం 863లో గల ప్రభుత్వ స్థలాన్ని కొందరు అక్రమార్కుల పేరున పట్టాలు ఇచ్చేందుకు ఓ కీలక అధికారి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

ఉన్నతాధికారులు సైతం మండల స్థాయి అధికారులపై దృష్టి సారించకపోవడంతో వారి ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోతుందని, గత రెండేళ్లుగా చెన్నూరు రెవెన్యూ కార్యాలయంలో అనేక అక్రమాలు వెలుగులోకి వస్తున్నప్పటికీ జిల్లా స్థాయి అధికారులు స్పందించకపోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అసలు అధికార యంత్రాంగం ఉందా అంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రభుత్వ స్థలాలు అన్యక్రాంతం అవుతున్నా చూసి చూడనట్లు వ్యవహరించడం, అనేక అక్రమాలు వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో అయినా ఉన్నతాధికారులు నిద్రావస్థను వీడి అక్రమాలకు పాల్పడుతున్న వారందరిపై పూర్తి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు.

## టిపిఎల్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం




**బెల్లంపల్లి, మార్చి 20(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి నియోజక వర్గంలో తాండూర్ మండలంలో క్రీడలు శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతను కలిగిస్తాయని తాండూర్ ఎస్ఐ కిరణ్ కుమార్, మాదారం ఎస్.సౌజన్య తెలిపారు. తాండూర్ మండ లంలో నిర్వహిస్తున్న టిపిఎల్ సీజన్ 2 ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి అన్న అన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ నాయకులు చీలువేరి శేషగిరి, ఆర్గనైజర్‌లు మైధం అనిల్ కుమార్, మాసాడి శశి వర్ధన్, ఎండీ అలీమ్ ఖాన్ సహన కిరణ్ శివ జడ్పీటిసి మిట్ట వెంకట్ స్వామి అనుదీప్ రాజు నసీమ్ ఖాన్ ప్రసాద్ రావుల తిరుపతి నాగరాజు సుగునకర్ అడపా నవీన్ చింటు, బాబా తదితరులు క్రీడకారులు పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదాల నివారణ కోసం చర్యలు




**రామకృష్ణాపూర్, మార్చి20, (ప్రజాజ్యోతి):** రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా (డిఐజి) ఐపిఎస్, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ గురువారం మందమర్రి సర్కిల్ పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలైన బ్లాక్ స్పాట్లను మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్, మందమర్రి ఎస్సై ఎస్ రాజశేఖర్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం ఏసిపి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు, జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణ కోసం, వాహనాల వేగాన్ని తగ్గించడం కోసం అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులను, రోడ్డు మధ్యలో లైటింగ్ వ్యవస్థ ఏర్పాటును గురించి, ప్రమాదాల నివారణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలను గురించి సంబంధిత అధికారులకు తెలిపేందుకు పరిశీలించినట్లు ఏసిపి తెలిపారు. జాతీయ రహదారి దగ్గరలో గల గ్రామాల ప్రజలు రోడ్డును నిర్దేశిత ప్రదేశాలను మాత్రమే దాటాలని, రైతులు వారి యొక్క పశువులను రోడ్లపైకి విడిచిపెట్టరాదని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్సై జి.రాజశేఖర్, మందమర్రి ఎస్సై ఎస్.రాజశేఖర్ లు పాల్గొన్నారు.

## బెజ్జూర్ జూనియర్ కళాశాల చీఫ్ సూపర్ ఇండెంట్ నిర్లక్ష్యం

- విద్యార్థుల ఆందోళన...



**బెజ్జూర్ మార్చి20(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఒకేషనల్ బ్రిడ్జి కోర్స్ పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షల్లో కళాశాల చీఫ్ సూపర్డెంట్ సపన్ మండల్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు బ్రిడ్జ్ కోర్స్ రెండు ఆన్సర్ షీట్లు ఇవ్వాల్సి ఉండగా బాటనీ, జువాలజీ కలిపి ఓకే ఆన్సర్ షీట్ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బ్రిడ్జి కోర్స్ విద్యార్థులు 22 మంది, రెండవ సంవత్సరం విద్యార్థులు 33 మంది పరీక్షలు రాశారు. మొత్తం 55 మంది విద్యార్థులున్నారు . భయాందోళనలో విద్యార్థులు బాధపడుతున్నారు.విద్యార్థులు రెండు బుక్లెట్లు ఇవ్వాలని అడిగినప్పటికీ, సిఎస్, ఇన్విజిలేటర్ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినట్లు విద్యార్థులు తెలిపారు. ఈ విషయమే జిల్లా ఉన్నతాధికారులకు కస్తూరిబా గాంధీజీ గురుకుల విద్యాలయం ప్రత్యేక అధికారి అరుణ ఫిర్యాదు చేశారు. ఈ విషయమై బెజ్జూరు కళాశాల చీఫ్ సూపర్డెంట్ మండలం సంప్రదించగా, ఉన్నతాధికారులకు సమాచారం అందించినట్లు తెలిపారు. విద్యార్థులకు అన్యాయం జరుగుతే పూర్తి బాధ్యత నేనే వహిస్తానని సిఎస్ సుపన్ మండల్ తెలిపారు. ఈ విషయమై జిల్లా డి ఐ ఈ ఓ కళ్యాణి విద్యార్థులకు సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థుల ఆందోళన విరమించారు. అధికారులు సమగ్ర విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## బెజ్జూర్ లోపోడు సమస్యపై మహాదర్నా...



**బెజ్జూరు మార్చి 20(ప్రజాజ్యోతి) :** మండలకేంద్రంలోగురువారం విలేకరుల సమావేశంలో ఆదివాసీ నాయకులు సిడం సకారం మాట్లడుతు పోడు భూముల సమస్యలపై మాజి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో ఈనేల29న మహ దర్నా నిర్వహిస్తున్న ట్లు తేలిపారు. మండలంలోని 22 గ్రామపంచాయతీలో గల పోడు రైతులపై అటవీశాఖ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. గత సంవత్సరం సాగు చేసిన పంట కట్టెను తొలగించవద్దని, అటవీశాఖ అధికారులు రైతులకు తెలిపారు. . అంతేకాకుండా పోడు భూముల్లో ట్రాక్టర్లతో దున్నకుండ, పంట చేనులో ట్రాక్టర్లు వెళ్లకుండా ఉండేందుకు ట్రాక్టర్ యజమానులకు నోటీసులను అందించడం జరిగిందన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా సాగు చేస్తున్న పోడు భూముల రైతులకు, ట్రాక్టర్ యజమానులకు నోటీసులు ఇచ్చిన దాఖలాలు లేదన్నారు. ఈ 14 నెలల కాలంలోనే ఇంత దుర్మార్గంగా అటవీ శాఖ అధికారులు వ్యవహరించడం సమంజసం కాదన్నారు. అటవీశాఖ అధికారుల తీర్పు నిరసనగా మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో మహా ధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోనేరు అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, పోడు రైతులు అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయగలరని ఆయన మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ మండలం గౌరవ అధ్యక్షులు సిడం సకారం, మాజీ పిఎసిఎస్ చైర్మన్ డోకి వెంకన్న, మాజీ కో ఆప్షన్ సభ్యులు బషరత్ ఖాన్, ఆర్యవైశ్య సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు పుల్లూరి సతీష్ కుమార్, నాయకులు సద్మేక పురుషోత్తం, దందర మానుకయ, ముడిమడుగుల పెంటయ్య, మడావి చిన్నన్న తెలంగాణ జావిద్ తదితరులు ఉన్నారు.

## పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద 163 సేక్షన్ అమలు

• తాండూర్ సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్




**బెల్లంపల్లి, మార్చి 20(ప్రజాజ్యోతి) :** నేటి నుండి పదో తరగతి పబ్లిక్ పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద 163 సెక్షన్ అమలులో ఉందని గుంపులు గుంపులుగా ఉండరాదని నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని తాండూర్ సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ అన్నారు తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి ఆదేశాలతో తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు ముందస్తు సమాచారం తెలియజేయడం జరుగుతుందని నేడు నుండి అనగా మార్చ్ 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో గుంపులు గుంపులుగా తిరగడానికి అనుమతులు లేవని పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమల్లో ఉంటుంది కావున పరీక్షా కేంద్రాల వద్ద 200 మీటర్ల వరకు ఎవరు గుమికూడి ఉండకూడదు పరీక్ష కేంద్రల పరిసర ప్రాంతాలలో ఎలాంటి సభలు సమావేశాలు ర్యాలీలు మైకులు డీజే లతో ఊరేగింపులకు ధర్నాలకు ప్రచారాలకు అనుమతులు లేవు పరీక్ష సమయంలో పరిసర ప్రాంతాలలో ఇంటర్నెట్ జిరాక్స్ దుకాణాలు మూసివేసి ఉంచాలి కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు సిబ్బంది ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది శాంతిభద్రతలకు విగాథం కలగకుండా పోలీసు వారు చెప్పే సూచనలు పాటిస్తూ ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని తాండూర్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ




**జైనూర్ మార్చ్ 20 (ప్రజా జ్యోతి) :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యు) మండల కేంద్రంలో ని జెడ్ పి పి ఎస్ పాటశాల 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు వ్రాసే ప్యాడ్స్ లు గురువారం రోజున ఆదివాసీ మిత్ర వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు ఆడ వెంకటేష్ ఆధ్వర్యంలో దూలం తిరుపతి గౌడ్ భూదేవి గార్ల జ్ఞాపకార్థం విద్యార్థులకు పరీక్షలు వ్రాసే ప్యాడ్స్ పంపిణీ చేశారు ఈ సందర్భంలో ముఖ్యఅతిథిగా తహసిల్దార్ ఉదయ్ కుమార్ పాల్గొనీ ప్యాడ్లు పంపిణీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఉదయ్ కుమార్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు భీం రావ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలి

– జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్





**గద్వాల మార్చి 20(ప్రజా జ్యోతి ప్రతినిధి):** ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల గోదాములో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు(ఈవీఎం)లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ సంతోష్ గురువారం సంబంధిత అధికారులు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనఖిలో భాగంగా కలెక్టర్ ఈ తనిఖీ నిర్వహించారు.గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్, సురేష్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామికి బంగారు హారం వితరణ





**గద్వాల మార్చి 20(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్లాకల్ మండల కేంద్రంలో వెలసిన ఆదిశిల క్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి గద్వాల కు చెందిన బాణాల విజయసారథి దంపతులు 5 గ్రాముల బంగారు హారం బహూకరించారు. గురువారం శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో జరిగిన కార్యక్రమం లో ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావుకు అందజేయగా పూజలు నిర్వహించారు.ప్రతి పౌర్ణమికి జరిగే స్వామివారి కల్యాణానికి కూడా హారం అలంకరించాలని భక్తులు కోరారు. అనంతరం బాణాల విజయసారథి దంపతులను స్వామివారి శేష వస్త్రం చరిత్ర పుస్తకం అందజేసి ఆశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు తదితరులు ఉన్నారు.

## నల్లచెరువు ట్యాంకుబండుని సుందరంగా తీర్చిదిద్దాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి టౌన్, మార్చి 20 (ప్రజా జ్యోతి):** వనపర్తి పట్టణ ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండేలా నల్లచెరువు ట్యాంకుబండుని సుందరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని నల్లచెరువు ట్యాంక్ బండ్ పై వనపర్తి మున్సిపాలిటీ ద్వారా నిర్మిస్తున్న ఓపెన్ జిమ్ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ నల్లచెరువు ట్యాంక్ బండ్ ని ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు. నల్లచెరువు బండ్ కట్టకు ఇరువైపున అందమైన ఆర్చ్ నిర్మించాలని, భారీ వాహనాలు వెళ్లకుండా గేటు ఏర్పాటు చేయాలని సూచించారు. నిత్యం వాకింగ్ చేసుకునే వారికి అనుకూలంగా ఉండేందుకు చెట్లను నాటాలని సూచించారు. ఓపెన్ జిమ్ ప్రదేశంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా సిసి కెమెరాలు కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉదయం 6 నుంచి 9 గంటల వరకు, అదేవిధంగా సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటల వరకు వ్యాయామము వాకింగ్ చేసుకునే వారికి అనుకూలంగా చర్యలు చేపట్టాలన్నారు. రాబోయే వారం పది రోజుల్లో ఈ పనులన్నీ పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులకు కలెక్టర్ సూచించారు. వసతిగృహ భవనము సందర్శన రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వెనకవైపున ఉన్న వసతి గృహ పునరుద్ధరణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహంలో విద్యార్థులకు వసతి కల్పించేందుకు అనుగుణంగా అన్ని పనులు పూర్తయినాయా లేదా అని పరిశీలించారు. ఇంకా ఏమైనా పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి డి ఈ సీతారామస్వామి, తహసిల్దార్ రమేష్ రెడ్డి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

– జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్



**గద్వాల మార్చి 20(ప్రజాజ్యోతి ప్రతినిధి):** పదవ తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షలు మార్చి 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం12:30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఎలాంటి మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు గాను పరీక్ష కేంద్రాలలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో మొత్తం 40 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 7,717 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా నిర్వహించేందుకు గాను 40 మంది చీఫ్ సూపరింటెండెంట్ లను,430 మంది ఇన్విజిలేటర్ లు,3 ఫ్లయింగ్ స్క్వాడ్ లు,14 మంది సెంటర్ కస్టోడియన్ లు,40 మంది సిట్టింగ్ స్క్వాడ్ లు,40 మంది డిపార్ట్మెంటల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షా కేంద్రాల పరిసరాలలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా అవసరమైన మార్గాలలో ఆర్టిసి బస్సు సర్వీసులను నడపడం జరుగుతుందని,విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని,పరీక్ష కేంద్రాలలో ఎట్టి పరిస్థితులలో కూడా విద్యార్థులు సెల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించబడదని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని ఆకాంక్షించారు. జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో మార్చ్ 5వ తేదీ నుండి 20 వ తేదీ వరకు నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలియజేశారు.

## ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



**అడ్డాకుల. మార్చి 20 (ప్రజా జ్యోతి)**వెనుకబడిన తరగతులకు విద్య, ఉద్యోగ రంగాలు, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు, ఎస్.సి వర్గీకరణపై శాసన సభ, మండలిలో బిల్లులను ఆమోదించి చట్టం చేసినందుకు గురువారం అడ్డాకుల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ బీసీ ,మైనారిటీ నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో భాగంగా రాజీవ్ యువ వికాసం ద్వారా నైపుణ్యం ఉండి ఉద్యోగం లభించని యువతకు ఈ పథకం ద్వారా ప్రాధాన్యం కల్పించాలని ముఖ్య మంత్రి బడ్జెట్ లో 7 వేల కోట్ల రూపాయలు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి గంగుల విజయ మోహన్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్, అడ్డాకుల మండల అధ్యక్షులు తోట శ్రీహరి, యువత మండల అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు హనుమంతు, అడ్డాకుల పట్టణ అధ్యక్షులు కుమ్మరి పరుశరాములు, నాయకులు ఆజం, క్యాసని శ్రీనువాసులు, రవీందర్ రెడ్డి, వేఘనాథ్, గోవుల బాలరాజు, బుచ్చన్న గౌడ్, శ్రీనివాసులు గౌడ్, రాములు, డివోజీ నాయక్, ఆటో రాములు యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు



**అడ్డాకుల. మార్చి 20 (ప్రజాజ్యోతి)** అడ్డాకుల మండలంలోని పొన్నకల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. బుధవారం రాత్రి పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ కురుమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదువుతోపాటు పౌష్టికాహారం, ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విజ్ఞాన విహార యాత్రలు తదితర కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలలు సంపూర్ణ వికాస నిలయాలుగా ఉంటున్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లో పేద, ధనిక, కుల, మత తారతమ్యాలు లేకుండా అందరూ కలిసి ఒకే చోట చదువుకునేటటువంటి విజ్ఞాన కేంద్రాలుగా ప్రభుత్వ బడులు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేసుకుని గ్రామ ప్రజలు విద్యార్థుల యొక్క సంఖ్యను పెంచుకోవాలని, పిల్లలకు నాణ్యమైన విద్యను అందించుటకు ఉపాధ్యాయ బృందం కృషి చేయాలని విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు సూచించారు. వార్షికోత్సవ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, జిహెచ్ఎంలు రామలింగం, వి. ప్రకాష్, మాజీ ఎంపీపీ నాగార్జున రెడ్డి, ఉపాధ్యాయులు డి. జనార్ధన్, జాకీర్ పాష, దొరబాబు, స్వాతి, రవి నాయక్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వరి పంటను కాపాడుకునే విధంగా చర్యలు తీసుకోవాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి టౌన్, మార్చి 20 (ప్రజా జ్యోతి):** జిల్లాలో ప్రస్తుతం సాగు అవుతున్న వరి పంటను కాపాడుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో కొన్ని చోట్ల భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోర్ల కింద వేసిన వరి పంటలు ఎండిపోయే ప్రమాదం నెలకొన్నదని మండల, క్లస్టర్ వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంటలు ఎండిపోకుండా కాపాడుకునేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒకవేళ విద్యుత్ సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సమస్యను పరిష్కరించి పంటను కాపాడుకునే ప్రయత్నం చేద్దామని సూచించారు. త్వరలో పంట కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని అందువల్ల వెంటనే దొడ్డు రకం, సన్న రకం ధాన్యాన్ని ఏ విధంగా గుర్తించాలి, కొనుగోలు కేంద్రాల నిర్వహణ ఏ విధంగా ఉండాలనే విషయాల పై వ్యవసాయ విస్తీర్ణాధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ విస్తిర్ణాధికారులు శిక్షణ పొందిన అనంతరం వారు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ, అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పామాయిల్ సాగు పట్ల రైతులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలి సరైన సాగునీరు లేక బోర్ల కింద వరి పంట సాగు చేస్తున్న రైతులు ఇబ్బంది పడుతున్నారని అలాంటి వారు పామాయిల్ సాగు చేస్తే ఎంతో లాభదాయకంగా ఉంటుందని తెలియజేశారు. రైతులకు అవగాహన కల్పించి పామాయిల్ సాగుకు ప్రోత్సహించాలని ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. పంట సాగు మొదలు నాలుగు సంవత్సరాల వరకు రైతులకు ప్రభుత్వం ద్వారా సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని, అంతర పంట చేసుకునే అవకాశం తో పాటు పంటను కంపెనీ వారే కొనుగోలు చేస్తారని తెలిపారు. నాలుగు సంవత్సరాలు చూసుకుంటే 35 సంవత్సరాల పాటు లాభాలను ఆర్జించవచ్చని తెలిపారు. జిల్లాలోని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ సైతం నిర్మాణంలో ఉందనే విషయాన్ని రైతులకు తెలియజేయాలని సూచించారు. ప్రతి మంగళవారం రైతు వేదికల్లో నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుంటూ రైతులకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. రైతులను ఇప్పటికే సాగు చేస్తున్న పామాయిల్ తోటలకు తీసుకువెళ్ళి చూపించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, ఏ.డి. లు మహిత, చంద్రశేఖర్, దామోదర్, ఉద్యానవనం, వ్యవసాయ శాఖ మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన లక్ష్యాన్ని గడువులోపు పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి20:**నిర్దేశించిన లక్ష్యాన్ని నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.గురువారం దామరగిద్ద మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామీణాభివృద్ధి శాఖ, సెర్ఫ్ కార్యక్రమాల అమలు తీరుపై సంబంధిత అధికారులు, ఉద్యోగులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. బ్యాంకు లింకేజీ లో వంద శాతం టార్గెట్ ను నాలుగు రోజుల్లోపు పూర్తి చేయాలన్నారు. మిగతా మండలాలలో వంద శాతం టార్గెట్ పూర్తయినా.. దామరగిద్ద మండలంలో ఇంకా 94 శాతమే ఉండటంతో కలెక్టర్ ఏపీఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.న్యూ ఎంటర్ ప్రైజెస్, అకౌంట్స్ నిర్వహణ ఎంత వరకు వచ్చిందని ఆమె అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఉపాధి హామీ పనులు ఎలా కొనసాగుతున్నాయని అడిగారు. కొన్ని గ్రామాలలో ఉపాధి పనులకు కేవలం పదిమంది మాత్రమే వస్తున్నారని, కూలీలను మొబులైజ్ ఎందుకు చేయడం లేదని కలెక్టర్ ప్రశ్నించారు. ఎంపీడీవో మండలంలో ఏం చేస్తున్నారని నిలదీశారు.పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు.సమావేశానికి టెక్నికల్ అసిస్టెంట్ హాజరు కాకపోవడంతో షోకాజ్ నోటీసు ఇవ్వాలని ఎంపీడీవో ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయిలక్ష్మి, తహసిల్దార్ జలీల్, అదనపు డిఆర్డిఓ అంజయ్య, డిపిఎం జయన్న, ఏపీఎం,సెర్ఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**అడ్డాకుల. మార్చి 20 (ప్రజా జ్యోతి)** అడ్డాకుల మండలంలోని కందూరు గ్రామానికి చెందిన కుమ్మరి రవి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిజెపి మాజీ జిల్లా అధికార ప్రతినిధి మున్నూర్ రమేష్ కుమ్మరి రవి మృతికి సంతాపం తెలుపుతూ స్థానిక నాయకుల ద్వార బాధిత కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కందూరు మాజీ ఉపసర్పంచ్ కాటారం శంకర్, నాయకులు జనసీల రాకేష్, తిమ్మాపురం రాఘవేందర్, నేరడికొమ్మ మల్లేష్, కుమ్మరి వెంకటేష్, కుమ్మరి నరసింహ, కుమ్మరి ఆశన్న, పాల్గొన్నారు.

## 21వ తేదీన పదవ తరగతి పబ్లిక్ రాస్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

– విద్యార్థులందరూ
ఏకాగ్రతతో చదివి పరీక్షలు మంచిగా రాయాలి
– కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్న
తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మీపాఠశాలలకు
మీ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి
– విద్యార్థులందరూ సమయానికంటే
ముందుగా పరీక్షా కేంద్రాలకుచేరుకోవాలి
– గద్వాల్ ప్రజాజ్యోతి జర్నలిస్టులు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చ్ 20:** జోగులంబ గద్వాల జిల్లా లో ఈ నెల 21 తేదీ నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న ప్రతి విద్యార్థులకు పై చదువులకు వెళ్లాలంటే ఇది మీ జీవితాలకు మొదటి మెట్టుగా భావించి ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాసి మంచి ఫలితాలు సాధించాలి అని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. అలాగే గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు బైక్ లిఫ్ట్ అడిగితే ఇవ్వండి. సమయాన్ని కంటే ముందుగానే పరీక్ష సెంటర్ల విద్యార్థులందరూ వెళ్లాలి మరియు ఎవరికైనా అనుకోని పరిస్థితి జరిగితే అలాంటి విద్యార్థులకు పరీక్ష సెంటర్ల దగ్గర విద్యార్థులను దింపి సహకరించండి అని కోరుచున్నాము. ధైర్యంగా ముందడుగు వేసి సాధన, కృషి,పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ప్రయత్నిస్తే విజయం మీ సొంతం అవుతుంది. గద్వాల జిల్లాలో మండలాల్లో తాలుకల్లో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న ప్రతి విద్యార్థులకు మా ఆల్ ది బెస్ట్ శుభాకాంక్షలు తెలిపిన ప్రజా జ్యోతి గద్వాల స్టాప్ రిపోర్టర్ భీమ రాయుడు, అలంపూర్ కాంసెన్సీ రిపోర్టర్ గోపాల్, అలంపూర్ మండల రిపోర్టర్ ఆశన్న.

## ఏప్రిల్ 1వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్ర మొత్తం సన్న బియ్యం పంపిణీ

– ప్రతి రేషన్ షాపుల్లో
దొడ్డు బియ్యానికి బదులుగా సన్న బియ్యం
– ఉగాదికి పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ
– లాంఛనంగా ప్రారంభించనున్న సీఎం
– పేదలకు రేషన్‌కార్డులపై సన్న బియ్యం
పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చ్ 20:** ఏప్రిల్ 1వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్రం అంతట దొడ్డు బియ్యానికి బదులుగా సన్న బియ్యం పేద ప్రజల కొరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉగాది పండగ రోజు ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు. ఏప్రిల్ 1వ తేదీ నుండి తెలంగాణవ్యాప్తంగా అన్ని రేషన్‌షాపుల్లో దొడ్డు బియ్యానికి బదులుగా సన్నబియ్యం ఇచ్చేందుకు పౌరసరఫరాలశాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఏప్రిల్ 1వ తేదీ నుండి తెలంగాణవ్యాప్తంగా అన్ని రేషన్‌షాపుల్లో దొడ్డు బియ్యానికి బదులుగా సన్నబియ్యం ఇచ్చేందుకు పౌరసరఫరాలశాఖ ఏర్పాట్లు చేస్తోంది కార్డు లబ్ధిదారుల సంఖ్యను బట్టి ఒక్కొక్కరికీ 6 కిలోల సన్నబియ్యం ఇవ్వనున్నారు. గోదాముల్లో సిద్ధంగా 8 లక్షల టన్నులు వానాకాలం సీజన్ నుండి సన్నధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం క్వింటా ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తోంది. ఇలా వచ్చిన వడ్లను రైస్‌మిల్లుల్లో 8 లక్షల టన్నుల సన్నబియ్యం వచ్చినట్లు పౌరసరఫరాల సంస్థ వర్గాల సమాచారం. ఇవి జిల్లాల్లోని గోదాముల్లో ఉన్నాయి. అక్కడనుండి మండల స్థాయి స్టాక్ పాయింట్లకు తర్వాత రేషన్ దుకాణాలకు బియ్యం చేరనున్నాయి. మిల్లుల్లో మరాడిస్తున్న వడ్లతో వచ్చే సన్నబియ్యం మరో 4 నెలలకు సరిపోతాయని అధికారులు చెబుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 91,19,268 రేషన్‌కార్డులు ఉన్నాయి. ఇందులో లబ్ధిదారులు 2,82,77,859 మంది ఉన్నారు.

## బాధితులకు అండగా ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్





**రాయపర్తి మార్చి 20 ప్రజా జ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం రాయపర్తి మండలం కొండూరు, కోలన్ పల్లి గ్రామలలో ఇటీవల వివిధ అనారోగ్య కారణాలతో మృతి చెందిన నిరుపేద కుటుంబనికి చెందిన నాగండ్ల వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను కొండూరు గ్రామంలో ఇటీవల మరణించిన గిరి కత్తుల లక్ష్మయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, ఒక్కొక్క కుటుంబానికి ఏస్.అర్.అర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ పంపిణి చేసిన ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయన్ని వారి కుటుంబ సభ్యులకు పంపిణి చేసిన ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,స్థానిక నాయకులు అయిన పాక్స్ వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న,బి.ఆర్.ఎస్ గ్రామ పార్టీ ముఖ్య నాయకులు వంగాల నర్సయ్య, తోట నర్సింగం, కొమ్ము రాజు, సోమునారీ, యాదగిరి, యోగానందు, వెంకన్న, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దశ దిన కర్మకు హాజరు అయిన నియోజక వర్గ ఇన్చార్జి పార్వతి రమేష్ నాయక్



**మరిపెడ, మార్చి 20 (ప్రజాజ్యోతి) :** బహుజన్ సమాజ్ పార్టీ డోర్నకల్ నియోజక వర్గ ఇన్చార్జి పార్వతి రమేష్ నాయక్ అనెపురం రెవెన్యూ గ్రామ పంచాయతీ యలమంచిలి తండా లో ఇటీవల స్వర్గస్థులు అయిన బాణోత్ లాలమ్మ గారి దశ దిన కర్మ కు హాజరు అయి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం వారి చిత్ర పటానికి పూల దండ వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబానికి సద్గురువు సేవాలాల్ మహారాజ్ గారి మరియు సప్త భవాని మాతల మనో ధైర్యం ప్రసాదించాలి అని కోరారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోత్ భద్రు నాయక్, వీరన్న నాయక్, శ్రీను నాయక్ అమ్మ అయిన లాల్లమ్మ తొలిదశ అనెపురం రెవెన్యూ గ్రామ నాయకులు బాణోత్ భావ్ సింగ్ సతీమణి ఈ కార్య క్రమం లో లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్, బహుజన్ సమాజ్ పార్టీ మరిపెడ మండల సెక్రటరీ గుగులోత్ మోహన్ నాయక్,తండా నాయకులు భీమా నాయక్,సిరి నాయక్,లాలు నాయక్,కీరు నాయక్,చందు నాయక్, రామ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష సెంటర్ల సందర్శన





**చెన్నారావుపేట. మార్చ్ 20 (ప్రజాజ్యోతి) :** చెన్నారావుపేట మండలం లోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలను మండల అధికారులు ఆకస్మికంగా సందర్శించడం జరిగింది.రేపటి నుండి ఏప్రిల్ 3 వరకు పదవ తరగతి పరీక్షలు జరుగుతాయి అని తెలిపారు.పరీక్ష సమయం ఉదయం 9.30.నిమిషాల నుండి మధ్యాహ్నం 12.30.నిమిషాల వరకు వుండును.పరీక్షకు హాజరు అయ్యే విద్యార్థులు పరీక్ష కేంద్రం నకు ఉదయం 9 గంటల వరకు ఉండాలని అధికార్లు తెలిపారు. మండలం లోని హైస్కూల్ చెన్నారావుపేట మరియు అమీనాబాద్ లోని మోడల్ పాఠశాల యందు పరీక్ష కేంద్రం లను ఏర్పాటు చేయడం జరిగింది అని మండల విద్యా శాఖా అధికారిని బైరి సరళ తెలిపారు. చెన్నారావుపేట హైస్కూల్ యందు 174 మంది అందులో బాలురు 83,బాలికలు 91విద్యార్థులు మరియుమోడల్ స్కూల్ యందు 258 మంది విద్యార్థులు అందులో120 బాలురు,138 బాలికలు పరీక్షలకు హాజరుఅవుతున్నారని ఎం.ఈ. ఓ. సరళ గారు తెలిపారు.ఈ రెండు సెంటర్ల యందు విద్యార్థులకు త్రాగునీటి వసతి,టాయిలెట్స్,కరెంట్,ఫ్యాన్స్, డెస్క్ లు, వైద్య సౌకర్యం అన్నీ వసతులు కల్పించడం జరిగిందని చీఫ్ సూపర్డెంట్ లు పాపమ్మ,వెంకటరామం తెలిపారు.ఈ పరీక్షలకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది అని ఎస్. ఐ. రాజేష్ రెడ్డి తెలిపారు.పరీక్ష సెంటర్ దగ్గరలోని మీసేవ కేంద్రాలు,జిరాక్స్ సెంటర్ లు పరీక్ష సమయం లో నడుపకూడదు అని వారికి హెచ్చరించడం జరిగింది అని ఎస్ ఐ.రాజేష్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం లో చీఫ్ సూపర్డెంట్లు పాపమ్మ, వెంకటరామం,డిపార్టుమెంటు ఆఫీసర్లు వెంకట రామ్ నర్సయ్య,రామ చంద్రు మరియు ప్రిన్సిపాల్ జ్యోతి,ఉపాధ్యాయులు కిషోర్,రవి, యాకయ్య,పోలీసు సిబ్బంది,ఆఫీసు సిబ్బంది , సీఆర్పి లు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి జలాలను కొత్తగూడ, గంగారం ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించాలి



**కొత్తగూడ మార్చి 20(ప్రజాజ్యోతి) :** కొత్తగూడ మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ తో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో గౌరవ మంత్రివర్యులు సీతక్క గారికి విజ్ఞాపన పత్రం సమర్పించడం జరిగింది. ఈరోజు కొత్తగూడ మండల కేంద్రానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ శ్రీమతి శ్రీ "సీతక్క గారికి గోదావరి జలాలను కొత్తగూడ,గంగారం ప్రాంత ప్రజలకు సాగు, తాగునీరు అందించి కొత్తగూడ మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరుతూ గౌరవ తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, మంత్రివర్యులు సీతక్క గారికి విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడ గంగారం మండల ప్రజలకు ఎక్కువ శాతం వర్షాధారమైన పంటలే తప్ప మరే అవకాశం లేకుండా పోతుంది అందుకు గోదావరి జలాలను గొలుసుకట్టు చెరువుల ద్వారా తాగు,సాగునీరు అందిస్తే రెండు పంటలు వ్యవసాయం చేసుకునే అవకాశం ఉంటుందని తద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని వారు అన్నారు. అదేవిధంగా వేసవికాలంలో పంటలు, ఇండ్లు, అడవులు అగ్నికి ఆహుతి అవుతూ అనేక నష్టాలని ఇప్పటికే చవిచూసిన ఘటనలు ఉన్నాయి, ఆ క్రమంలో నర్సంపేట నుండి గాని మహబూబాబాద్ నుండి గాని ఫైర్ ఇంజన్ వచ్చేసరికి పాక్షికంగా ధ్వంసం అయినటువంటి పరిస్థితి ఉంది కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకొని గౌరవ మంత్రివర్యులు వెంటనే కొత్తగూడ మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ మరియు ఏజెన్సీ ప్రాంత విద్యార్థుల అభివృద్ధికై ప్రభుత్వ డిగ్రీ కళాశాలను వెంటనే ఏర్పాటు చేయాలని వారు అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు యాదగిరి యుగంధర్, దేవులపల్లి మంగన్న, మద్దెల వెంకటేష్, విజయ, పాల్గొన్నారు.

# సృజన టెక్ ఫెస్ట్ ఆధ్వర్యంలో పోటీలు



**బహుమతి సాధించినవరంగల్ పాలిటెక్నిక్ విద్యార్థులు**

**భీమదేవరపల్లి మార్చి 20 ప్రజా జ్యోతి :** రాష్ట్ర వ్యాప్తంగా పాలిటెక్నిక్ చదువుతున్న విద్యార్థులలోని సృజనాత్మకతను ఉపయోగించి సమాజానికి ఉపయోగ పడే నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే ఒక బృహత్తర కార్యక్రమము సృజన టెక్ ఫెస్ట్ ను తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ ప్రతి సంవత్సరం, కళాశాల, జిల్లా రాష్ట్ర స్థాయిలో వివిధ విభాగాలలో పోటీలను నిర్వహిస్తుంది. ఇట్టి పోటీలలో భాగంగా ఈ నెల 18వ తేదీన గవర్నమెంట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్, ఈస్ట్ మారెడుపల్లి, సికింద్రాబాద్ నందు నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో వరంగల్ పాలిటెక్నిక్ కంప్యూటర్ విద్యార్థులు పాల్గొని ప్రథమ బహుమతిని పొందారు. పాలిటెక్నిక్, వరంగల్ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ డిప్లొమా విద్యార్థులు, జిఐఓఈ సికింద్రాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి టెక్ ఫెస్ట్‌లో "స్మార్ట్ ప్రెగ్నెన్సీ హెల్త్ మానిటరింగ్ సిస్టం విత్ ఏఐ" అనే ఆధునిక ప్రాజెక్ట్‌తో పాల్గొని ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. ఈ ప్రాజెక్ట్ ఏఐ (కృత్రిమ మేధస్సు) ఆధారంగా గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని సమగ్రంగా పర్యవేక్షించేందుకు రూపొందించబడింది. ప్రత్యేక సెన్సార్ల సహాయంతో బ్లడ్ ప్రెజర్, బ్లడ్ షుగర్, హార్ట్ రేట్ వంటి ముఖ్యమైన ఆరోగ్య సూచికలను నిరంతరం ట్రాక్ చేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే అలర్ట్ పంపుతుంది. ఇది వైద్య నిపుణులకు త్వరిత స్పందన, ప్రాథమిక చికిత్స రిస్క్ మేనేజ్మెంట్‌లో సహాయపడుతుంది. ఈ ప్రాజెక్టు రూపకల్పనలో జి.విశాల్, ఏ. రేవంత్, టి. శ్రీచరణ్, బి. రఘు వీర్ ప్రసాద్, ఎమ్.డి. షాహ్బాజ్, జి. వర్షిత్ రాజు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల అద్భుత ప్రతిభను గుర్తిస్తూ, ప్రిన్సిపాల్ డా. బైరి ప్రభాకర్ విద్యార్థులు అభినందించారు. ఈ ప్రాజెక్ట్ మార్గదర్శకులుగా, గైడ్ అనంతోజు స్రవంతి, మెంటార్ శాంతరాజు, అలాగే కంప్యూటర్ ఇంజినీరింగ్ విభాగ ఇన్‌చార్జ్ ఎస్. రవీందర్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రభాకర్ మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, సృజనాత్మక ఆలోచనలు, బోధకుల మార్గదర్శకత్వం ఈ విజయాన్ని సాధించడంలో కీలక భూమిక పోషించాయని, భవిష్యత్తులో మరిన్ని విజయాలకు ఇది ప్రేరణగా నిలవాలన్న నమ్మకం వ్యక్తం చేశారు.

# ప్రపంచ నీటి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన సుజాత విద్యానికేతన్ విద్యార్థులు







**హసన్ పర్తి, మార్చి-20(ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండల కేంద్రంలోని సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల యందు ప్రపంచ నీటి దినోత్సవం(వరల్డ్ వాటర్ డే) హిమానీనదాల పరిరక్షణ ను పురస్కరించుకొని నీటి సంరక్షణపై అవగాహన కార్యక్రమమును పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాం కర్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సకల చరాచర జీవకోటికి ప్రాణాధారం నీరు, నీరు లేకపోతే జీవకోటి కి మనుగడలేదు.ప్రతి ప్రాణి జీవించడానికి పరిశుభ్రమైన నీరు అవసరం. ప్రతి వ్యక్తి ప్రతిరోజు ఐదు లీటర్ల నీరు త్రాగడానికి వ్యక్తిగత అవసరాలకు 50 లీటర్లు ఇంటి అవసరాలకు 200 లీటర్ల నీరు కావాలి. ప్రస్తుతము 25% మందికి పరిశుభ్రమైన నీరు లభించక ప్రతి సంవత్సరము 14 లక్షల మంది మరణించడం జరుగుతున్నది. 2050 సంవత్సరం వరకు 55 శాతం మందికి పరిశుభ్రమైన నీరు లభించని పరిస్థితి ఏర్పడుతుందని ఐక్యరాజ్యసమితి నివేదికలు తెలియజేస్తున్నాయి. నిత్యజీవితంలో ఇంతటి ప్రధానమైన నీటిని రాబోయే తరాలకు అందించాలంటే మనం ప్రతి నీటి బొట్టును పొదుపుగా వాడుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఎందుకంటే భూమిపై డెబ్భై శాతం నీరు ఉన్నప్పటికీ దానిలో 20 శాతం మాత్రమే మంచినీరు చెరువులు బావులు నదుల ద్వారా మనకు లభిస్తున్నది. పెరుగుతున్న జనాభా అవసరాలకు ఈ నీరు సరిపోవడం లేదు. అంతేకాకుండా మారుతున్న జీవనశైలి పెరుగుతున్న కాలుష్యము ఉష్ణోగ్రతలు వాతావరణంలో పెరిగి భూమి లోపల నీటిని పీల్చి వేస్తున్నాయి. తద్వారా భూగర్భ జలాలు అంతరించిపోతు న్నాయి. ఈ వాతావరణ కాలుష్యం వలన రాను రాను వర్షాలు కురియక నీటి ఎద్దడి తీవ్రమయ్యే పరిస్థితిలు ఏర్పడుతున్నాయి. కాబట్టి ప్రకృతి సిద్ధమైన నీటిని వృధా చేయకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉన్నది. మనకు పరిశుభ్రమైన నీరు దొరకడం లేదు మనము ఫిల్టర్ చేయబడిన క్యాన్లు బాటిల్ నీటిపై ఎక్కువగా ఆధారపడడం జరుగుతున్నది. మనందరం ఈ విషయమును తీవ్రంగా తీసుకుని నీటిని చుక్క చుక్క గా పొదుపు చేసి భావితరాలకు అందించవలసిన బాధ్యత ఉంది.

**నీటిని పొదుపు చేయు మార్గాలు :**

1) నల్లాల నుండి నీరు కారిపోకుండా తగు జాగ్రత్తలు ఎప్పటికప్పుడు తీసుకోవాలి ఇంట్లో అవసరాలకు నీటిని పొదుపుగా వాడుకోవాలి.

2) మనం కాళ్లు చేతులు కడిగిన నీళ్లను బట్టలు ఉతికిన నీళ్లను పెరటిలోని చెట్లకు మళ్ళించాలి.

3) వాన నీటిని సంరక్షించుటకు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలి.

4) మనము పళ్ళు తోముకున్నప్పుడు స్నానం చేసినప్పుడు షవర్లను వాడకుండా బకెట్లను ఉపయోగించాలి.


5) వాన నీటిని చెరువులలోకి కాలువలలోకి మళ్ళించాలి.


6) మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా పరిశుభ్రమైన నీరు మనకు లభిస్తుంది. ఈ రకంగా మనం నీటిని సంరక్షించుకోవాలి మన పాఠశాల గత 30 సంవత్సరములుగా పర్యావరణ మిత్ర యూనిట్ %శ్రీ.వ్ర్ప% ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము మార్చి 22ను ప్రపంచ జల సంరక్షణ దినంగా పాటించడం జరుగుతున్నది. ఆ విధంగా ఈరోజు ఈ కార్యక్రమం నిర్వహించుకుంటున్నాము. అనంతరము విద్యార్థుల ఉపాధ్యాయులచే త్రాగునీరు సాగునీరు జీవనానికి మారుపేరు జల సంరక్షణ ప్రకృతి రక్షణ నీటిని కాపాడుకుందాం ప్రతిజ్ఞ చేయించడం జరిగినది అనంతరము నీటి సంరక్షణకై అవగాహన కల్పించుటకు మరియు ప్రజలకు చైతన్యం కలిగించుటకు కరపత్రములు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు జూపాక నాగరాజు ఏ వెంకట్ ఈ ప్రవీణ్ అచ్యుత్ రెడ్డి పి వెంకటేశ్వర్లు వై అరుణ సిహెచ్ సంధ్య సిహెచ్ సుచిత్ర జి సంధ్య సరిత లావణ్య రాధాకుమారి భవాని సబిహ మౌనిక దేవిక ప్రవళిక మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రజాజ్యోతి కథనానికి కదిలిన ఇరిగేషన్ అధికారులు

◆ చెరువు ఎఫ్.టి.ఎల్ పరిధిలో నిర్మాణానికి నోటీసులు..

◆ బఫర్ జోన్లో 30 మీటర్ల వరకు ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదు ◆ వర్ధన్నపేట డివిజనల్ డీఈఈ ఎన్ రాజు







ప్రజాజ్యోతి

16 Mar 2025 - Page 7



**పర్వతగిరి,మార్చి 20 (ప్రజా జ్యోతి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని అన్నారం షరీఫ్ దర్గా చెరువు ఎఫ్.టి.ఎల్ భూమిగా పరిగణించే స్థలంలో ఇదే (అన్నారం షరీఫ్) గ్రామానికి చెందిన గొడుగు బిక్షపతి నిర్మాణమును చేపట్టి యుంటిరని నిర్ధారించిన పిమ్మట తెలియజేయు విషయములు ఏమనగా గతంలో మేము నీటి పారుదల శాఖ, వర్ధన్నపేట సబ్ డివిజన్ అధికారులము, పర్వతగిరి తహశీల్దార్ సమక్షంలో జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించి జిల్లా కలెక్టర్, వరంగర్ ఆదేశాల మేరకు సదరు 'భూమి ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్నదా,? లేదా? అను విషయ నిరాకరణకు వివరాలు అందుబాటులో లేని కారణముగా సర్వే చేపట్టవలసి యున్నదని, జిల్లా కలెక్టర్కి విన్నపము సమర్పించితిమని వర్ధన్నపేట డివిజనల్ డీఈఈ ఎన్.రాజు తెలిపారు. ఆ కార్యక్రమం పూర్తి కాకుండానే, ఎస్.టి.ఎల్ పరిధి నిర్ధారణ జరగక ముందే, గొడుగు బిక్షపతి తమదని భావిస్తున్న భూమిలో నిర్మాణం చేపట్టినారు. ఒక వేళ ఎఫ్.టి.ఎల్ పరిధిలో భూమి ఉన్ననూ బఫర్ జోన్ 30 మీటర్ల వరకు కూడ ఇరిగేషన్ ఆక్ట్ 1995 ప్రకారం ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని, గొడుగు భిక్షపతికి నోటీస్ ద్వారా వర్ధన్నపేట డివిజనల్ డీఈ ఈ ఎన్.రాజు, ఏఈఈ వై.ప్రశాంత్ తెలియజేసినట్లు తెలిపారు. ఈ నోటిసు చూపిన (అందిన) వెంటనే ఈ అక్రమ నిర్మాణణమును ఇకముందు కొనసాగించకూడదని, ఇప్పటివరకు నిర్మించిన దానిని తొలగించవలసిందిగా కోరారు. గ్రామ పంచా యతీ కార్యదర్శి వివరణ..: స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా అన్నారం షరీఫ్ దర్గా చెరువు ఎఫ్ టి ఎల్ పరిధిలో నిర్మించే నిర్మాణానికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని, ఆ నిర్మాణము చెరువు ఎఫ్.టి.ఎల్ పరిధిలో చేపడుతున్నారని తెలుసుకొని గొడుగు బిక్షపతికి నోటీసులు కూడా ఇచ్చామని, అలాగే మండల తాసిల్దార్ దృష్టికి కూడా తీసుకెళ్లామని, తాసిల్దార్ ద్వారా ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

**మంగపేట 20 మార్చి ప్రజాజ్యోతి:** మండలంలోని ఎక్కటి సరోజినీ శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పబ్లిక్ ప్రధాన పరీక్షలు గురువారం జరిగిన కామర్స్, కెమిస్ట్రీ పరీక్షతో ప్రశాం తంగా ముగిశాయి. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 93 మంది విద్యార్థులకు గాను 87 మంది పరీక్షలు హాజరయ్యారని అరుగురు గైరా జరైనట్లు కళాశాల పరీక్షల నిర్వహణ అధికారి యాస రేణుకాదేవి తెలిపారు.

## గాయపడిన యువజన కాంగ్రెస్ నాయకునికి ఆర్థిక సహాయం అందజేత



**హసన్ పర్తి, మార్చి-20 (ప్రజా జ్యోతి):** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై గాయపడ్డ యువజన కాంగ్రెస్ నాయకుడు అంబాల పూర్ణచందర్ కుటుంబానికి యువజన కాంగ్రెస్ నాయకుల ద్వారా ఆర్థిక సహాయం అందించిన అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ ఇటీవల పూర్ణచందర్ కుటుంబాన్ని పరామర్శించిన అర్బన్ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్. పూర్ణచందర్ కుటుంబానికి అండగా ఉంటామని కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున వచ్చే సంక్షేమ పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చి వెళ్లారు, ఇచ్చిన మాట ప్రకారం యువజన కాంగ్రెస్ నాయకులు జట్టి యుగేందర్, రుద్రారపు అనిల్, రేమిడి నితిన్, మంద రాజు తదితరుల ద్వారా ఐదు వేల రూపాయలు పూర్ణచందర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు వైద్య పరంగా పూర్ణ చందర్ కు కావలసిన సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

## హై స్కూల్ పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నుల పంపిణీ..

• ఆలయ ప్రధాన అర్చకులు సదా నిరంజన్ సిద్ధాంతి..



**ఎల్కతుర్తి మార్చి 20 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండలం వల్లభాపురం గ్రామంలో సైనికుడికి గన్ విద్యార్థికి పెన్ అనే నినాదంలో భాగంగా హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పెన్నులను శ్రీ పశుపతినాథ్ దేవాలయ అర్చకులు ధూపదీప నైవేద్య సంఘం హనుమకొండ జిల్లా కార్యదర్శి మరియు ఎల్కతుర్తి మండల అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి పంపిణీ చేశారు. అనంతరం సిద్ధాంతి మాట్లాడుతూ. హై స్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న ఎనిమిది మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని ఆశీర్వచనము చేసి తీర్థ ప్రసాదాలు అందించామని ఈ సందర్భంగా తెలియజేశారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం పక్షాన పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు అభినందనలు మీకు ఆశీర్వాదాలు మీరందరూ జీవితంలో ఏ పరీక్ష రాసిన ఏ ఉన్నత శిఖరాలకు వెళ్లిన పదవ తరగతి పరీక్షల మార్పులు మేమో అందరూ కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలి పిల్లలు చదువుకోవడానికి మంచి అవకాశం ఇచ్చి పిల్లల ఉజ్వల భవిష్యత్తుకి తోడ్పడాలని విద్యార్థులు విద్యార్థినీలు పరీక్షలు బాగా రాయాలని ఆ భగవంతున్ని సిద్ధాంతి కోరారు.ఈ కార్యక్రమంలో హై స్కూల్ టీచర్స్ కళ్యాణి, పద్మలత విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు


## పేదలకు సేవలు అందిస్తున్న వసంత చారిటబుల్ ట్రస్ట్

మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత



**భీమదేవరపల్లి మార్చ్ 20 ప్రజా జ్యోతి :** మండలం లోని కొప్పూర్ గ్రామంలో గంగిరెడ్డుల కాలనీకి చెందిన గంట రాజయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు మృతుడి కుటుంబం ఆర్థిక పరిస్థితి స్థానిక యువజన కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ వసంత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్ది వెంకటనారాయణ గౌడ్ 50 కిలోల బియ్యం మృతుడి కుటుంబానికి అందజేశారు, మృతుల కుటుంబాలకు తన వంతు సహాయం చేస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తున్నాడు, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడంలో పెద్ది వెంకట్ నారాయణ గౌడ్ ఎల్లవేళలా ముందు వరుసలో ఉంటారు,ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు జక్కుల అనిల్ యాదవ్ ,వల్లపు మహేందర్ ,చిట్కూరి అనిల్, తాళ్ల ప్రవీణ్ ,సీనియర్ నాయకులు గద్ద ఐలయ్య, కోహెడ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు .

## తాగునీటి సమస్యలు ఉంటే, తక్షణమే సమాచారం అందించండి



**భీమదేవరపల్లి మార్చి 20 ప్రజాజ్యోతి :** మండలం లోని గ్రామాలలోతాగునీటి సమస్యలు ఉంటే, తక్షణమే సమాచారం అందించాలని మంత్రి ఆదేశానుసారం ఎంపీడీవో కోరారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వీరేశం మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశానుసారం మండలంలోని గ్రామాలలో ఈ వేసవికాలంలో తాగునీటి సమస్యలు ఎదుర్కొంటున్నారా? నీటి కొరత, పైపులైన్ లీకేజీ, నీటి సరఫరా అంతరాయం లేదా ఇతర తాగునీటి సమస్యలు ఉంటే, తక్షణమే సమాచారం అందించండి అన్నారు. ఇందుకై ఉచిత టోల్‌ఫ్రీ నెంబర్: 1800-599-4007 సమాచారం అందించాలని తెలిపారు. సంబంధిత శాఖాధికారులు నమోదు చేసిన నీటి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తారు.

**మీరు అందించవలసిన సమాచారం:గ్రామం పేరు:** మీ గ్రామం పేరు స్పష్టంగా చెప్పండి. సమస్య వివరాలు: నీటి సమస్య స్వరూపం వివరించండి (పరీక్షల కోసం నీరు అవసరం, పైపులైన్ సమస్య, నీటి సరఫరా లేమి వంటివి).

## పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం..

• మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి



**పర్వతగిరి, మార్చి 20 (ప్రజాజ్యోతి) :** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి తెలిపారు. గురువారం రోజు పర్వతగిరి మండల విద్యా వనరుల కేంద్రంలో (ఎమ్మార్సి) కార్యాల యంలో చీఫ్ సూపరిండెంట్‌లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ మండలంలో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని పర్వతగిరి ఉన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులు, ఆదర్శ పాఠశాలలో 179 మంది విద్యార్థులు, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయాలయంలో 157 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. పర్వతగిరి ఉన్నత పాఠశాల సెంటర్ లో చీఫ్ సూపరిండెంట్ గా పాక రమేష్ బాబు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా పి. కుమారస్వామి, ఆదర్శ పాఠశాలలో చీఫ్ సూపర్డెంట్ గా ఎస్. హేమమాలిని, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా ఏ. కిషన్ రావు, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయాలయంలో చీప్ సూపరిండెంట్ గా డి రవికుమార్ డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా వి వెంకటనారాయణ విధులు నిర్వహించనున్నారని తెలిపారు. ఉన్నత పాఠశాలలో 13 మంది ఉపాధ్యాయులు, ఆదర్శ పాఠశాలలో 12 మంది, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 11 మంది ఉపాధ్యాయులు ఇన్విజిలేటర్లుగా విధులు నిర్వహించనున్నారని తెలిపారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత జౌళి శాఖ ఏడీగా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ

శ్రీనివాసును సన్మానిస్తున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం తదితరులు

యాదాద్రి భువనగిరి(ఆలేరు), మార్చి 20(ప్రజాజ్యోతి): ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన శ్రీనివాస్ నిరుపేద కుటుంబంలో జన్మించి, చేనేత %ూణూ, ఙూ%గా సేవలందిస్తూ, ఇప్పుడు యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత జౌళి శాఖ %ూణ%గా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆలేరు పట్టణానికి చెందిన పద్మశాలి సంఘం నాయకులు ఆయనను గౌరవప్రదంగా సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీనివాస్ కు ఈ పదవిని అప్పగించడంపై యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత కళాకారులు, కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పద్మశ్రీ చింతకింది మల్లేశం, ఆలేరు పట్టణ కార్మిక సంఘం అధ్యక్షులు గట్టు రాజు, ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీధర్, ఎలగందుల సిద్ధులు,



చేనేత కళాకారులు హాజరై, శ్రీనివాస్ గారిని చేనేత శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, చేనేత కళాకారుల అభివృద్ధి కోసం, రాష్ట్ర ప్రభుత్వం మరియు చేనేత జౌళి శాఖ మంత్రి, కమిషనర్ గారి మార్గదర్శకంలో మరిన్ని పథకాలను అమలు చేయడానికి కృషి చేస్తానని అన్నారు. చేనేత వ్యవస్థను మరింత అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు శ్రమించి, కళాకారులను ఆదుకునేందుకు ప్రతిష్టాత్మకంగా ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత కళాకారులు, కార్మిక సంఘ నాయకులు, పద్మశాలి ప్రముఖులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు కొలనుపాకలో ప్రభుత్వ భూమి కేటాయించాలి

- సిపిఐ నాయకుల డిమాండ్
- ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

ఆలేరు, మార్చి 20(ప్రజాజ్యోతి):
ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సర్వే నెంబర్ 8లో ఉన్న రెండు ఎకరాల ఖాళీ ప్రభుత్వ భూమిని అర్హులైన పేదలకు కేటాయించాలని సిపిఐ పార్టీ నాయకులు



డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా, భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య ను కలిసి ఈ విషయంపై వినతిపత్రం అందజేశారు. గత రెండు నెలలుగా సిపిఐ కొలనుపాక శాఖ, ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో పేదల కోసం నిరంతర పోరాటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ భూమిని అర్హులైన పేదలకు కేటాయించాలనే డిమాండ్‌తో కలెక్టర్, ఎమ్మార్వోలకు కూడా వినతిపత్రం సమర్పించాం. ఎమ్మెల్యే గారు పేదలను ఆదుకుంటానని హామీ ఇచ్చారు అని చెక్క వెంకటేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోతు ప్రవీణ్, మోతే భవాని, సంపత్, ఉదయ, నవీన్, ఉపేందర్, లక్ష్మి, సుశీల, సప్న, యాదమ్మ, నరసింహులు, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లు ఎస్సీ వర్గీకరణ ఆమోదం పట్ల హర్షం వ్యక్తం

కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం

కోదాడ టౌన్, మార్చి 20 ( ప్రజా జ్యోతి):
కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు, ఎస్సీ వర్గీకరణ





చేస్తూ అసెంబ్లీలో ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కోదాడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. గురువారం కోదాడ పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీలకు బీసీ నాయకులు, దళిత సంఘ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని తెలిపారు. గత 30 ఏళ్లుగా వర్గీకరణ కోసం పోరాడుతున్న మాదిగల కలను నెరవేర్చమన్నారు. బీసీలకు గతంలో ఎన్నడూ లేని విధంగా 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, ఎర్నెని బాబు, పిసిసి ప్రచార కమిటీ స్టేట్ కోఆర్డినేటర్ కేఎల్ఎన్ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, వైస్ చైర్మన్ బషీర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, చింతలపాటి శ్రీనివాసరావు, పాలూరి సత్యనారాయణ, ఆవు దొడ్డి ధన మూర్తి, చింతా బాబు, ఈదుల కృష్ణయ్య, పంది తిరపయ్య మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపులు లేని రాష్ట్ర బడ్జెట్

అంబేద్కర్ అభయ హస్తాన్ని అటకెక్కించిన రాష్ట్ర ప్రభుత్వం

కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 20(ప్రజాజ్యోతి): ఎస్సీ ఎస్టీల సంక్షేమం కోసం చేవెళ్లలో చేసిన



డిక్లరేషన్ కు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్లో కేటాయింపులు సక్రమంగా లేవని రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఆభయాస్తాన్ని అటకెక్కించిందని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు. ఎంబీఎన్ భవన్లో జరిగిన కెవిపిఎస్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్ర శాసనసభలో ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 3, 04,965 కోట్ల రూపాయలలో దళితుల సంక్షేమం కోసం కేటాయించిన బడ్జెట్ను కాగితాల్లో పెంచుతూ ఖర్చుల్లో తగ్గిస్తున్నారని అన్నారు. అంబేద్కర్ అభయహస్తానికి ఏటా 750 కోట్ల రూపాయల కేటాయిస్తామన్న వాగ్దానాన్ని ప్రభుత్వం నిలబెట్టుకోలేకపోయిందని అన్నారు. బడ్జెట్ ను సవరించి దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించి వారి ప్రత్యక్ష ప్రయోజనాల కోసం ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుమారు 18 శాతం ఉన్న దళితులకు ప్రతి ఏటా బడ్జెట్లో అంకెలు పెంచుతూ ఖర్చులు మాత్రం తుంచుతున్నారని 2024–25 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన బడ్జెట్ లో నూటికి 30% కూడా ఖర్చు చేయలేదన్నారు. 2023- 24 బడ్జెట్లో 13,617 కోట్ల రూపాయలు ఖర్చు చేయలేదని ఆర్థిక మంత్రి శాసనసభలో ప్రకటించడం విడ్డురంగా ఉ ఒదన్నారు. కాగితాల్లో అంకెలుపెద్ద మొత్తాలలో పెంచుతున్నారని అవి ఖర్చు చేయని నిధులను సబ్ ప్లాన్ చట్టం ప్రకారంగా వచ్చే ఏడాది బడ్జెట్లో ఖర్చు చేయాలని చట్టం నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని అన్నారు. దళితుల యొక్క ఆవాసాలు విద్య,వైద్యం,రహదారులు త్రాగునీరు వంటి మౌలిక ప్రత్యక్ష ప్రయోజనాలపై దృష్టి సారించలేదని చెప్పారు. రాష్ట్రంలో 64 లక్షల జనాభా కలిగిన దళితులకు కనీస ప్రాథమిక అవసరాలు తీర్చే విధంగా బడ్జెట్ ను సవరించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ఏ బి సి గ్రూపులుగా విడగొట్టిన ప్రభుత్వం, పెరిగిన దళిత జనాభా దామాషా ప్రకారంగా రిజర్వేషన్లు పెంచలేదన్నారు. గత ఏడాది క్రిందట చేవెళ్ల డిక్లరేషన్ ప్రకటించిన ప్రభుత్వం ఏటా 750 కోట్ల రూపాయలు కేటాయిస్తామని 12 లక్షల రూపాయలు అంబేద్కర్ అభయహస్తం కింద కేటాయిస్తామన్న మాటకు ఈ బడ్జెట్ లో నయా పైస కేటాయించలేదన్నారు. ప్రభుత్వం ఏర్పడి 14 మాసాలు గడిచినప్పటికీ దళిత అభివృద్ధి శాఖకు ఎందుకు మంత్రిని నియమించలేదో చెప్పాలన్నారు. రాష్ట్రంలో దళితులు అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీల బకాయి పెండింగ్లో ఉండటం సరికాదన్నారు. హాస్టల్ లో అద్దె భవనాల చెల్లింపులో జాప్యంజరుగుతుందన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం బాధితులకు నష్ట పరిహారం,కులాంతర వివాహాలు చేసుకున్న దంపతులకు ప్రోత్సాహకాలు ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్నాయన్నారు. రాష్ట్ర బడ్జెట్లు సవరించి కేటాయింపులు సక్రమంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు టేకుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి, సంక్షేమమే ఎమ్మెల్యే మందుల సామేల్ లక్ష్యం

గ్రామాల అభివృద్ధికి దండిగా నిధుల విడుదల

ప్రజాపాలనలో మెరుగుపడుతున్న గ్రామాలు, రోడ్లు

ఏడాది కాలంలో అనేక అభివృద్ధి పనులు.. నిత్యం ప్రజా క్షేత్రంలోనే ఎమ్మెల్యే..

తుంగతుర్తి, మార్చి 20, (ప్రజాజ్యోతి):
గ్రామాల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే మందుల సామెల్ ముందుకు సాగుతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కలకోట్ల




మల్లేష్ అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ సహకారంతో విడుదలైన కోట్ల రూపాయలతో గ్రామ గ్రామాన సిసి రోడ్డు పనులను చేపట్టారు. అందులో భాగంగానే మండల పరిధిలోని సంగెం గ్రామంలో ఎమ్మెల్యే సహకారంతో రూ.15 లక్షలు విడుదల కాగా స్థానిక నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సామెల్ ఎమ్మెల్యేగా గెలిచిన అతికొద్ది కాలంలోనే నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం తో పాటు ఎమ్మెల్యే సామెల్ పనిచేస్తున్నారని అన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను శ్రద్ధగా వింటూ.. ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్నారన్నారు. అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ గడిచిన ఏడాది కాల వ్యవధిలోనే అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టూతు మండలంలోని ప్రతి గ్రామానికి దండిగా లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారని తెలిపారు. ప్రజల మనిషిగా ఎమ్మెల్యేను పలువురు కీర్తిస్తున్నారన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు రుణమాఫీతో పాటు, మహిళల కు ఉచిత బస్సు ప్రయాణాన్ని, గ్రామాల్లో సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో గ్రామంలో అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లను అందజేయున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు మారగాని వెంకటయ్య, సింగిల్ విండో డైరెక్టర్ కాకులారపు బిక్షం రెడ్డి, సీనియర్ నాయకులు కలకొట్ల మల్లేష్, నాగయ్య, మల్లయ్య, ప్రవీణ్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి

గరిడేపల్లి,మార్చి 20(ప్రజా జ్యోతి):
గ్రామాల అభివృద్ధి,సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో ఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో ఇరవై లక్షల రూపాయల సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మండలం అన్ని రంగాలలో ముందుంటుందని, పదవులు



లేకున్నా ప్రజా శ్రేయస్సు ధ్యేయంగా సంక్షేమమే లక్ష్యంగా ప్రజా పాలనలో మండల అభివృద్ధికి కృషి జరుగుతుందన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో అభివృద్ధిలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉ ఒదన్నారు. ప్రతి గ్రామంలో బీటీ,సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ క్లియర్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు రామంజిగౌడ్,రాయినిగూడెం పిఎసిఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ,మాజీ ఎంపీటీసీలు షేక్ మున్నిషా చాంద్ మియా,బాల్తూరి సందీప్,పాకాల పరమేష్, నాయకులు కీత సోమయ్య, షేక్ మీరా,పెండెం ముత్యాల గౌడ్,నర్సింగ్ వెంకటేశ్వర్లు, సాగి నరసింహారావు,భానోత్ వెంకటేశ్వర్లు,బొల్లపల్లి సైదులు, సాంబయ్య,వెంకన్న, బండారు అంజయ్య,సైదులు,టి. కృష్ణమూర్తి,బొమ్మకంటి వెంకయ్య,గుండు సైదులు, వరికుప్పల శ్రీను,నర్సింగ్ వెంకన్న,నాగుల్ మీరా, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లాలో ఆనంద్ ఆర్ట్ ప్రదర్శన

కళలలను కండ్లకు కట్టినట్టుగా చూపించేదే ఆర్ట్

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 20(ప్రజాజ్యోతి):
తెలియని విషయాలను మన కండ్లకు కనిపించేటట్టుగా ప్రత్యక్షంగా చూపించిదే ఆర్ట్ అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,ఉండ్రుగొండ గిరిదుర్గం డెవలప్మెంట్ చైర్మన్ ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి



అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రం పాత మున్సిపల్ ఆఫీసు రోడ్ రాజు ఫ్లెక్స్ పక్కన ఆనంద్ ఆర్ట్ ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ఆర్టిస్టులను అంతర్జాతీయ స్థాయిలో తీసుకుపోవడానికి ప్రముఖ ఆర్టిస్ట్ శిరంశెట్టి ఆనంద్ శ్రమ ఎంతో అభిమానించదగ్గ విషయమని అన్నారు. ఒకప్పుడు బుద్ధుడు ఏ విధంగా బతికాడు,ఏ విధంగా ప్రజలకు బోధనలు అందించాడు,ప్రజలు ఏ విధంగా జీవించారు,అనే విషయాలను కండ్లకు కట్టినట్టుగా ఆర్ట్ ద్వారా చూపించడం ప్రశంసనీయమన్నారు. బుద్ధుని విలువలను తెలపడానికి ప్రోగ్రాం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషమని,64 కళల్లో ఇది తొమ్మిదో కళ



అని అన్నారు. అప్పుడు కళలను రాజులు కాపాడే వారిని కానీ ఇప్పుడు రాజులు లేరు రాజ్యాలు లేవు అని ఈ కళలను కాపాడే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ దేగల జనార్ధన్,గోల్డ్ మెడలిస్ట్ సీనియర్ జర్నలిస్ట్ బంటుకృష్ణ,ప్రముఖ కవి మహమ్మద్ అమిద్ ఖాన్,బాల భవన్ సూపర్డెంట్ బండి రాధాకృష్ణ రెడ్డి,మాజీ కౌన్సిలర్ జ్యోతి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో కోదాడ శ్రీ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

మ్యాథ్స్ సైన్స్, ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లో శ్రీ స్కూల్ కు రాష్ట్రస్థాయి ర్యాంకులు

కోదాడ టౌన్, మార్చ్ 20 ( ప్రజా జ్యోతి):
శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరిగిన మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లో కోదాడ పట్టణానికి చెందిన శ్రీ స్కూల్ పాఠశాల విద్యార్థులు 20 మంది అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు డి నైనిక, నాలుగవ ర్యాంకు ఎండి అబ్దుల్ రెహమాన్, సిహెచ్ లిఖిల్ ప్రీతివ్ లు సాధించారు. జిల్లా స్థాయిలో జిల్లా మొదటి ర్యాంకు సాయి




సూరజ్,రెండవ ర్యాంకు ఏ పూజ శ్రీ, మూడవ ర్యాంకు పి ఆశ్వాద్, ఎండి రిదా మెహన్ లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన సందర్భంగా విద్యార్థులు రవీంద్ర భారతి లో అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఆదాయపు పన్ను కమిషనర్ జీవన్ లాల్ లావిడియా చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. కాగా గురువారం పాఠశాల ఆవరణలో విద్యార్థులకు అవార్డులు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రిన్సిపాల్ టి. నరేష్, కరస్పాండెంట్. వేదాంతరావు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# గ్రామీణ ఉపాధి హామీ పనులలో సౌకర్యాలు మెరుగుపర్చాలి


వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న జూకంటి పౌలు

ఆలేరు, మార్చి 20(ప్రజాజ్యోతి):
ఆలేరు మండలం గుల్లగూడెం గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పనులు చేస్తున్న కార్మికులను గురువారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ పరామర్శించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ, ప్రభుత్వం తక్షణమే ఉపాధి హామీ పనుల షరతులను సవరించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనుల నిధులను తగ్గించడం వల్ల కార్మికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రస్తుతం ఒక వ్యక్తికి కేవలం 100 రోజులు మాత్రమే పని కల్పిస్తున్నారని, కుటుంబానికి కనీసం 25 రోజుల పని ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. పని ప్రదేశాల్లో తాగునీరు, ప్రథమ చికిత్స సామగ్రి అందుబాటులో లేకపోవడంతో కార్మికులు సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆయన వివరించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, పని సమయాన్ని ముందుగా మారుస్తూ ఉదయమే పని జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్, పీడీ నాగిరెడ్డి గారిని కోరారు. గతంలో రాజపేట, చౌటుప్పల్ ప్రాంతాల్లో వడదెబ్బతో ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోయిన ఘటనలను గుర్తు చేస్తూ, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని, సంవత్సరం మొత్తం 200 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మిట్ట శంకరయ్య, కోల సద్వంతం, మిట్ట నరసయ్య, బిక్షపతి, వీరసరుపు భాగ్య, వీరసరపు జయం, తీరగాని పుష్పమ్మ, వార్డు మెంబర్ రాజు, జయమ్మ, ఎలగందుల చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.



## రాజంపేటలో భూగర్భజలాలు క్షీణత రైతుల ఆవేదన



**రాజంపేట మార్చి 20 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలంలో భూగర్భజలాలు అడుగంటి పోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బోరు మోటార్లలో నీరు రాకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి. పొలం నిండా పండించిన పంట చేతికొచ్చే సమయంలో ఒక్కసారిగా నీటి లభ్యత తగ్గిపోవడంతో, నష్టాన్ని ఎలా ఎదుర్కోవాలో తెలియక రైతులు కలత చెంది ఉన్నారు. వరి, మొక్కజొన్నతో సహా పలు పంటలు నీటి కొరతతో ఎండిపోతుండగా, కొన్నిచోట్ల అవి పశువులకు మేతగా మారాయి. ఎండలు పెరిగితే భూగర్భజలాలు తగ్గిపోతున్నాయిలి ఈ ఏడాది మార్చిలోనే ఏప్రిల్-మే నెలల్లో అనుభవించే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో భూగర్భజలాలు తీవ్రంగా తగ్గిపోయాయి. గతేడాది ఏప్రిల్-మేలో నమోదైన నీటి మట్టాలు ఈసారి మార్చిలోనే తీవ్రత కనబర్చడంతో, రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొక్కజొన్న పంటను అధికంగా సాగు చేసినప్పటికీ, నీటి లభ్యత లేక పంట చేతికొచ్చే సమయంలో నష్టపోతున్నారు. వడగండ్ల వాన %-% నష్టపరిహారం లభించదా?లి గత మూడు సంవత్సరాలుగా వడగండ్ల వాన వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పినా, ఇంకా చాలా మందికి అందలేదు. ప్రతి శివరాత్రి సమయంలో సాధారణంగా వర్షాలు కురుస్తాయన్న అంచనాలు ఉంటాయి. అయితే, ఈసారి వర్షాలు లేకపోవడంతో భూగర్భజలాలు మరింతగా తగ్గిపోయాయి. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో వరి, మొక్కజొన్న పూర్తిగా ఎండిపోవడంతో రైతులు దేవుని దయ కోసం ఎదురు చూస్తున్నారు. లిరైతుల వేదనలి రైతు గుండేలి సాయి ప్రకాష్, మాట్లాడుతూ, “భూగర్భజలాలు అడుగంటి పోవడంతో మా బోరుమోటారు నీరు ఇవ్వడం మానేసింది. మూడు ఎకరాల్లో వేసిన వరి పూర్తిగా ఎండిపోయింది. దీనిని పశువుల మేతగా వదిలేయడం తప్ప ఏమి చేయలేకపోతున్నాం. అధికారులు మాకు సర్వే చేసి, ప్రభుత్వం ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం,” అని వేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని రైతాంగం కోరుతోంది.

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



**మాచారెడ్డి ప్రజాజ్యోతి మార్చి 20.** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో 30 సంవత్సరాల ఎస్సీ వర్గీకరణ సుదీర్ఘ పోరాటం తర్వాత సుప్రీంకోర్టు తీర్పు కు లోబడి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచి అసెంబ్లీలో అన్ని పార్టీల మద్దతుతో ఎస్సీ ఏకగ్రీవ వర్గీకరణ అమలుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచి వర్గీకరణ సాధనకు కృషి చేసినటువంటి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి మాచారెడ్డి మండలంలోని గజ్య నాయక్ తండా ఎక్స్ రోడ్ లోని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బట్ట రమేష్ ఆధ్వర్యంలో మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చుక్కాపురం నాగరాజు, సీనియర్ నాయకులు బట్ట ఎల్లయ్య,రత్నగిరిపల్లి సోమర్పేట్ కొత్తపల్లి గన్ పూర్ వివిధ గ్రామాల అధ్యక్షులు నాగరాజు, రమేష్, దాసు, నర్సింలు, మరియు మహిళ నాయకులు లక్ష్మి, మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు దేవయ్య, లక్ష్మీనర్స్, బాబు, తదితరులు పాల్గొన్నారు,

## తుజాల్పూర్‌లో చలివేంద్రాన్ని ప్రారంభించిన అంబేద్కర్ సంఘం



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (బిబిపేట) మార్చి 20.** అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో బిబిపేట మండలంలోని తుజాల్పూర్ గ్రామంలో చలివేంద్రనీ ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ వేసవికాలం దృష్టిలో పెట్టుకుని ప్రయాణికుల సౌకర్యార్థం వారి దాహాన్ని తీర్చడానికి గురువారం తుజాల్ పూర్ బస్టాండ్ లో చలివేంద్రం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు నాగరాజ్, రమేష్ గౌడ్, నరేష్, తాజా మాజీ ఉపసర్పంచ్ తిరుపతి గౌడ్, గ్రామ పెద్దలు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలకు ఈ వేసవిలో త్రాగునీటి సమస్యలు

## తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 20.** గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కామారెడ్డి శాసన సభ్యులతో కలిసి కామారెడ్డి శాసన సభ నియోజక వర్గంలో త్రాగునీటి సమస్యలు, ప్రత్యామ్నాయ ఏర్పాట్ల పై పంచాయతీ కార్యదర్శులు, ఎంపీఓ, ఎంపీడీఓ, డివిజనల్ పంచాయతీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నియోజక వర్గంలో 48 గ్రామాలలో 53.36 లక్షల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. అట్టి నిధులతో ఆయా గ్రామాలలో పనులు చేపట్టి యుద్ధప్రాతిపదికన పనులు పూర్తిచేసి త్రాగునీటి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. మున్సిపల్ పరిధిలో ఇప్పటికే 5 కొత్త ట్యాంకర్లు కొనుగోలు చేస్తున్నామని, పాతవి 3 ట్యాంకర్ల తో నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైన పక్షంలో మరో 4 ట్యాంకర్లు కొనుగోళ్లు చేపడతామని తెలిపారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు వస్తే గ్రామ పంచాయతీ నిధుల నుండి పనులు చేపట్టాలని, అవసరమైతే ఇతర నిధులు సమకూరుస్తామని తెలిపారు. ఇకముందు త్రాగునీటి ఇబ్బందులు ఏర్పడినవి అవసరమైన పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని మిషన్ భగీరథ ఈఈ, జిల్లా పంచాయతీ అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ నుండి కామారెడ్డి వరకు డి. ఐ. కొత్త పైప్ లైన్ పనులను వేగవంతం చేయాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఎంపీడీఓ లు, మండల పరిషత్ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి నీటి సమస్యలు రాకుండా చూడాలని తెలిపారు. గ్రామాల్లో ఉపాధి హామీ పథకం క్రింద మంజూరు చేసిన సి.సి. రోడ్ల పనులు మార్చి నెల లోగా పూర్తిచేయాలని అన్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి మహిల మృతి

**బీర్కూర్ (ప్రజా జ్యోతి)20** కామారెడ్డి జిల్లా బిర్కూర్ రిపోర్టర్ బీర్కూర్ మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం పొలానికి బయలుదేరిన మహిళ గంగమని (32), పొలానికి సమీపంలో ఉన్న హకొషు చెరువు వద్ద బహిర్భూమికి వెళ్ళగా ప్రమాదవశాత్తు కాలు జారీ చెరువులో పడి చనిపోవడం జరిగింది. గురువారం గజఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతురాలకు ఇద్దరు సంతానం కలరు. మృతురాలి భర్త లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలె బుద్ధి చెపుతారు



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 20.** రాష్ట్ర శాసనసభలో రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఆర్భాటంగా బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగింది. మూడు లక్షల నాలుగు వేల 965 వేల కోట్ల రూపాయలతో బడ్జెట్ ప్రవేశపెట్టిన తీరు పేద వర్గాలకు కేటాయించిన నిధులు మాటలు బారెడు చేతలు జారుడు మాదిరిగా ఉన్నాయి అని ఈ బడ్జెట్ అంకెల గారడిగా బడ్జెట్ గా మాత్రమే ఉందని అని పద్దారు ప్రజలు పాలక కాంగ్రెస్ పార్టీని చిత్తగా ఓడిస్తారు అని అందుకు తగిన మూల్యం చెల్లించడానికి కాంగ్రెస్ పాలకులు సిద్ధంగా ఉండాలని ఎం సి పి ఐ యు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు జబ్బార్ హెచ్చరించారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఉదాహరణకు జనాభాల 50% ఉన్న మహిళ శిశు సంక్షేమానికి కేవలం రూపాయాలు 2,862 కోట్లు ఈమధ్య రాష్ట్ర ప్రభుత్వం చేసిన జన కులగణలో నూటికి 56% శాతంగా ఉన్న బీసీల అభివృద్ధి సంక్షేమానికి రూపాయలు11.405 కోట్లు నిధులు ఎలా సరిపోతాయని అన్ని అసెంబ్లీలో 12 శాతం బీసీ రిజర్వేషన్ కు ఎన్ని నిధులు ఇది ఏమాత్రం ప్రజాపాలన కాదు అని స్పష్టం అవుతుంది. అన్నారు షెడ్యూల్ కులాల షెడ్యూల్ తెగలకు కలిపి చూస్తే రూపాయలు 57.401 కోట్లు కేటాయించి తప్ప మరిమీ కాదు రాష్ట్ర బడ్జెట్లో విభజన రంగానికి నిధులు కేటాయింపు లేదని ఇప్పుడు పారిశ్రామికరం కి రూపాయలు 3 .527. కోట్లు ఇచ్చారు. అని వీటితో పరిశ్రమలు స్థాపన ఎలా ఉద్యోగం కల్పన ఎలా సాధ్యం అని క్రీడారంగం నాకు కేవలం రూపాయలు 465 కోట్లు కేటాయిస్తే నైపుణ్యం పెరుగుతుందని ఉత్సాహం ఎలా సాధ్యం అని అన్నారు ఆరోగ్యశ్రీ బకాయిలే నేడు కేటాయించిన బడ్జెట్ 12.393 కోట్లు అయితే మరి రానున్న సంవత్సరం వైద్యరంగం ఎలా ముందుకు సాగుతుందని విమర్శించారు. విద్య రంగానికి 20 శాతం బడ్జెట్ కేటాయించకుండా కేవలం రూపాయలు 23,108 కేటాయించడం వలన ఫీజు రీఎంబర్స్మెంట్ కు సరిపోవు అన్నారు అలాగే ఇంటిగ్రేటెడ్ గ్రామీణ ప్రాంతాల విద్యాసంస్థలకు నిధులు ఎట్లా సరిపోతాయని అన్నారు దీని వల్ల పేదవారికి విద్య అందని ద్రాక్షగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలకు ఏ బడ్జెట్లో కేవలం నాయా పైసా కూడా కేటాయించకపోవడం సరైనది కాదన్నారు నేల అమలు చేస్తారని ప్రశ్నించారు. మహిళా యువజన విద్య ఇచ్చినారు గ్యారెంటీలు అమలు కోసం ఈ బడ్జెట్ ను సవరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఎం సి పి ఐ యు పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## కానిస్టేబుల్ మృతి పట్ల ఆవేదన వ్యక్తం చేసిన ఎస్పీ

– పోలీసు వ్యవస్థ వద్ల రవి కుటుంబానికి అండగా ఉంటుందీ

– రవికుమార్‌కు పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తాం

– జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర







**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 20.** గాంధారిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ వద్ల రవి మృతి పట్ల జిల్లా ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో వున్న గాంధారి పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ వద్ల రవి కుమార్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరం అని, కానిస్టేబుల్ వద్ల రవి కుమార్ ను కోల్పోవడం డిపార్ట్మెంట్ కు తీరని లోటన్నారు. విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదంలో మరణించిన కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురి లో ఉన్న కానిస్టేబుల్ వద్ల రవి కుమార్ మృతదేహాన్ని గురువారం సందర్శించి తీవ్ర దిగ్భ్రాంతి సంతాపం వ్యక్తం చేశారు. కానిస్టేబుల్ రవికుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఎల్లప్పుడూ పోలీసు వ్యవస్థ మీ కుటుంబానికి అండగా ఉంటదని తెలియజేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కానిస్టేబుల్ రవికుమార్ కు పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

## మరదలపై దాడి చేసిన కానిస్టేబుల్ సస్పెండ్..




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 20.** తన సొంత తమ్ముడు భార్యపై దాడికి పాల్పడిన కానిస్టేబుల్ పై జిల్లాఎస్పీ రాజీవ్ గురువారం సస్పెండ్ చేశారు. భిక్కనూర్ పోలీస్ స్టేషన్లో ఏఆర్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న సంతోష్ గౌడ్ పై ఆయన మరదలు భిక్కనూరు పోలీసులకు ఫిర్యాదు చేసింది. గత పది రోజుల క్రితం సంతోష్ గౌడ్ తమ్ముని భార్యపై కర్రతో దాడి చేసి తీవ్ర గాయాలకు పాల్పడినట్లు ఫిర్యాదు మేరకే కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. విషయం తెలుసుకున్న కానిస్టేబుల్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఫోన్ సిగ్నల్ అందుబాటులో లేకపోవడంతో , పాటు ఎలాంటి సమాచారం తెలుపకుండా పరారీలో ఉండడంతో సంతోష్ గౌడ్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు వచ్చినట్లు బిక్కనూరు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. అందరికీ రక్షణ ఇచ్చే రక్షకభటుడు ఇలాంటి ఘటనకు పాల్పడడంతో ఈ ఘటనపై జిల్లా ఎస్పీ సీరియస్ అయినట్లు సమాచారం.

# బీసీలకు తీవ్ర అన్యాయం




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 20.** రాష్ట్ర వార్షిక బడ్జెట్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందనీ 56 శాతం ఉన్న బీసీలకు కేవలం 3.74 శాతం రూ.11,405 కోట్లు మాత్రమే కేటాయించడం దారుణం అని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం ప్రతీ సంవత్సరం బీసీలకు 20 వేల కోట్ల బడ్జెట్ ను కేటాయిస్తామని చెప్పి,ఇప్పుడు మాట మార్చడం సరికాదన్నారు. ఇప్పటికే బీసీ విద్యార్థుల ఫీజు బకాయిలు 6000 కోట్లు పెండింగులో ఉన్నాయనీ, బీసీ గురుకులాలకు, సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు లేవు,వసతులు అసౌకర్యం గా ఉన్నాయి. ఉమ్మడి నిజామబాద్ లోని తెలంగాణ యూనివర్సిటీ కి 100 కోట్లు కేటాయించాల్సింది పోయి కేవలం 35 కోట్లు మాత్రమే కేటాయించి యూనివర్సిటీ అభివృద్ధిని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బీసీలకు బడ్జెట్ ను 40 వేల కోట్లకు పెంచాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

### అనుమతులు లేకున్నా అక్రమ నిర్మాణాలు పట్టించుకోని ఎమ్మార్వో





**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 20.** కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండల్లోని తాడ్కోల్ గ్రామం లోని ఎర్రమను కూర్చో లో ఇష్టా రాజ్యాంగ అక్రమ నిర్మాణాలు గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా ఎమ్మార్వో పట్టా లేకుండా గిఫ్ట రూపంలో అడ్డగోలు అక్రమ నిర్మాణాలు చోద్యం చూస్తున్న ఎమ్మార్వో గ్రామపంచాయతీ నిర్లక్ష్యమే కారణమంటున్న ప్రజలు అడ్డు అదుపు లేకుండా నిర్మాణాలు పూర్తి దశకు నిద్రపోతున్న అధికారులు.

### అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనాలను పట్టుకున్న పోలీసులు



**మాచారెడ్డి ప్రజాజ్యోతి మార్చి 20.** మాచారెడ్డి మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనాలను పట్టుకున్నట్లు మాచారెడ్డి ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. గురువారం ఉదయం ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న పాల్వంచ వద్ద ఒక లారీని, ఒక ట్రాక్టర్ ను వాడి గ్రామం వద్ద, ఇంకొక ట్రాక్టర్ ను, బండరామేశ్వర్ పల్లి వాగు వద్ద పట్టుకొని మాచారెడ్డి పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మాచారెడ్డి ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టరీత్యా చర్యను తీసుకొన బడతాయని, ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే 100 కి కాల్ చేయాలని మాచారెడ్డి, పల్వాంచ మండల ప్రజలకు తెలియజేశారు.

# వ్యక్తి అదృశ్యం



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (బిబిపేట) మార్చి 20.** బీబీపేట మండలంలోని జనగామ గ్రామానికి చెందిన జనగామ సాయిలు అనే వ్యక్తి కనిపించడం లేదని ఆయన భార్య మంజుల ఈనెల 5న బిబిపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై ప్రభాకర్ తెలిపారు. జనగామ గ్రామానికి చెందిన జనగామ సాయిలు అనే వ్యక్తి మేస్త్రి పనిచేసేవాడని, ఈ నెల మూడున సుమారు మధ్యాహ్నం ఒంటిగంటకు ఇతరులతో ఫోన్ మాట్లాడుతున్నాడని, అతని భార్య మంజులకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఇంట్లో నిందిస్తుందని సుమారు రెండు గంటల ప్రాంతంలో తన తన ఇంటి దర్వాజాలు పెట్టి ఎటు వెళ్లిపోయినాడు అని, అనంతరం తాము వెతకగా అదే గ్రామానికి చెందిన దండగలరాములకు కామారెడ్డిలో కనిపించాడని తెలిపినట్లు ఆమె తెలిపారని, అనంతరం వారి బంధువుల ఇండ్లలో, గ్రామాలలో ఆచూకీ కోసం చూడగా ఎక్కడ ఆచూకీ లభించలేదని దాంతో ఈనెల 5న బీబీపేట పోలీస్ స్టేషన్లో ఆయన భార్య మంజుల ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నానీ, ప్రతి పోలీస్ స్టేషన్కు అతని ఫోటోను పంపించినట్లు ఎస్సై తెలిపారు.

## పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### – ఎంఈఓ మాధవరెడ్డి

జగదేవపూర్:మార్చి20(ప్రజాజ్యోతి)
నేటి నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జగదేవపూర్ ఎంఈఓ మాధవరెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేటి నుండి ప్రారంభమయ్య పదవ తరగతి పరీక్షలకు మండలంలోని అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. మండలంలోని మొత్తం ప్రభుత్వ, ప్రైవేటు కలిపి 14 పాఠశాలలు ఉన్నట్లు తెలిపారు. ఈ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు 482 మంది ఉన్నట్లు చెప్పారు. పదో తరగతి పరీక్షలకు బాలికలు 245, బాలురలు 237 మంది హాజరుకానున్నట్లు తెలిపారు. జగదేవపూర్ లోని బాలికల పాఠశాలలో 114, బాలుర పాఠశాలలో 200 మంది, మునిగడప పాఠశాలలో 168 మంది పరీక్ష రాయనున్నట్లు



తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో మొత్తం 30 మంది ఇన్విజిలేటర్లు పని చేయనున్నట్లు వివరించారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు తాగునీటి సౌకర్యం, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే 144 సెక్షన్ విధించినట్లు వివరించారు. పరీక్షల సమయం 9:30 నుండి 12:30 వరకు కొనసాగుతుందని విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని చెప్పారు. ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులకు సొంతంగా వాహనాలు ఇవ్వకుండా స్వయంగా పరీక్ష కేంద్రాల వద్ద దించి వెళ్లాలని సూచించారు. అలాగే ఇతర ప్రయివేట్ వాహనాలలో వచ్చే విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డ్రైవర్ లు కూడా విద్యార్థుల దృష్టిలో పెట్టుకొని వాహనాల నడపాలని సూచించారు. అలాగే ఆర్టిసి బస్సు సౌకర్యాలు ఉన్నాయని విద్యార్థులు ఎక్కువ శాతం బస్సులు రావడానికి కృషి చేయాలని చెప్పారు. ఎలాంటి ఒత్తిడికి భయానికి గురికాకుండా విద్యార్థులు పరీక్షలు రాయాలని సూచించారు.

## నవ వధువుకు పుస్తే మట్టెలు అందజేత

### – మాజీ సర్పంచ్ చంద్రశేఖర్

జగదేవపూర్:మార్చి20(ప్రజాజ్యోతి)
సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం ఇటిక్యాల గ్రామంలో గురువారం ఎర్రోళ్ల బాల్



నర్సయ్య సుగుణ దంపతుల కూతురు మమత వివాహానికి పుస్తే మట్టెలు అందజేసిన గ్రామ తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మానవసేవే మాధవసేవ అని మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఆర్బిపి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందులో భాగంగా గ్రామంలో జరిగే ఆడపిల్లల వివాహానికి నా వంతు సహాయంగా పుస్తె మట్టలు అందజేయడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు 96వ పుస్తే మట్టెలు బహుకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, సేవ చేయడంలో తృప్తి ఉంటుందని, ప్రతి ఒక్కరు సేవానిరతి కలిగి ఉండాలని అన్నారు, ఈ కార్యక్రమంలో కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ మల్లన్న జానకి రాములు, పిఎసిఎస్ డైరెక్టర్ వెంకటయ్య, మాజీ వార్డు సభ్యులు ఎర్రల జ్యోతి చంద్రయ్య, ఎర్రోళ్ల రవీందర్, రాచకొండ ఆంజనేయులు, బెంజ్ మాన్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొండపోచమ్మ గుడి పరిసర ప్రాంతం లో గుర్తు తెలియని మహిళ మృతదేహం

జగదేవపూర్:మార్చి20(ప్రజాజ్యోతి)
జగదేవపూర్ మండల పరిధిలోని కొండపోచమ్మ గుడికి దగ్గరలో రోడ్డు పక్కన ఒక చిన్న గుడారంలో ఒక గుర్తు తెలియని ఆడ మహిళ సుమారు 60 సంవత్సరాలు కలిగి ఉండి గత రెండు నెలల క్రితం హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడే రోజు భిక్షాటన చేస్తూ అదే గుడారంలో నివసిస్తూ ఉండేది. అదేవిధంగా ఈరోజు తేదీ 20.03.2025 మధ్యాహ్నం 3 గంటల సమయంలో గ్రామస్తులు ఆమెకు ఆహారం అందించడానికి తన వద్దకు వెళ్లగా ఆమె చనిపోయినట్లు గమనించారు, వెంటనే ఇట్టి విషయాన్ని పోలిసులకు తెలియజేయగా, పోలీసు వారు వెంటనే చేరుకొని ఆమె గురించి ఆరా తీయగా ఎటువంటి వివరాలు లభించలేదు, మృతురాలి ఒంటిపై నేవీ బ్లూ కలర్ టీ షర్ట్ పర్పుల్ కలర్ లంగా కలదు సుమారు 60 సంవత్సరాల వయసు కలిగి ఉన్నది. తదుపరి చర్యల కోసం మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి గజ్వేల్ కి తరలించారు. పంచాయతీ కార్యదర్శి గర్నేపల్లి ప్రశాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు, మరియు ఈమె గురించి వివరాలు ఎవరికైనా తెలిస్తే జగదేవ్పూర్ పోలీస్ వారిని సంప్రదించవలసిందిగా జగదేవపూర్ ఎస్సై బి చంద్రమోహన్ గారు తెలియజేశారు.




## పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ద బెస్ట్..

### -విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కావొద్దు
### -బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు శాఖాహారం శ్రీనివాస్ గౌడ్

వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మార్చి 20:
రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలని వెల్దుర్తి మండలం బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు శాఖాహారం శ్రీనివాస్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు . విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మొదటి మెట్టు ఈ పదవ తరగతి అని, విద్యార్థులు ఎటువంటి భయాందోళనకు, ఒత్తిడికిలోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని, విద్యార్థులు పరీక్షా కేంద్రానికి జాగ్రత్తగా సమయానికి చేరుకోవాలని ఆయన సూచించారు.



## నర్సారెడ్డి రైతుల కోసం కలిసి పనిచేద్దాం రండి

### – గజ్వేల్ ని అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ దే
### – పెండింగ్‌లో ఉన్న కాల్వల పనులు పూర్తి చేయాలి
### – చెరువు, కుంటలను సాగునీరు వదలాలి
### – రుణమాఫీ కానీ రైతులతో కలిసి త్వరలో పాదయాత్ర చేస్తాం
### – బిఆర్ఎస్ నేత, ఎఫ్ డిసి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి

జగదేవపూర్:మార్చి20(ప్రజాజ్యోతి)
పది వేల కోట్లతో గజ్వేల్ అభివృద్ధి చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసే నైతిక హక్కు డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డికి లేదని ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి విమర్శించారు. గురువారం జగదేవపూర్ మండల కలిసి రావాలని కోరారు. నియోజకవర్గంలో నిరుపయోగంగా ఉన్న ఫంక్షన్ హాల్ పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు కిలో మీటర్ల కాల్వ పనులను ఏళ్లు గడుస్తాయా అంటూ ప్రశ్నించారు. ఇరిగేషన్ అధికారులకు చెప్పిన పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు.



పరిధిలోని మునిగడప గ్రామ సమీపంలోని కొండపోచమ్మ కెనాల్ ను బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ప్రతాప్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కెనాల్ ను పూర్తిచేసి మునిగడప చెరువు నింపాలని డిమాండ్ చేశారు. కాలువ ద్వారా పెద్ద చెరువు నింపినట్లయితే సుమారుగా 15 గ్రామాలకు ఉపయోగపడుతుందని తెలిపారు. నర్సారెడ్డి రాజ్ భవన్ కు పాదయాత్ర చేయడం విడ్డూరంగా ఉందని, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు కునుకు తీసిననర్సారెడ్డి నేడు అధికారంలో ఉండి అభివృద్ధి చేయకుండా ప్రజలను మభ్య పెట్టేందుకు పాదయాత్ర చేస్తున్నారని ఆరోపించారు. రాజ్ భవన్ కాకుండా సీఎం ఇంటికి పాదయాత్ర చేయాలని ఎద్దేవా చేశారు. కాల్వల పనులు పూర్తి చేసి చెరువు కుంటలకు సాగునీరు అందించాలని తెలిపారు. కాల్వలు పూర్తి చేయడంలో, సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని ఆరోపించారు. రైతు రుణమాఫీ కానీ రైతుల కోసం ఇద్దరం కలిసి పనిచేద్దామని, అభివృద్ధి కోరకు మల్లన్న, కొండపోచమ్మ సాగర్ లను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రైతు రుణమాఫీ కానీ రైతులతోకలిసి జిల్లా కలెక్టరేట్ నుండి సచివాలయం వరకు పాదయాత్ర చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో కరువు వచ్చిందని, రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఎకరాల్లో వరి పంటలు ఎండయాని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో సంతోషంగా లేరని, మళ్లీ బోర్లు వేసే పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. గజ్వేల్ అభివృద్ధికి మంజూరైన 180 కోట్లు నిధులను తీసుకరావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు రంగారెడ్డి, కవితా శ్రీనివాస్ రెడ్డి, యాదవ రెడ్డి, చంద్రశేఖర్, కిరణ్ గౌడ్, బాలకిషన్, బాల్ రెడ్డి, శ్రీశైలం, సుధాకర్ రెడ్డి, మహేందర్, రవి, కనకయ్య, ఐలయ్య, వెంకటచల్మారెడ్డి, సిద్దులు, నరేష్, వెంకట్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్ష సెంటర్లను పరిశీలించిన ఎంఈఓ సత్యనారాయణరెడ్డి

రాయపోల్ మార్చి20(ప్రజాజ్యోతి)
నేటి నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ సత్యనారాయణరెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ నేటి నుండి ప్రారంభమయ్య పదవ తరగతి పరీక్షలకు రాయపోల్ మండలంలోని అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. మండలంలోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 411 మంది ఉండగా రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సెంటర్లో 207 మంది విద్యార్థులు బేగంపేట్ పరీక్ష సెంటర్లో 204 మంది విద్యార్థులు పరీక్ష రాయడానికి సిద్ధంగా ఉన్నారు వాళ్ళకి కావాల్సిన అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ సత్యనారాయణరెడ్డి తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు తాగునీటి సౌకర్యం, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్ష కేంద్రం వద్దకు 40 నిమిషాలు ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని చెప్పారు. ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులకు సొంతంగా వాహనాలు ఇవ్వకుండా స్వయంగా పరీక్ష కేంద్రాల వద్ద దించి వెళ్లాలని సూచించారు. ఎంఈఓ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మన ధైర్యాన్ని కోల్పోకుండా పరీక్షలు బాగా రాసి అమ్మ నాన్నలకి చదువు చెప్పిన గురువులకి బడికి మంచి పేరు తెస్తారని ఆశిస్తున్నామని ఆయన



అన్నారు ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి భయానికి గురికాకుండా విద్యార్థులు పరీక్షలు రాయాలని సూచించారు

## ప్రత్యామ్నాయ తడులతో వరిని కాపాడుకోవాలి

### – వ్యవసాయ అధికారి ఝూన్సీ
### – వరి పైరులో నీటి యజమాన్యం గురించి రైతులకు అవగాహన

వెల్దుర్తి, మార్చి 20(ప్రజాజ్యోతి):
యాసంగి సీజన్లో ఎండ తీవ్రత వలన వరి పైరు ఎండి పోతుందని మరియు వ్యవసాయ బోరులు సక్రమంగా నడవకపోవడంతో వరికి చీడపీడలు తెగులు ఆశించే ఆస్కారం ఉందని మండల వ్యవసాయ అధికారి ఝూన్సీ తెలిపారు. వరి పైరు కాపాడుకోవాలంటే వరిపై నీరు సమృద్ధిగా ఉండేలా చూసుకోవాలని ఆమె అన్నారు . గురువారం మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఝూన్సీ సందర్శించారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున వరి పంట ఎండిపోకుండా రైతులకు పలు సూచనలు చేశారు. నీటి ఎద్దడి ఉన్న పొలాలలో ప్రత్యామ్నాయ తడులు ఇచ్చుకుంటూ వరిని కాపాడుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా వరికి అవసరం మేరకు మాత్రమే నీరు ఇవ్వాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వందన మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## అత్తను కొట్టిన అల్లుడు జైలుకి..

పుల్కల్, మార్చి 20(ప్రజా జ్యోతి:





పుల్కల్ ఎస్సై వివరాలు ఎలా ఉన్నాయి 2019 సంవత్సరంలో పుల్కల్ గ్రామానికి చెందిన పూజితకు మునిపల్లె మండలం తక్కడపల్లి గ్రామ నివాసి అయిన గొల్ల కృష్ణ తండ్రి యాదయ్యకు ఇచ్చి వివాహం చేసి ఇల్లరికం తెచ్చుకున్నారు కృష్ణ తాగడుకు బానిసై ఏ పని చేసేవాడు కాదు కొన్ని రోజుల తర్వాత పుల్కల్ గ్రామంలోని హోటల్ పెట్టి దాన్ని సరిగా నడపక మూసివేశాడు తర్వాత అదే హోటల్ ను సదాశివపేట లోని ఎంఆర్ఎఫ్ కంపెనీ వద్ద హోటల్ పెట్టి అక్కడ కూడా సరిగా నడపక తాగుడుకు బానిసై హోటల్ మూసి వేశాడు తర్వాత కుటుంబ పోషణకై హైదరాబాద్ నగరం వెళ్లి కార్ డ్రైవింగ్ చేస్తూ ఉండేవాడు. తర్వాత 16 /05/ 2023 నాడు హైదరాబాద్ నుంచి తిరిగి పుల్కల్ గ్రామానికి బాగా మద్యం సేవించి వచ్చి భార్య పూజిత మరియు అత్త చంద్రకళతో గొడవ చేశాడు ఈ గొడవలో కృష్ణ వాళ్ళ అత్త అయిన చంద్రకళను బలంగా కొట్టడంతో అత్త కొన్ని నెలలపాటు కోమాలోకి వెళ్లడం జరిగింది . ఇది గమనించిన కృష్ణ తన అత్త చనిపోతే జైలుకు వెళ్లాల్సి వస్తుందని అప్పటినుండి తను ఇటు తల్లిదండ్రులు కానీ వారి తరపు బంధువులు కానీ అటు భార్య పిల్లలు మరియు వాళ్ళ వైపు బంధువులు గాని ఎవరికి కాంటాక్ట్ లో లేకుండా హైదరాబాద్ వెళ్లి గుట్టుగా జీవిస్తున్నాడు. నిన్న అనగా 19/03/2025 నాడు కృష్ణని వెతికి పట్టుకొని తీసుకుని వచ్చి జడ్జి ముందు ప్రవేశపెట్టి రిమాండ్ కు పంపించడం జరిగింది అనిఎస్సై తెలియజేసినారు

## ప్రజ్ఞాపూర్ రామాలయంలో కోటి తలంబ్రాల దీక్ష

- మొదటి సారిగా మా రామాలయంకు తలంబ్రాల రాక
- భక్తితో వడ్లను ఓలిచి రామకోటి రామరాజుకు అందజేశారు
- ఎన్ని జన్మల పుణ్యమో అని ఆనందాన్ని వ్యక్తం చేసిన భక్తులు

రాయపోల్ మార్చి 20 ప్రజా జ్యోతి
భద్రాచల రామయ్య కల్యానానికి తెలంగాణ రాష్ట్రం నుండి 250కిలోల గోటి తలంబ్రాలు అందించాలనే సంకల్ప దీక్షతో గ్రామ, గ్రామాన శ్రీకారం చుట్టింది గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ. అందులో భాగంగా గురువారం నాడు సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ గ్రామంలోని




రామాలయం వద్దకు భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని గోటితో వడ్లను ఓలిచారు. సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు వారిచే 3గంటల పాటు రామనామ స్మరణ చేయించి రామనామం గురించి, భద్రాచల గోటి తలంబ్రాల యొక్క పవిత్రత గురించి అందరికీ జెలియజేశారు. భక్తులందరు వడ్లను ఓలిచి అక్కడే రామకోటి రామరాజుకు అందజేశారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ మెదటి సారిగా మా రామాలయంకు రావడం మాకు చాలా ఆనందంగా ఉందని ప్రతి సంవత్సరం ఇలాంటి అవకాశం కల్పించాలని భక్తులు రామకోటి రామరాజును కోరారు. మేము భద్రాచలం వెళ్లలేక పోయిన కూడా మేము చేతులతో ఓలిచిన ఈ గోటి తలంబ్రాలు వెళ్లడం ఆనందంగా ఉందని భక్తులు సంతోషాన్ని తెలిపారు.

## పెద్ద శంకరంపేట్ 161 జాతీయ రహదారిలో ఘోర రోడ్డు ప్రమాదం

### ఇద్దరు మృతి 11 మందికి గాయాలు నలుగురి పరిస్థితి విషమం...

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి
మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ మండల్ కోలపల్లి 161 జాతీయ రహదారి వద్ద ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయిన ఘటన గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే విజయనగరం వాసులు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో తుల్జాపూర్ భవాని





మాతను దర్శించుకుని శ్రీశైలం వెళ్తుండగా. ఈ క్రమంలోనే పెద్ద శంకరంపేట మండలం కోలపల్లి వద్ద బస్సును సైడ్ కు ఆపుకొని టాయిలెట్స్ కాలకృత్యాలు తీసుకునే సమయంలో ఆగి ఉన్న ట్రావెల్ బస్సును వెనుక నుండి డిసిఎం డ్రైవర్ తన వాహనం జాగ్రత్తగా నడుపుకుంటూ అతివేగంతో డీసీఎం బలంగా ఢీ కొట్టింది.. ఈ ప్రమాదంలో ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మృతి చెందారు. నారాయణమ్మ (50) సురాపమ్మ (60) మరో 11 మందికి తీవ్ర గాయాలయ్యాయి.. సమాచారం అందుకున్న పెద్ద శంకరంపేట ఎస్ఐ శంకర్, సిబ్బంది అక్కడికి చేరుకొని శతఘాతులను చికిత్స నిమిత్తం జోగిపేట్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అందులో నలుగురి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్టు ఎస్ఐ శంకర్ తెలిపారు.

## పదవ తరగతి పరీక్షకు ఏర్పాట్లు సిద్ధం

### -ఎంఈఓ యాదగిరి, చీఫ్ సూపర్ ఇండెంట్ సాంబయ్య

వెల్దుర్తి ప్రజా జ్యోతి మార్చ్ 20:
ఈనెల 21 నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్ష కు ఏర్పాట్లు సిద్ధం చేశామని వెల్దుర్తి మండల విద్యాధికారి అరికల యాదగిరి కుకునూర్ పరీక్షా కేంద్రం చీఫ్ సూపర్ ఇండెంట్ బి సాంబయ్య గురువారం విలేకరుల సమావేశం తెలిపారు. వెల్దుర్తి ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 257 మంది విద్యార్థులను కేటాయించగా, కుకునూర్ ఉన్నత పాఠశాలలో 159 మంది విద్యార్థులను కేటాయించడం జరిగిందని, మండలంలో మొత్తం మండల వారీగా 416 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు . గురువారం కుకునూరు పరీక్షా కేంద్రంలో విద్యార్థులు హాల్ టికెట్ నెంబర్స్ వేశామని సాంబయ్య తెలిపారు.
పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలియజేశారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని ఆయన సూచించారు.





## నేటి నుంచి జరిగే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి జిల్లా విద్యాశాఖ అధికారి రాము

జగిత్యాల బ్యూరో,మార్చి 20, (ప్రజాజ్యోతి)
జగిత్యాల జిల్లాలో నేటి నుండి ప్రారంభం కాబోయే పదవ తరగతి పరీక్షలకు అంతా సిద్ధం అని జిల్లా విద్యాశాఖ అధికారి రాము తెలిపారు.జగిత్యాల జిల్లాలో 2024- 25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలు నేటి నుండి అనగా 21 -3 -25 శుక్రవారం నుండి వచ్చే నెల 04-04- 2025 శుక్రవారం వరకు జరగనున్నాయి.పకడ్బందీగా పరీక్షల నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా 67



పరీక్ష కేంద్రాలను ఏ, బి , సి కేటగిరిలుగా విభజించడం జరిగింది.( ఏ) కటగిరిలో 25 (బి) కేటగిరిలో 20 (సి )కటగిరిలో 22 కేంద్రాలను కేటాయించడం జరిగింది. ఇందులో 65 కేంద్రాలను రెగ్యులర్ విద్యార్థులకు మిగిలిన 2 కేంద్రాలు రెగ్యులర్ మరియు ప్రైవేటు విద్యార్థులకు కేటాయించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఉన్నత, ప్రైవేటు పాఠశాలల్లో కలిపి మొత్తం 337 పాఠశాలల్లో 11,855 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోవుచున్నారు .వీటి నిర్వహణకు (67 )మంది చీఫ్ సూపరెంటెంట్ (67) మంది డిపార్ట్మెంటల్ అధికారులు (4) ఫ్లయింగ్ స్క్వాడ్స్ బృందాలు ,(28) వెహికల్ ఇన్చార్జులను (826) మంది ఇన్విజిలేటర్స్ ను నియమించడం జరిగిందని అని తెలిపారు.ఈ పరీక్షలన్ని కూడా ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. భౌతిక శాస్త్రం జీవశాస్త్రం పరీక్షలు మాత్రం ఉదయం 9:30 నుండి 11 వరకు జరుగుతాయని ఈ సందర్భంగా వివరించారు. సంబంధిత నియమాలన్నీ సిఎస్ లకు, డిఓలకు శిక్షణ ఇచ్చి తగిన విధంగా వ్యవహరించాలని ఆదేశించటం జరిగిందని డిఈఓ కే. రాము మరియు పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ ఎం. గంగాధర్ ఈ సందర్భంగా తెలిపినారు.

## ఘనంగా జర్నలిస్టు దాసరి రవీందర్ జయంతి వేడుకలు

రాయికల్ మండలం, మార్చి20 ( ప్రజా జ్యోతి న్యూస్ )
రాయికల్ పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ చౌరస్తాలో ప్రముఖ జర్నలిస్టు దాసరి రవీందర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన కాంస్య విగ్రహానికి కుటుంబ సభ్యులు జర్నలిస్టు లు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తాజా మాజీ పురపాలక సంఘం చైర్మన్ మోర హన్మండ్లు మాట్లాడుతు



రాయికల్ మండలంలో నుండి మొట్ట మొదట సారిగా వెండి తెరపై వార్తాల వాఖ్యత గా ఎంతో పేరు తెచ్చుకున్న ఆయన తెలంగాణా ఆవిర్భావ అభివృద్ధి సమయం కూడ సేవలందించారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ సత్తమ్మ, డాక్టర్ మోర సుమన్ రోజా,వైద్యులు శ్రీలత మోర రాం మూర్తి ,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కడకుంట్లా జగదీశ్వర్,ట్రూత్ కమిటీ సభ్యులు సీనియర్ జర్నలిస్టు నాగమల్ల శ్రీకర్, గంగాధర సురేష్,సయ్యద్ రసూల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధించి బాలిక మృతికి కారణమైనటువంటి వ్యక్తిని రిమాండ్ తరలించిన పోలీసులు

ధర్మపురి (మార్చి 20)ప్రజా జ్యోతి :
ధర్మపురి నియోజకవర్గం పెగడపల్లి మండలం రామ్ బద్రుని పల్లి గ్రామానికి చెందినటువంటి మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధించి బాలిక మృతికి కారణమైనటువంటి వ్యక్తిని పెగడపల్లి పోలీసులు రిమాండ్ తరలించినారు.
పెగడపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెగడపల్లి మండలం



రాంబద్రుని పల్లి గ్రామానికి చెందినటువంటి మైనర్ బాలికను అదే గ్రామానికి చెందినటువంటి బాస రాము అనే వ్యక్తి, రంగదాముని పల్లెకు చెందిన ప్రణయ్ అను ఇద్దరు వ్యక్తులు ప్రేమ పేరుతో బాలికను వేధించగా అట్టి వేధింపులు తాళలేక మైనర్ బాలిక 15 మార్చి 2025 రోజు న పురుగుల మందు త్రాగగా అది గమనించిన మైనర్ బాలిక తల్లి చికిత్స కొరకు కరీంనగర్ లోని గుడ్ లైఫ్ ఆసుపత్రిలో చికిత్స అందించే క్రమంలో మృతి చెందినదని బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పెగడపల్లి ఎస్సై సిహెచ్ రవికిరణ్ కేసు నమోదు చేసినారు. దర్యాప్తులో భాగంగా గురువారం రోజు బాస రాము రామ్ భద్రుని పల్లి చెందిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించినట్లు, ఇంకా దర్యాప్తు కొనసాగుతుందని పెగడపల్లి ఎస్సై సిహెచ్ రవికిరణ్ తెలిపారు.

## మైనార్టీ పాఠశాల విద్యార్థినిలకు ఇఫ్తార్ విందు

ధర్మపురి రూరల్ (మార్చి 20) ప్రజా జ్యోతి:
ధర్మపురి ఏఎంసి మాజీ చైర్మన్, బీ ఆర్ ఎస్ నాయకులు అయ్యోరి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం రోజున ధర్మపురి మైనార్టీ పాఠశాల విద్యార్థిని లకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాఠశాల పిల్లలు, నాయకులు సయ్యద్ యూనుస్, సంగి శ్రీనివాస్, గడ్డం బాలరాజు, జహంగీర్ లు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై శ్రద్ధ చూపుతారు

### ౼జిల్లా విద్యాధికారి రాము

జగిత్యాల టౌన్, మార్చి20, ప్రజాజ్యోతి:
వరల్డ్ ఓరల్ హెల్త్ డే సందర్భంగా ఇండియా డెంటల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ



ఆధ్వర్యంలో ఓల్డ్ హై స్కూల్ లో నిర్వహించిన ఉచిత దంతా శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై శ్రద్ధ చూపుతారు అని అన్నారు ఈ సందర్భంగా విద్యాధికారి రాము మాట్లాడుతూ తినే ఆహారాన్ని బట్టి ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది కాబట్టి తీసుకునే ఆహారము ఆరోగ్య కరమైన ఆహారం తీసుకోని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు అలాగే ప్రతిరోజు వ్యాయామం, మెడిటేషన్ చేసుకుంటూ ఉండి ఆరోగ్యం గా ఉండాలని అన్నారు అలాగే తీపి పదార్థాలు చల్లని పదార్థాలు జంక్ ఫుడ్స్ బేకరీ ఫుడ్స్ తీసుకుంటే దంతాలు పాడైతాయని అలాంటి వాటికి దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు అదేవిధంగా విద్యార్థులు




దంతాలు శుభ్రంగా ఉంచుకోవాలంటే రోజు రెండుసార్లు ఉదయం రాత్రికి తిన్న తర్వాత బ్రష్ చేయాలని ఇలా చేయడం వలన ఆరోగ్యం గా వుంటారు అని విద్యాధికారి రాము అన్నారు ఈ సందర్భంగా ఇండియా డెంటల్ అసోసియేషన్ బృందం ప్రభుత్వ పాఠశాలను ఎంచుకొని ఉచిత దంత పరీక్షలు చేసి బ్రేష్లు పేస్టులు అందించినందుకు వైద్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అనంతరం వైద్యులు విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి బ్రేష్ లు పేస్టులు అందజేశారుఈ కార్యక్రమంలో ఐడిఏ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు లక్ష్మినారాయణ కోశాధికారి శ్రీనివాస్ రాష్ట్ర ప్రతినిధి శైలేందర్ రెడ్డి కళ్యాణ్ ప్రణీత్ సృజన సోమేశ్వర్ మమతారెడ్డి నందకిషోర్ రాజేందర్ రాజశేఖర్ నీలిమ రమేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు...

### - పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల మార్చి 20 ప్రజజ్యోతి ప్రతినిధి
కోరుట్ల మండలం కిషన్ రావు పల్లి గ్రామానికి చెందిన ఏనుగు రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు సమక్షంలో 100 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం కోరుట్ల పట్టణానికి చెందిన మహాదేవ స్వామి ఆలయ మాజీ అధ్యక్షులు జికూరు కిషోర్ తోపాటు కోరుట్ల పట్టణ 8,9,29 వ వార్డులకు చెందిన సుమారు వంద మంది యువకులు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా నూతనంగా చేరిన యువకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీ డిక్లరేషన్ బిల్లును అసెంబ్లీలో పాస్ చేసినందుకు అలాగే కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు రాబోయే స్థానిక



సంస్థలు ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, తో పాటు కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి ,కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజాం ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరమాండ సత్యనారాయణ, సీనియర్ నాయకులు అనిల్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రామాలయం పునః నిర్మాణానికి శ్రీకారం

చొప్పదండి, మార్చి 20 (ప్రజా జ్యోతి):
చొప్పదండి పట్టణంలో వేలాది సంవత్సరాల చరిత్ర కల్గిన చొప్పదండిసీతారామచంద్రస్వామి ఆలయం పునఃనిర్మాణానికి ఈ శ్రీరామనవమి



తర్వాత శ్రీకారం చుడుతున్నట్లు ఆలయ అనువంశిక అర్చక కమిటి తేలిపింది.విశ్వావసు ఉగాది రోజు బాల ఆలయం నిర్మాణంకు భూమి పూజా చేస్తామన్నారు.సింహాచలం అర్చకుల త్యాగపలితం తో నిర్మితమై వందలసంవత్సరాల నుంచి పూజలు అందుకుంటున్న రామాలయం శిథిలావస్థకు చేరుకుంది. భవ్యమైన రామ మందిరం నిర్మాణం చోప్పదండి పట్టణానికి ఆద్యాత్మిక చింతన కలిగిన కోంతమందితో తాత్కాలిక కమిటి ఏర్పాటు చేస్తున్నట్లుపెర్కోన్నారు.రామాలయం విషయం లో కోందరు రాజికియ కోణంలో పనిగట్టుకోనిరాముడిని,రామభక్తులపై విమర్శలకు పాల్పడుతున్నారని విమర్శించారు.రామాలయం నిర్మాణం కోసం ఒక్క రూపాయి చందా వసూలు చేయలేదని ప్రతి ఏటా కళ్యాణోత్సవం నిర్వహణ అన్నదానం కోసంభక్తులు చందాలు ఇచ్చారని ప్రతిపైసకు లేక్కా ఉందన్నారు.అందులో మిగిలిన సోమ్ముతో ఆలయానికి భూమి కొనుగోలు చేశామని శ్రీరామ నవమి తర్వాత పత్రిక ముఖంగా మిగులు నిధులు ప్రకటిస్తామని పెర్కోన్నారు.ఆలయం నిర్వహణ అనాదిగా అయ్యగార్ల చేతిలోనే ఉందని ఆలయంలోని శ్రీరాముడు ప్రపంచంలోని ప్రతి హిందువుకు సంబంధించిన ఆరాధ్యుడని వారు చేప్పారు.రాముడు అందరివాడు,శ్రీరామలయం పెరిట వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి కోందరు రాజకియాలకు పాల్పాడుతున్నారని ఆరోపించారు.ఆలయకమిటిల నిర్వహణ లో ఉన్న ఆలయానికి సంబంధించిఎవరికి వారు చందాలు వసూలు చేసె సంప్రదాయం మంచింది కాదన్నారు.పట్టణంలో వివిధ ఆలయాలకు కమిటీ ఉన్నాయని వాటికి కూడా ఏవరుపడితే వారు చందాలు వసూలు చేయవచ్చాని వారు ప్రశ్నించారు. రామాలయం రాజకియ అంశం కాదని ధర్మ విషయం అన్నారు. కోందరి ప్రోద్బలంతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆలయ అర్చక నిర్వహణ కమిటీ హజరుకాబోమని తేలిపారు. ఈ సమావేశం రామాలయ అనువంశిక అర్చక కమిటి సభ్యులు సింహాచలం జగన్ మోహన్ స్వామి సింహాచలం హరికృష్ణ స్వామి సింహాచలం ప్రభాకరచార్యులు సింహాచలం మురళిమేహన చార్యులు సింహాచలం నరేందర్ స్వామి సింహాచలం విశ్వ మేహన్ సింహాచలం విద్యాసాగర్ స్వామి సింహాచలం శ్రీనివాస్ సింహాచలం వినొద్ సింహాచలం వేంకటేశ్వర్లు సింహాచలం అనంత స్వామి సింహాచలం హరిన్ సింహాచలం ప్రణయ్ సింహాచలం నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## మామిడి రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### ఉద్యాన అధికారి రోహిత్

చొప్పదండి, మార్చి 20 (ప్రజా జ్యోతి):
పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, అసాధారణ వాతావరణం దృశ్య మామిడి రైతులు తగిన




జాగ్రత్తలు తీసుకోవాలని చొప్పదండి డివిజన్ ఉద్యానవన అధికారి రోహిత్ చింతల అన్నారు. మామిడి పంటలో పూత, పిందెలు రాలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.
ప్రశ్న : ఈ వేసవిలో మామిడి పంటలో పూత, పిందలు రాలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుపండి?
ఉద్యాన అధికారి జ: వాతావరణం లో జరిగే అసాధారణ మార్పులె దీనికి ప్రధాన కారణం ఈ వాతావరణాన్ని స్థిరీకరించుకోవడానికి మామిడి రైతులు ఉదయం, సాయంత్ర కాలం లో రెండు గంటల చొప్పున నీరు కట్టాల్సిన అవసరం ఉన్నది. అప్పుడే తేమ శాతం ఎల్లప్పుడూ ఉండి మామిడి తోటలో వాతావరణం స్థిరీకరణ జరుగుతుంది. పిందలు రాలడం గణనీయంగా చాలా వరకు తగ్గిపోతుంది. దీనికి తోడు 10 లీటర్ల నీటికి 10 గ్రాముల జింకు సల్ఫేట్ ం 10 గ్రాముల బోరన్ ం 100 గ్రాముల పొటాషియం నైట్రేట్ ం 2 మి.లి ప్లానోఫిక్స్ పిచికారి చెయ్యడం వలన కాయ పరిమాణం పెరిగి మంచి నాణ్యత తో ఉంటుంది .
ప్రశ్న: కాయ దశలో ఉన్న మామిడి లో వొచ్చే ప్రధాన చీడపీడల గురించి చెప్పండి ?
ఉద్యాన అధికారి : జ: కాయ దశలో ఉన్న మామిడి తోటలో ప్రధానంగా నల్లి, పండు ఈగ ఉదృతి ఎక్కువగా ఉంటుంది. నల్లి ఉదృతిని నివారించడానికి లీటరు నీటికి 2 మి.లి ఫిప్రోనిల్ లేదా 2 మి.లి మిథైల్ డెమటాన్ కలిపి పిచికారి చేయాలి. పండు ఈగ ఉద్ధృతిని నివారించడానికి మలాతియాన్ లీటరు నీటికి 2 మి.లి కలిపి పిచికారి చేయాలి. లింగాకర్షక బుట్టలు వాడటం వలన మగ ఈగలను కట్టడి చేయవచ్చును. అదేవిధంగా లీటరు నీటికి మలాతియాన్ 2 మి.లి బెల్లం కలిపిన ఎర బుట్టలను తోటలో అక్కడక్కడ పెట్టుకొని సమర్థవంతంగా నివారించవచ్చును.

## 25న రామగుండం కార్పొరేషన్ ఎదుట ధర్నా

### హాజరుకానున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వేల్పుల

గోదావరిఖని , మార్చి 20 (ప్రజా జ్యోతి)
రామగుండం కార్పొరేషన్ ఎదుట ఈ నెల 25న ధర్నా చేపట్టనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి,ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఏ.మహేశ్వరి తెలిపారు.గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఈ ధర్నాకు పార్టీ




రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ హాజరుకానున్నట్లు వెల్లడించారు.ఈ నెల 10నుంచి 15వరకు కార్పొరేషన్ పరిధిలోని 50 డివిజన్ లలో సర్వే చేపట్టామని,దాదాపు అన్ని డివిజన్ లలో డ్రైనేజ్,నీటి,ఇండ్ల సమస్యలతో పాటు అనేక సమస్యలు ప్రజల నుంచి తమ దృష్టికి వచ్చాయన్నారు.ఈ నెల 15 నుంచి 20 వరకు కార్పొరేషన్ కమిషనర్,ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాలు అందజేసినట్లు చెప్పారు.చాలామందికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందడం లేదని,ఉచిత విద్యుత్ గాని డబుల్ బెడ్ రూమ్ గాని అందడం లేదని తెలిపారు.ఇప్పటికే తాము ఇండ్లు లేని వారి కోసం పోరాటం చేసి 600 మందికి ఇండ్లు ఇప్పించామని,వారికి పట్టాలు అందజేయాలని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యలపై తాము చేస్తున్న ఈ ధర్నా కు పార్టీ నాయకులు,కార్మిక నాయకులు,కార్యకర్తలు,అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.విలేకరుల ఈ సమావేశంలో నాయకులు ఎం.సారయ్య,భాస్కర్,సృజన,రజిత,సరిత,అనూష,సులోచన,పావని,స్వప్న,అరుణ జ్యోతి పాల్గొన్నారు.

## కాట్నపల్లిలో లఘు చిత్ర షూటింగ్ సందడి..

సుల్తానాబాద్, మార్చి 20(ప్రజా జ్యోతి)
సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో లఘు చిత్ర షూటింగ్ జరగడంతో సందడి నెలకొంది. గురువారం లఘు చిత్ర యూనిట్ కాట్నపల్లి గ్రామ శివాలయంలో పూజా కార్యక్రమం నిర్వహించి, విలేజ్ కుర్రాళ్ళు అనే టైటిల్ తో సమాజంలో



జరుగుతున్న కుల వివక్షపై చిత్ర దర్శకుడు షైనీ కళ్యాణ్ ఆధ్వర్యంలో తెరకెక్కుతున్న 100 వ లఘు చిత్రాన్ని కాట్నపల్లి మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, తెలంగాణ లఘు చిత్రాల నిర్మాతల మండలి సభ్యులు క్లాప్ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా చిత్ర యూనిట్ సభ్యులు పలువురు మాట్లాడుతూ, అందరూ ఆదరించి, లక్షకు పైచిలుకు వ్యూస్ తో విజయవంతం చేయాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నటీనటులు శ్రీనివాస్, సంధ్యారాణి, రజిత, మంజుల ,బండారి రాధా కిషన్ ,శీలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించాలి..

సుల్తానాబాద్,మార్చి 20 ( ప్రజా జ్యోతి):
ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని డాక్టర్ ఆరే సతీష్ అన్నారు. సుల్తానాబాద్ మండలం గట్టపెల్లి గ్రామ జిల్లా ఉన్నత ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో డాక్టర్ ఆరే సతీష్ పాల్గొని విద్యార్థులకు




పెన్నులు,పరీక్ష ప్యాడ్లు, స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని,గట్టేపల్లి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి అన్నపూర్ణ, ఉపాధ్యాయ బృందం రవికుమార్, రవీందర్రావు, సమ్మిరెడ్డి, ప్రణయ్, విద్యార్థులు పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితానికి ఒక మైలురాయి..

## పదవ తరగతి విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 20, ప్రజాజ్యోతి : నేటి నుండి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలు రాయబోతున్న ప్రతి విద్యార్థికి హృదయపూర్వక శుభాకాంక్షలు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంతో ప్రాధాన్యత గల పదవ తరగతి పరీక్షలు నేటి నుండి ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని కలెక్టర్ తెలిపారు. పది పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితానికి మైలురాయి అని, ఈ మైలురాయిని అధిగమించడానికి ప్రతి విద్యార్థి ఎంత దృఢంగా నిలబడతారో తదుపరి మీ ఉజ్వల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఈ పరీక్షల సమయంలో ధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయడం ద్వారా విజయం సాధించగలరని ఆయన తెలిపారు. పరీక్షల్లో విజయానికి ప్రణాళిక బద్ధంగా చదివి, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షలు అంటే భయపడకుండా అన్ని ప్రశ్నలకు మంచిగా స్పష్టంగా సమాధానాలు రాయాలని సూచించారు. మానసిక ఒత్తిడిని అధిగమించి, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు. జిల్లాలో 73 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 12,282 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణకు 73 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, ఐదుగురు ఫ్లయింగ్ స్క్వాడ్లు, ఏడుగురు రూట్ అధికారులు. 73 మంది డిపార్టుమెంటల్ అధికారులు, 26 మంది సెంటర్ కస్టోడియన్లు, 73 మంది సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశారు. ప్రశ్నపత్రాల రవాణా, పరీక్ష అనంతరం సమాధానపత్రాల బండిళ్లను పోస్టాఫీసులకు చేరవేసేందుకు పోలీసు బందోబస్తు, పరీక్ష కేంద్రాల వద్ద సిసి కెమెరాలు, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, మాల్ ప్రాక్టీస్ ను నిరోధించేందుకు సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు మూసి వేసే విధంగా తగిన చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.




విద్యార్థులందరూ పరీక్షా కేంద్రాల వద్దకు సకాలంలో చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్ సర్వీస్ లు నడిపేలా ఆర్టీసీ అధికారుల కు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాయడానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేసినట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులందరూ 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా రాసి నూరు శాతం ఫలితాలు సాధించి రాష్ట్రంలో ఉత్తీర్ణత శాతంలో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# ఖాజా గౌస్ కు ఘన సన్మానం

ఇల్లందు, మార్చి 20, ప్రజాజ్యోతి: ఏఐసిసి అనుబంధ కిసాన్ ఖేత్ నేషనల్ కో - ఆర్డినేటర్ గా నియమితులైన ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి, ఆల్ ఇండియా అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు యండి. ఖాజా గౌస్ మోహినుద్దీన్ ను గురువారం పట్టణంలోని 6, 19 వార్డులలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు





శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఏజెన్సీ ప్రాంతమైన ఇల్లందు నుంచి ఖాజా గౌస్ మోహినుద్దీన్ ఏఐసిసి అనుబంధ కిసాన్ ఖేత్ నేషనల్ కో - ఆర్డినేటర్ గా నియమితులవ్వడం సంతోషకరమన్నారు. ఖాజా గౌస్ మోహినుద్దీన్ కు రానున్న రోజుల్లో పార్టీలో మరెన్నో ఉన్నత పదవులు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కమల్ కుమార్ కోరి, బాధవత్ సరోజ, నాయకులు చిన్న శ్రీనివాస్, చెరుకుమల్ల శంకర్, బాదావత్ రాంజీ, ఠాగూర్ రాజేందర్ సింగ్, హరిగోపాల శర్మ, సైదులు, నందు ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి పది పరీక్షలు

## పది పరీక్షలకు సర్వం సిద్ధం యంఈఓ రమాదేవి




భద్రాచలం ,మార్చి 20, ప్రజాజ్యోతి : పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధమైంది. పరీక్ష కేంద్రాల్లో అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. నేటి నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. కేంద్రాల్లో బల్లలు, ఫ్యాన్లు, విద్యుత్ , నీరు, వైద్య సదుపాయాలు కల్పించారు. భద్రాచలంలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో పదో తరగతి పరీక్షల నిర్వహణకు ఏర్పా ట్లు పూర్తిచేసినట్లు యం ఈ ఓ. రమాదేవి తెలిపారు. గురువారం ప్రజాజ్యోతి తో మాట్లాడుతూ భద్రాచలం లో మొత్తం 5 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. అందులో నాలుగు ప్రభుత్వ పాఠశాలలు , ఒకటి ప్రైవేట్ స్కూల్ లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు . ఐదు పరీక్షా కేంద్రాలకు 5 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 5 మంది డిపార్ట్మెంట్ అధికారులు, 70 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. ప్రతి గదిలోనూ విద్యార్థులు కూర్చునేందుకు బల్లలు, ఫ్యానలు, నీటి సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద వైద్య ఆరోగ్య సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు కొనసాగుతాయన్నారు. విద్యార్థులు 8.30గంటలకే వారికి కేటాయించిన పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన అమలులో ఉంటుందన్నారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడానికి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామన్నారు.ఇన్విజిలేటర్లకు పరీక్షల నిర్వహణపై వారికి సూచనలు, సలహాలు అందించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలవద్ద ఏర్పాటుచేసిన నోటీసు బోర్డులో తమ హాల్టికెట్ నంబర్లను సరిచూసుకుని, కేటాయించిన గదులకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని యం ఈ ఓ రమాదేవి అన్నారు .

# మట్టి కుండ.. సల్లగుండ

భద్రాచలం ,మార్చి 20,ప్రజాజ్యోతి : ప్రస్తుత ఉరకలు, పరుగుల జీవితంలో ఎండతాపాన్ని తట్టుకోలేక ప్రజలు దాహం ..దాహం అంటున్నారు. కొంత మంది తమ శక్తి కొద్ది ఎలక్ట్రికల్ ఫ్రిజ్లు కొనుగోలు



చేస్తే.. పేద ప్రజలు మాత్రం మట్టి కుండలను ఉపయోగిస్తున్నారు. మార్చి నెలలోనే ఎండలు మండిపోతుండడంతో పేదవాడి ఫ్రిజ్ అమ్మ కాలు జోరందుకున్నాయి. మట్టి కూజాలు, కుండలు, వివిధ రకాల మట్టి పాత్రలను భద్రాచలం పట్టణంలోని పాత మార్కెట్ వద్ద విక్రయిస్తున్నారు .

# రాజీవ్ యువ వికాస పథకంలో మార్పులు చేయండి

## లక్ష్మీదేవిపల్లి బిజెపి మండల అధ్యక్షుడు గాంధీ నాయక్



లక్ష్మీదేపల్లి, మర్చి 20, ప్రజాజ్యోతి : తెలంగాణ ప్రభుత్వము యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకమును స్వాగతిస్తున్నామని కానీ పథకం అర్హత విషయాలు కొన్ని ఇబ్బందికరంగా ఉన్నాయని ,వాటిని మార్పులు చేర్పులు చేయాల్సిన అవసరం ఉందని లక్ష్మీదేవి పల్లి బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ అన్నారు. గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఇబ్బంది లేకుండా మార్పులు చేర్పులు చేసి రాజీవ్ యువ వికాస పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఈ పథకానికి తెల్ల రేషన్ కార్డును పరిగణలోకి తీసుకున్నారని అనేకమందికి తెల్ల రేషన్ కార్డులు లేవని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా తెల్ల రేషన్ కార్డులు ఇంతవరకు అర్హులకు జారీ చేయలేదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పథకాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా 18 నుండి 35 సంవత్సరాలు లోపు ఉన్న వారే దరఖాస్తు చేసుకోవాలని అనే నిబంధన పెట్టడం కూడా సరైనది కాదన్నారు. కనీస వయసు 45 సంవత్సరాల వరకు ఉండే విధంగా చూడాలని పేర్కొన్నారు. ఈ పథకాలను బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వారే అర్హులు అంటూ ఉందన్నారు. ఓసి కులాల్లో కూడా నిరుపేద నిరుద్యోగులు ఉన్నారని వీరిని కూడా అర్హులుగా చేర్చాలని సూచించారు. రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కూడా అమల్లో ఉందన్నారు. మరి వారిని ఎందుకు అనర్హులుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందో అర్థం కావడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఈ అంశాలను గుర్తించి రేషన్ కార్డులు లేని వారిని, 45 సం వయస్సు వరకు , ఓసి వారికి కూడా అవకాశం ఇచ్చే విధంగా మార్పులు చేయాలని గాంధీ నాయక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ప్రజా నాయకుడిగా ఈటల రాజేందర్ సేవలు చిరస్మరణీయం

## లక్ష్మీదేవిపల్లి బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్

## ఇటుక బట్టీల కార్మికుల మధ్య ఈటల జన్మదిన వేడుకలు

లక్ష్మీదేవిపల్లి, మర్చి 20, ప్రజాజ్యోతి : నాయకుడిగా, ఎంపీగా ఉన్న ఈటెల రాజేందర్ సేవలు చిరస్మరణీయమని లక్ష్మీదేవిపల్లి బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్



గాంధీ నాయక్ పేర్కొన్నారు. మల్కాజ్గిరి ఎంపీ బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా గురువారం లక్ష్మీదేవిపల్లి మండలం కారకొండ గ్రామ పంచాయతీ పరిధిలోని జూబ్లీ పురం సమీపంలో ఉన్న ఇటుక బట్టి కార్మికులతో మాలోత్ గాంధీ నాయక్ కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మంత్రిగా పనిచేసిన ఈటల రాజేందర్ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్యశాఖను బలోపేతం చేసినట్లు పేర్కొన్నారు. కార్పొరేట్ స్థాయిలో ఆసుపత్రులను అభివృద్ధి



చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. తాజాగా ఎంపీ హోదాలో ఉండి కూడా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో ఈటల రాజేందర్ అందిస్తున్న సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో రావుల రాము కొండలు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టాను నాయక్ వర్ధంతి

ఇల్లందు, మార్చి 20, ప్రజాజ్యోతి : నిజాం నిరంకుశ పాలన, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు,



దివంగత జాటోత్ టాను నాయక్ 77వ వర్ధంతిని గురువారం మండలంలోని ఒడ్డుగూడెంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ నాయకులు సురేష్, రమేష్, మోహన్, అశోక్, బాలు, నరేష్, మీరు, బాబులాల్, బిచ్చు తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**-మండలంలో 4 పరీక్ష కేంద్రాలు**

**-మండల విద్యాశాఖాధికారి యదు సింహరాజు**

బూర్గంపహాడ్, మార్చి 20, ప్రజా జ్యోతి : ఈ నెల 21నుంచి ప్రారంభయ్యే పదో తరగతి పరీక్షలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖాధికారి యదు సింహరాజు తెలిపారు. గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ మండలంలో 4 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. బూర్గంపాడులోని



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికోన్నత పాఠశాల, బాలికల గురుకుల పాఠశాల, ఎహెచ్ఎస్ ఉప్పుసాక పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మండల పరిధిలో మొత్తం 665 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానురన్నారు. ఒక డిపార్టుమెంట్ ఆఫీసర్, చీఫ్ సూపరింటిండెంట్, 40మందిని ఇన్విజిలేటర్లుగా నియమించామన్నారు. పరీక్షా కేంద్రం వద్ద ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా 144 సెక్షన్, అవసరమైన ఫర్నీచర్, లైట్లు, తాగునీరు, వైద్య సేవలు ఏర్పాటు చేసినట్టు ఎంఈవో యదు సింహరాజు తెలిపారు.

### ఎస్సి వర్గీకరణ అమలు చేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు

ఇల్లందు, మార్చి 20, ప్రజాజ్యోతి : అసెంబ్లీలో ఎస్సి వర్గీకరణ అమలు చేసిన తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వానికి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యలకు మాదిగ జెఏసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రవి మాదిగ ధన్యవాదాలు తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ కోసం 3 దశాబ్దాల పోరాటం అంతిమంగా దేశ ఉన్నత న్యాయ స్థానం న్యాయస్థానం ఇచ్చిన తీర్పు ఆగస్టు 1, 2024, వర్గీకరణ రాష్ట్రాలు చేసుకునే విధంగా తీర్పు రావడం జరిగిందన్నారు. ఎస్సిలలో రిజర్వేషన్ల వర్గీకరణ దేశంలో మొదట తెలంగాణ రాష్ట్ర చేస్తుందని పేర్కొన్నారు. ఎస్సి వర్గీకరణ అమలుకు నిరంతరం కృషి చేసిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కృషి ఎంతో ఉందన్నారు. అసెంబ్లీలో వర్గీకరణ బిల్లు ఆమోదం పొంది, మాదిగ, మాదిగ ఉపకులాల జీవితాల్లో వెలుగు నింపే వర్గీకరణ అమలుకు కట్టుబడి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహకారానికి, బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందే వరకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మాదిగ, మాదిగ ఉపకులాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటారని పేర్కొన్నారు.

# నిర్భయంగా పరీక్షలు రాయాలి

ఇల్లందు, మార్చి 20, ప్రజాజ్యోతి : నేటి నుంచి ప్రారంభం కానున్న 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు భయపడకుండా నిర్భయంగా పరీక్షలు రాయాలని ఏటీఓ రమణయ్య, జిసిడిఓ అలివేలి మంగతాయారు, ఏటిడిఓ రాధమ్మ కోరారు. గురువారం మండలంలోని ఏజీహెచ్ఎస్ రొంపేడు పాఠశాలలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి







పరీక్షల్లో ఎలాంటి మెలుకువలు, జాగ్రత్తలు పాటించాలో సూచించారు. పరీక్ష సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురికావద్దని తెలిపారు. ముందుగా వచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాస్తూ కఠినంగా ఉన్న ప్రశ్నలను అర్థం చేసుకొని జవాబులు రాయాలని సూచించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ, డిప్యూటీ వార్డెన్ భూక్య నాగేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్గీకరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

ఇల్లందు, మార్చి 20, ప్రజాజ్యోతి : రాష్ట్ర అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్సీ వర్గీకరణ బిల్లును ఉపసంహరించుకోవాలని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని గోవింద్ సెంటర్ వద్ద గల పెన్షనర్స్ భవన్ లో జరిగిన ఆ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్లను పూర్తిగా ఎత్తివేయడం



కోసమే ఈ వర్గీకరణ బిల్లును తీసుకొచ్చారని ఆరోపించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వర్గీకరణ బిల్లు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధంగా ఉందన్నారు. వర్గీకరణ బిల్లును రద్దు చేసే వరకు మాలలు మరో ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇల్లందు పట్టణ కమిటీ ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వేమూరి సాల్మన్ రాజు, ఉపాధ్యక్షులుగా మలిపెద్ది కమలాకర్, సెక్రెటరీగా అబ్బూరి సునీల్, జాయింట్ సెక్రటరీగా మంద శ్యామ్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నాయకులు కాలెపుల్లయ్య, గణపతి, రమేష్, దివ్య, జయ, ప్రవీణ్, బిక్షపతి, దాసు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వేలంపాట, హుండీ లెక్కింపు

భద్రాచలం కల్చరర్ , మార్చి 20, ప్రజాజ్యోతి: భద్రాచలంలోని ఆర్టీసీ ఇన్ గేటు వద్ద ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం ఆలయంలో హుండీ లెక్కింపు నిర్వహించనున్నారు. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరంకు గాను ఆలయంకు సంభందించి వివిధ వేలంపాటలను నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు. ఆలయ ఆవరణలో కొబ్బరికాయలు పూజా సామాగ్రి, కొబ్బరి చిప్పలు పోగు చేసుకునేందుకు, పూలు, పూలదండలు విక్రయించుకునేందుకు, భక్తులు అమ్మవారికి అందజేసిన చీరలు పోగు చేసుకునేందుకు వేలంపాటలు నిర్వహించనున్నారు ఈ వేలంపాటల్లో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన వారు ఆలయ అధికారులను సంప్రదించాలని కోరారు.

# మానవత్వం పరిమళించే.. మండే కాళ్లకు చెప్పులు అందించే

లక్ష్మీదేవి పల్లి, మార్చి 20, ప్రజా జ్యోతి : మానవత్వం పరిమళించే మంచి మనసుకు స్వాగతం పలికే సందర్భం కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పన చౌదరి రుజువు చేసుకున్నారు.



దట్టమైన అడవి ప్రాంతాల నుంచి నడుచుకుంటూ పాఠశాలకు వచ్చే గిరిజన బిడ్డలు చెప్పుల్లేక రోడ్డుపై నడవలేక అల్లాడుతున్న విద్యార్థులను చూసి ఆమె మనసు చలించింది. విద్యార్థులు చెప్పులు లేకుండా మండుతున్న ఎండల్లో రోడ్డుపై నడుచుకుంటూ వస్తున్న విద్యార్థుల దృశ్యాలను సోషల్ మీడియా ద్వారా కొల్లి ఫౌండేషన్ సభ్యురాలకు చేర్చారు. విద్యార్థులు పడుతున్న బాధను వెంటనే గ్రహించి రూ 2000 రూపాయలకు చెప్పులను ఖరీదు చేసి విద్యార్థులకు అందించారు. ఆహా ఇది కాదా మూర్తి భవించిన మానవత్వం. శభాష్ కల్పనా చౌదరి ఉదార స్వభావాన్ని అందరూ మెచ్చుకున్నారు.

# రామాలయం హుండీ ఆదాయం రూ.1.14కోట్లు

భద్రాచలం కల్చరర్ , మార్చి 20, ప్రజాజ్యోతి : భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఆలయ హుండీలను గురువారం ఆలయ ఈవో రమాదేవి సమక్షంలో లెక్కించారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామికి భక్తులు అందించిన కానుకలను ఆలయ సిబ్బంది. ఉద్యోగులు లెక్కించగా రూ. 1,14,80041 వచ్చినట్లు ఈవో తెలిపారు హుండీలో నగదుతో పాటు బంగారం 180 గ్రాములు, వెండి 1262 గ్రాములు ఆభరణాల






రూపంలో వచ్చాయన్నారు. కెనడా 50 డాలర్లు, యూఎస్ 299 డాలర్లు, సింగపూర్ 7 డాలర్లు, యూరోస్ 10, బ్యాంక్ ఆఫ్ మలేషియా 50 రింగ్ ఇట్స్, చైనా యువన్, కతర్ రియట్ 2, సౌదీ అరేబియా రియల్, నేపాల్5 రూపీస్, యూనైటెడ్ లోపల ఎన్న ఎమిరేట్స్ 10 దిరమ్స్ వచ్చాయన్నారు. వీటిని ఆలయ ఈవో సెంట్రల్ బ్యాంకు అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

భద్రాచలం కల్చరర్ , మార్చి 20, ప్రజాజ్యోతి : భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్య బలిహరణ, నిత్యపూజలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఒకే దేశం, ఒకే ఎన్నికపై ప్రజలకు అవగాహన కల్పించాలి: ఉట్కూరి అశోక్ గౌడ్

ఆలేరు, మార్చి 21(ప్రజాజ్యోతి): భారతదేశంలో తరచూ జరిగే రాష్ట్ర ఎన్నికల కారణంగా ప్రజాధనం దుర్వినియోగం జరుగుతుందని, దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు జరగాలని బీజేపీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం ఆలేరు మండల బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒకే దేశం %-% ఒకే ఎన్నిక కార్యాశాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, కానీ తరచూ జరిగే ఎన్నికల కారణంగా ప్రభుత్వ విధానాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరడంలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. 1967 వరకు దేశంలో జమిలి ఎన్నికలు జరిగాయని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంటును రద్దు చేయడంతో రాష్ట్రాలు, కేంద్ర ఎన్నికలు వేరుగా జరుగుతున్నాయని గుర్తుచేశారు. తరచూ జరిగే ఎన్నికల వల్ల సామాన్యులు ఆర్థికంగా నష్టపోతున్నారని, ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజల్లో అవగాహన పెంచి, చైతన్యం తీసుకురావాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఉట్కూరి అశోక్ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు బోగ శ్రీనివాస్, మండల కన్వీనర్ బైరి మహేందర్ గౌడ్, యువ మోర్చా ప్రతినిధి తెరల శంకర్, కిసాన్ మోర్చా ప్రతినిధి తండా ప్రశాంత్, ఉపాధ్యక్షులు సుదగాని సురేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు అర్చన, సీనియర్ నాయకులు ములుగు రాజు, కటకం వెంకటేష్, బూత్ అధ్యక్షులు కాంద్రాజు శ్రీను, వడ్డేపల్లి కిషన్, గడ్డం సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## భయం లేకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలి

### -ఆశ్రమ 'పది' విద్యార్థులకు పీవో సూచన

భద్రాచలం, మార్చి 20, ప్రజాజ్యోతి :

గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలల్లో 10వ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులు ఎలాంటి ఆందోళన, భయం లేకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని ఐటీడీఏ పీవో రాహుల్ సూచించారు. ఏకాగ్రతతో మనసు పెట్టి ప్రత్యేక దృష్టి సారించి



పరీక్షలు బాగా రాసి ఏగ్రేడ్ సాధించాలన్నారు. గిరిజన విద్యార్థులు పరీక్షలు మంచిగా రాస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. ఉజ్వల భవిష్యత్కు పది పరీక్షలు పునాది అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆశ్రమ పాఠశాలలు 55, వసతిగృహాలు 21, బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు మూడు, 79 ఇనిస్టిట్యూట్లలో 2065 మంది విద్యార్థులు పదవతరగతి పరీక్షలు రాయనున్నట్లు పీవో తెలిపారు. ఈ పరీక్షలకు సంబంధించి విద్యార్థులను సరైన సమయానికి హెచ్ఎంలు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. పారిశుధ్యం లేకుండా చూసుకోవాలని, తాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యం తప్పనిసరిగా ఉండాలన్నారు. విద్యార్థులు అస్వస్థతకు గురైతే తగిన మందులు అందుబాటులో ఉండేలా చూడాలని, మాల్ ప్రాక్టీస్‌కు ఆస్కారం లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించి ఐటీడీఏకు మంచి పేరుతేవాలన్నారు. పది విద్యార్థులకు పీవో ముందుగానే ఆల్ ది బెస్ట్ చెప్పారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అగ్నిప్రమాద బాధితులకు చేయూత

భద్రాచలం టౌన్, మర్చి 20, ప్రజాజ్యోతి :

అగ్ని ప్రమాదానికి గురై సర్వం కూలిపోయిన ఎట్ట పాక మండలంలోని తోటపల్లి గ్రామానికి చెందిన ధారా వెంకటేశ్వర్లు కాటూరి నరసమ్మ కుటుంబాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షులు చిట్టినీడు రామలింగేశ్వర రావు ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామలింగేశ్వర రావు మాట్లాడుతూ తోటపల్లి గ్రామంలో అగ్ని ప్రమాదానికి గురై రెండు పూరీల్లు పూర్తిగా దగ్ధం అయిపోవడంతో ఆ రెండు కుటుంబాలు నిస్సహాయ స్థితికి చేరుకున్నాయని అన్నారు. సర్వం కోల్పోయిన రెండు కుటుంబాలకు ఆసరాగా ఉండాలనే లక్ష్యంతో భద్రాచలం పట్టణ ప్రముఖులైన నక్క వెంకన్న సిద్ధారెడ్డిలు వెంటనే స్పందించి రెండు కుటుంబాలకు సరిపోయే నిత్యవసర వస్తువులను లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో అందించడం అభినందినీయమని అన్నారు. ఆపదలో ఉన్న తోటి వారికి సహాయం చేయడమే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యమని దానికి అనుగుణంగానే అవసరం ఉన్న వరకు సహాయ సహకారాలు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొనగా నక్క వెంకన్న, సిద్ధారెడ్డి చేతుల మీదుగా బాధితులకు కిట్లను అందించారు.



## ప్రయాణికులకు దక్షిణమధ్య రైల్వే శుభవార్త

### వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్,మార్చి20(ప్రజాజ్యోతి): ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. వేసవి సందర్భంగా 26 స్పెషల్ వీక్లీ -ట్రైన్స్‌ను నడిపించనున్నట్లు- ప్రకటించింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టు-కొని చర్లపల్లి-కన్యాకుమారి-చర్లపల్లి మధ్య వీక్లీ రైళ్లను నడిపించనున్నట్లు- పేర్కొంది. చర్లపల్లి నుంచి కన్యాకుమారి (07230) రైలు ఏప్రిల్ 2వ తేదీ నుంచి జూన్ 26 వరకు ప్రతి బుధవారం అందుబాటు-లో ఉంటు-ందని చెప్పింది. ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. వేసవి సందర్భంగా 26 స్పెషల్ వీక్లీ -ట్రైన్స్‌ను నడిపించనున్నట్లు- ప్రకటించింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టు-కొని చర్లపల్లి-కన్యాకుమారి-చర్లపల్లి మధ్య వీక్లీ రైళ్లను నడిపించనున్నట్లు- పేర్కొంది. చర్లపల్లి నుంచి కన్యాకుమారి (07230) రైలు ఏప్రిల్ 2వ తేదీ నుంచి జూన్ 26 వరకు ప్రతి బుధవారం అందుబాటు-లో ఉంటు-ందని చెప్పింది. అదే రోజు రాత్రి 9.50 గంటలకు రైలు బయలుదేరి.. రెండోరోజు ఉదయం 2.30 గంటలకు గమ్యస్థానం చేరుకుంటు-ందని.. కన్యాకుమారి-చర్లపల్లి (07229) రైలు ఏప్రిల్ 4 నుంచి జూన్ 27 వరకు ప్రతి శుక్రవారం రాకపోకలు సాగిస్తుందని తెలిపింది.

## అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలోకి తీసుకెళ్లవలసిన బాధ్యత ప్రతి నాయకుడు తీసుకోవాలి

### ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 20:

జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావు మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులను ఆదేశించారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని 2025-2026 రాష్ట్ర వార్షిక బడ్జెట్ లో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందని హర్షం వ్యక్తం చేశారు. జుక్కల్ నియోజకవర్గ అభివృద్ధికి కూడా గతంలో ఎన్నడూ లేని విధంగా నిధులు మంజూరు చేయిస్తున్నానని తెలిపారు. మౌలిక సదుపాయాలతో పాటు, దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న సమస్యలను కూడా పరిష్కరించుకుంటున్నామని అన్నారు. రాబోయే



రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి దివాళా తీయించినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆర్థిక క్రమశిక్షణతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. కాబట్టి మనమందరం ఐక్యమత్యంగా పని చేస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకుల దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి సత్తా చాటాలని, ఆ దిశగా కార్యాచరణ సిద్ధం చేసుకొని పని చేయాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకుడు పాల్గొన్నారు.

## జగిత్యాల మున్సిపాలిటీ పనిచేస్తుందా ? లేదా..?

**జగిత్యాల మునిసిపాలిటీలో అధికారుల తీరుపై విమర్శలు**

**విచ్చలవిడి నిర్మాణాలు అడ్డుకొని అధికారులు**

**తీగ లాగితే అధికారుల డొంక కదులుతుంది.**

**కలెక్టర్ ఆదేశాలు కూడా పాటించని వైనం**

జగిత్యాల్ టౌన్,ఫిబ్రవరి 20, (ప్రజాజ్యోతి)

జగిత్యాల మున్సిపాలిటీలో అధికారుల తీరు పలు విమర్శలకు దారితీస్తుంది. తరచు మున్సిపాలిటీలో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతుండడం జిల్లా కేంద్రంలోని బల్దియాను అప్రతిష్ట పాలు చేస్తోంది. కాసుల వేటలలో కళ%శీ%కితలుగా మారినా అధికారుల అలసత్వంతో మునిసిపల్ చట్టాలు పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు. మునిసిపల్ కేంద్రంలో కబ్జాదారుల ఆగడాలు మితిమీరిపోతున్నాయని వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆస్తులను, భూములను పరిరక్షించి పారదర్శకంగా ప్రజలకు ప్రభుత్వానికి మున్సిపల్ శాఖ అధికారులు వ్యవహరించాలని పలువురు కోరుతున్నారు. మున్సిపల్ కార్యాలయంలో కొందరు అధికారులు నిర్వహిస్తున్న పనుల తీరుకు ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే విధంగా ఉంది అని ప్రజలుమండిపడుతున్నారు. జగిత్యాల మున్సిపాలిటీలో తారాస్థాయిలో అవినీతి జరుగుతుంది అని చెప్పడానికి ఇదే ఒక ఉదాహరణ గా ఉంది.ు మున్సిపాలిటీ పరిధిలో అక్రమాలకు టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. నిర్మాణ అనుమతులు జారీ చేసే ముందు స్థల పరిశీలన చేయకపోవడంతో అక్రమాలకు తావి తీస్తుంది. అక్రమ కట్టడాలు నిర్మిస్తూ మమ్మల్ని ఎవరు ఏం చేయలేరు అంటున్న భవన నిర్మాణదారులు మరియు బిల్డర్లు ఎక్కడ చూసినా అడ్డగోలు నిర్మాణాలకు నిలువెత్తు సాక్షాలు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు. ఇన్ని జరుగుతున్న కానీ నిద్రిస్తున్న టౌన్ ప్లానింగ్ యంత్రాంగం, ఎవరికి అందాల్సినవి వారికి అందితే సుఖంగా నిద్రిస్తారు అని అంటున్న ప్రజలు. ఇదంతా జరుగుతున్న మున్సిపల్ వెనుక టౌన్ ప్లానింగ్ అధికారుల హస్తం ఉందని ప్రజలు బాహాటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. అలాగే పెద్ద పెద్ద మాల్స్ కానీ అపార్ట్మెంట్స్ నిర్మాణాలు చేసేటప్పుడు ఫైర్ సేఫ్టీ ఉండే విధంగా, ఫైర్ ఇంజన్ తిరిగే కానీ స్థలాన్ని వదిలిపెట్టి కట్టాలి కానీ అలాంటి



అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో ఆక్రమణదారులు ఆడింది ఆట పాడింది పాటగా మారింది వారి ఆగడాలకు అంతులేకుండా పెద్ద పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి, మొదట్లో చూసి చూడనట్లుగా వ్యవహరించిన అధికారులు నిర్మాణం సగం పూర్తికాగానే నిర్మాణదారుడు పరిస్థితిని బట్టి వసూళ్లకు పాల్పడుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకదాని గురించి పర్మిషన్ తీసుకొని కట్టడాలు మరోలా నిర్మిస్తున్నారు టౌన్ ప్లానింగ్ అధికారులు అప్రూవల్ ఇచ్చిన తర్వాత ఆ బిల్డింగ్ ఏ విధంగా కడుతున్నారు ఎన్ని అంతస్తులు వేస్తున్నారని పర్యవేక్షణ చేయాలి కానీ అలాంటి పర్యవేక్షణ చేయడం లేదు, రెసిడెన్షియల్ పేరుతో పర్మిషన్ తీసుకొని కమర్షియల్ నిర్మాణం పెద్ద పెద్ద బిల్డింగులు, అపార్ట్మెంట్లు అయితే నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నప్పటికీ తమ ముడుపులు తమకు ముడితే చాలు వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏమీ లేకున్నా కానీ పర్మిషన్లు ఇస్తూ చూస్తూ ఊరుకుంటున్నారు. మొన్నటికి మొన్న ఈ సంవత్సరం ఫిబ్రవరి 4వ రోజున బస్టాండ్ చౌరస్తాలో రోడ్డు ఆక్రమణ చేస్తూ ఒక కట్టడం కట్టడం జరిగింది అలాగే 25వ వార్డులో నాలాను ఆక్రమణ చేసి కట్టడం కడుతున్నారు అని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అధికారులు ఇప్పటివరకు పట్టించుకోని వైనం,

దీనిపై అధికారులకు సహ చట్టం ద్వారా అడిగినా కానీ అధికారులు మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటాము అని తెలిపారు కానీ, ఇప్పటివరకు చర్యలు శూన్యం. ఇది ఇలా ఉంటే ఏకంగా పట్టణ 1వ వార్డు ధర్మపురి రోడ్డు ప్రధాన రహదారి కి ఆనుకుని ఉన్న, సర్వేనంబర్ 62 స్థలంలో గత పది సంవత్సరంల క్రితం ఎలాంటి అనుమతులు లేకుండా జిం2 (మూడంతస్తుల భవనం) నిర్మించినారు. అందులో సగబాగం పిల్లర్లు కూడా లేకుండా ఇంటి నిర్మాణం చేపట్టినారు. ఇట్టి ఇంటికి నంబర్ 7-4-29/డి కలదు. ఇట్టి భవనం లో 2017 సం.నుండి దుకాణ సముదాయము మరియు పై అంతస్తులో కుటుబంలు





నివాసం ఉంటున్నారు. కానీ అధికారులు పాత బంగ్లాకు కొత్త నిర్మాణ అనుమతులు ఇవ్వడం చూస్తే అధికారులు ఎలా పనిచేస్తున్నారు అనేది అర్థమవుతుంది. అధికారుల తమ తమ విధులను సక్రమంగా నిర్వహిస్తే అక్రమ కట్టడాలు ఎలా వెలుస్తాయి ఇక్కడ చూస్తే టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తూనే ఉంది. . పేదల ఇల్లు కట్టుకుంటే ఇబ్బందులు పెట్టే మున్సిపల్ అధికారులు పెద్దవాళ్లకు వత్తాసు పలుకుతున్నారు మొదటి నుంచి అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు దీంతో అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. ఇదంతా జరుగుతున్న మున్సిపల్ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు, ఇప్పటికైనా ఉన్నతాధికారులు, అక్రమ నిర్మాణాల మీద ఉక్కుపాదం మోపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు

## పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు


మొదటిపేజీ తరువాయి..


దాడులతో విరుచుకుపడ్డాయి. ఈ దాడుల్లో అనేకమంది మృతి చెందినట్లు తెలుస్తోంది. గురువారం ఉదయం గాజాపై ఐడీఎఫ్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో దాదాపు 70 మంది మృతి చెందినట్లు- స్థానిక అధికారులు తెలిపారు. ఇందులో ఓ మహిళతో సహా అనేక మంది చిన్నారులు ఉన్నట్లు- వెల్లడించారు. ఇక, ఇజ్రాయెల్ రక్షణమంత్రి కాట్జ్ గాజాకు తీవ్ర హెచ్చరికలు చేశారు. బందీలందరినీ తిరిగివ్వడానికి ఇదే చివరి అవకాశమని లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటు-ందని పేర్కొన్నారు. మరోవైపు.. నెట్జారిమ్ నడవాలో కొంత భూభాగాన్ని టెల్అవీవ్ స్వాధీనం చేసుకుంది. ఇక్కడినుంచి పాలస్తీనావాసుల కదలికలను నియంత్రించే వెసులుబాటు- దానికి దక్కింది. మంగళవారం గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. ఈ దాడుల్లో 400 మందికి పైగా మృతిచెందగా.. అనేకమంది గాయపడ్డారు. మృతుల్లో



చిన్నారులు, మహిళలే ఎక్కువమంది ఉన్నారు. ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య తొలిదశ కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంలో మార్పులు చేయడానికి హమాస్ తిరస్కరించడంతోనే దాడులకు ఆదేశించానని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తెలిపారు. బందీలను విడుదల చేయడానికి హమాస్ పదేపదే నిరాకరిస్తోందని, యుద్ధ లక్ష్యాలను సాధించడానికి గాజాలోని హమాస్ స్థావరాలే లక్ష్యంగా ఐడీఎఫ్ దాడులు చేస్తోందని ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇజ్రాయెల్ ఇప్పటినుంచి హమాస్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటు-ందని తెలిపారు. ఈ దాడులను హమాస్ తీవ్రంగా ఖండించింది. టెల్అవీవ్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి బందీల ప్రాణాలను ప్రమాదంలో పడేసిందని పేర్కొంది. ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని మిలిటెంట్ సంస్థ హెచ్చరించింది.

## ఐపిఎస్ అభిషేక్ మహంతికి ఊరట


మొదటిపేజీ తరువాయి..


తెలంగాణలో ఐపీఎస్‌గా విధులు నిర్వహిస్తోన్న అభిషేక్ మహంతిని ఏపీలో రిపోర్టు చేయాలని గత నెలలో డీవోపీటీ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ అభిషేక్ మహంతి కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ క్యాట్‌ని ఆశ్రయించారు. స్టే ఇచ్చేందుకు నిరాకరించిన క్యాట్.. డీవోపీటీ-, తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలకు నోటీ-సులు జారీ చేస్తూ విచారణ వాయిదా వేసింది. డీఓపీటీ- ఉత్తర్వుల మేరకు ఈనెల 20వ తేదీలోపు ఏపీలో రిపోర్టు చేయాల్సి ఉండగా.. అభిషేక్ మహంతి హైకోర్టును ఆశ్రయించారు. డీఓపీటీ ఉత్తర్వులపై క్యాట్ స్టే ఇవ్వకపోవడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. తెలుగు రాష్ట్రాల్ర విభజన సందర్భంగా ఐపీఎస్,



ఐపీఎస్ అధికారులను కేటాయించారని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. తెలంగాణకు చెందిన అభిషేక్ మహంతిని నిబంధనలకు విరుద్ధంగా ఏపీకి కేటాయించారని ఆయన వాదించారు. గతంలో ఈ కేటాయింపులపై డీఓపీటీకి హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసిందని, అఖిల భారత సర్వీసు అధికారుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకొని మళ్లీ కేటాయింపులు చేయాలని ఆదేశించినట్లు- తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు అభిషేక్ మహంతి తన స్థానికతతో పాటు-... సర్వీసు వివరాలన్నీ డీఓపీటీ-కి సమర్పించారని, వీటిని పరిగణనలోకి తీసుకోకుండా మళ్లీ ఏపీకీ కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. పిటీ-షనర్ వాదనలు విన్న హైకోర్టు డీఓపీటీ-తో పాటు తెలుగు రాష్ట్రాల్ల ప్రభుత్వాలకు నోటీ-సులు జారీ చేస్తూ విచారణను వాయిదా వేసింది.

## చిరంజీవికి యూకే పార్లమెంట్ సన్మానం


మొదటిపేజీ తరువాయి..


దేశంలో రెండో అత్యున్నతమైన పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించిన విషయం తెలిసిందే. సినీ, సేవా రంగాల్లో విశేష కృషి చేసిన చిరంజీవికి జీవిత సాఫల్య పురస్కారం అందించింది. చిరుకు ఈ పురస్కారం రావడంపై పవన్‌కల్యాణ్ ఆనందం వ్యక్తంచేశారు. ఆయనకు తమ్ముడిగా పుట్టినందుకు గర్వంగా ఉందన్నారు. ఈ పురస్కారం చిరంజీవి కీర్తిని మరింత పెంచిందన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. సాధారణ మధ్యతరగతి ఎక్సైజ్ జ్ కానిస్టేబుల్ కుమారుడిగా జీవితం మొదలుపెట్టి.. స్వశక్తితో, కళామతల్లి దీవెనలతో మెగాస్టార్‌గా ఎదిగారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా అభిమానులను అలరిస్తున్నారు. ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్నారు. ఆయనకు తమ్ముడిగా పుట్టినందుకు ఎప్పుడూ గర్వంగా ఉంది. ఆయన్ని అన్నయ్యగా కంటే తండ్రి సమానుడిగా భావిస్తాను. నేను జీవితంలో ఏం చేయాలో తెలియక, అయోమయం లో ఉన్న పరిస్థితుల్లో నాకు మార్గం చూపించిన వ్యక్తి మా అన్నయ్య. నా జీవితానికి హీరో చిరంజీవి. తన సేవాగుణంతో ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు. తాను ఎదగడమే కాకుండా తన కుటుంబంతో పాటు మరెంతోమంది ఎదుగుదలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సాయం చేశారు ప్రతిభ ఉంటే ఎవరైనా ఏ రంగంలోనైనా రాణించవచ్చు అనడానికి ఉదాహరణగా నిలిచారు. చిరంజీవి సమాజానికి అందించిన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారం కూడా అందించింది. తనకు యూకే పార్లమెంట్ జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించిన వార్త నాకెంతో సంతోషాన్ని కలిగించింది. ఈసందర్భంగా చిరంజీవికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకొని మా అందరికీ మార్గదర్శిగా ఉండాలని కోరుకుంటు-న్నాను. ఆ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందుమిశ్రాకు ప్రత్యేక ధన్యవాదాలు' అని పవన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

## బెట్టింగ్ యాప్స్‌లో విచారణ


మొదటిపేజీ తరువాయి..


నమోదు చేశారు. దాదాపు 25 మందిపై సైబారాబాద్‌కి చెందిన మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసి యువతను చెడగొడుతున్నారని మియాపూర్‌కి చెందిన ప్రమోద్ శర్మ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ప్రమోషన్లను అరికట్టేందు కు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఫిర్యాదును స్వీకరించిన మియాపూర్ పోలీసులు.. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన ప్రముఖ తెలుగు నటులు రానా దగ్గుబాటితో పాటు మంచు లక్ష్మి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, ప్రణీత, శ్రీముఖి, రీతూ చౌదరి, యాంకర్ శ్యామల, అనన్య నాగళ్ల తదితరులపై కేసు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ వ్యవహారంలో యాంకర్ విష్ణుప్రియను మూడు గంటల పాటు- పోలీసులు విచారించారు. ఆమె స్టేట్‌మెంట్‌ను పోలీసులు రికార్డు చేశారు. విష్ణుప్రియ మొబైల్‌ను పంజాగుట్ట పోలీసులు సీజ్ చేశారు. బెట్టింగ్ యాప్స్ కేసులో గురువారం ఆరుమంది విచారణకు హాజరుకావాల్సి ఉంది. కానీ కేవలం విష్ణుప్రియ మాత్రమే పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. విష్ణుప్రియను కూడా రెండు రోజుల క్రితమే విచారణకు హాజరుకావాలని నోటీ-సులు ఇచ్చారు పోలీసులు. అయితే వ్యక్తిగత కారణాల వల్ల విచారణకు హాజరుకాలేకపోతున్నానని, రెండు రోజులు తనకు సమయం ఇవ్వాలని విష్ణుప్రియ పోలీసులను కోరారు. ఇందుకు పోలీసులు అనుమతి ఇవ్వడంతో గురువారం విష్ణుప్రియ వ్యక్తిగతంగా పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. ఉదయం 10:15 గంటలకు విష్ణుప్రియ పంజాగుట్ట పోలీసుల ఎదుట విచారణకు హాజరవగా.. దాదాపు మూడు గంటల పాటు- విచారించిన పోలీసులు ఆమె స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. విష్ణుప్రియతో పాటు- ఆమె తరపున న్యాయవాది విచారణకు హాజరయ్యారు. ఇక విచారణలో భాగంగా.. బెట్టింగ్ యాప్ ప్రమోషన్‌లో భారీగా డబ్బులు తీసుకున్నట్లు- విష్ణుప్రియ ఒప్పుకున్నారు. మొత్తం 15 బెట్టింగ్ యాప్‌లకు ఆమె ప్రమోషన్స్ చేశారు. ఇంస్టాగ్రామ్ వేదిక ద్వారా బెట్టింగ్ ప్రమోషన్ చేశారు. ఇప్పటికే విష్ణుప్రియ బ్యాంకు స్టేట్‌మెంట్‌ను పోలీసులు తీసుకున్నారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్‌కు సంబంధించి విష్ణుప్రియకు సంబంధించిన పోస్టింగ్‌లను ఇప్పటికే పంజాగుట్ట పోలీసులు గుర్తించారు. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసే విధంగా ఆమె సోషల్ మీడియాలో విపరీతంగా పోస్టింగ్‌లు పెట్టడం, ఆ యాప్‌ల్లో డబ్బులు పెట్టి సంపాదించవచ్చని డైరెక్ట్‌గా చాలా మందిని బెట్టింగ్ వైపుకు మళ్లించే విధంగా విష్ణుప్రియ పోస్టింగ్‌లు పెట్టారు. వాటిపైనే మూడు గంటల పాటు పోలీసులు సుదీర్ఘంగా విచారణ జరిపారు. ఈ కేసులో నిందితురాలుగా ఉన్న విష్ణుప్రియ మొబైల్‌ను కూడా పోలీసులు సీజ్ చేశారు.


Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967